# "నాలుగు సబ్జెక్టులలోనూ స్వమానాల అనుభవి స్వరూపులుగా అయ్యి అనుభవం యొక్క అథారిటీని కార్యంలోకి తీసుకురండి "

ఈ రోజు బ్రాహ్మణ ప్రపంచానికి రచయిత అయిన బాప్‌దాదా తమ నలువైపుల ఉన్న బ్రాహ్మణ ప్రపంచాన్ని చూస్తున్నారు. బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ పూర్తి ప్రపంచంలోనే విశేషమైన ఆత్మలు. కోట్లలో కొద్దిమంది, ఎందుకంటే సాధారణ తనువులో వచ్చిన తండ్రిని గుర్తించారు. బాప్‌దాదా కూడా హృదయంలో ఇమిడిపోయే పిల్లలకు హృదయపూర్వకంగా హృదయ ప్రేమను ఇస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ తమను తాము తండ్రికి ప్రియులుగా, హృదయంలో తండ్రిని నింపుకున్నవారిగా అనుభవం చేసుకుంటున్నారు కదా! బాబాకైతే పిల్లలందరూ ఎంతో ప్రియమైనవారు, సర్వులకు ప్రియులు. మేము యోగి జీవితాన్ని గడుపుతున్నాము అని పిల్లలైన మీరందరూ సర్వాత్మల ముందు ఛాలెంజ్ చేసారు. కేవలం యోగం చేసేవారు కాదు, యోగి జీవితాన్ని గడుపుతున్నవారు. జీవితమంటే రెండు నాలుగు గంటలకు మాత్రమే ఉండేది కాదు. జీవితమంటే అది సదాకాలం ఉండేది. కనుక నడుస్తూ, తిరుగుతూ, కర్మ చేస్తూ యోగి జీవితాన్ని గడిపే నిరంతర యోగులు. యోగంలో కూర్చున్నా, కర్మను చేస్తున్నాకానీ కర్మయోగులు. జీవిత లక్ష్యమే సదా యోగి. మరి ఈ విధమైన యోగి జీవితాన్ని, నేచురల్ జీవితాన్ని అనుభవం చేస్తున్నారా? బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న భాగ్యాన్ని చూస్తున్నారు. ఏమి చూసారు? నా పిల్లలు ప్రతి ఒక్కరూ స్వమానధారి, స్వరాజ్య అధికారులు. ఎందుకని? ఎక్కడ స్వమానము ఉంటుందో అక్కడ దేహ భానము రాలేదు. ఆది నుండి అంతిమం వరకు, ఇప్పటి వరకు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ భిన్న భిన్న స్వమానాలను ఇచ్చారు. ఒకవేళ ఇప్పుడైనా స్వమానాలను గుర్తు తెచ్చుకుని ఒక్కొక్క స్వమాన మాలను త్రిప్పినట్లయితే అనేక స్వమానాల స్వరూపులుగా అయి స్వమానంలో లవ్‌లీనమైపోతారు. కానీ బాప్‌దాదాకు పిల్లల్లోని ఒక్క విషయం ఇప్పటికీ నచ్చడం లేదు. అది ఏమిటో తెలుసా? స్వమానంలో స్థితి కావడం అప్పుడప్పుడు మాకు కష్టమవుతుంది, స్థితి అవ్వాలని ఉంటుంది కానీ కష్టమవుతుంది అని పిల్లలు అంటారు. సర్వశక్తిమంతుడైన తండ్రి పిల్లల కష్టాన్ని చూడలేరు.ఎందుకంటే ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ కష్టం ఉండదు. ఎక్కడ కష్టముంటుందో అక్కడ ప్రేమలో లోపం ఉందని అర్థం.

ఈరోజు అమృతవేళ బాప్‌దాదా నలువైపుల ఉన్న బ్రాహ్మణుల వద్దకు, దేశము మరియు విదేశాలలో చుట్టి వచ్చారు, అక్కడ ఏమి చూసారు? కొంత మంది పిల్లలు స్వమానంలో కూర్చుని ఉన్నారు. నేను బాప్‌దాదా హృదయ సింహాసనాధికారిని అని ఆలోచిస్తూ ఉన్నారు, స్వమానంలో స్థితులవ్వడానికి పురుషార్థం కూడా చేస్తున్నారు కానీ ఏ లోపము చూసాము? స్వమానం గుర్తుంది, దాని గురించి ఆలోచిస్తున్నారు, కానీ స్వమాన స్వరూపులుగా అయి, అనుభవిమూర్తులుగా అయి అనుభవం యొక్క అథారిటీగా అవ్వడంలోనే లోపం కనపించింది ఎందుకంటే అథారిటీలు అనేకమున్నాయి కానీ అన్నిటికన్నా పెద్ద అథారిటీ అనుభవం యొక్క అథారిటీ. ఈ స్వమానాల అనుభూతి ఆల్‌మైటీ అథారిటీ ఇచ్చారు. అయితే కష్టపడుతున్నారు కానీ అనుభవి స్వరూపులుగా అవ్వడంలేదు. మరి బాప్‌దాదా ఏమి చూసారంటే కూర్చుంటారు, ఆలోచిస్తున్నారు కూడా కానీ కొద్దిమంది మాత్రమే అనుభవి స్వరూపులుగా అవుతున్నారు. అనుభవంలో ఏ విధమైన దేహాభిమానము కొంచం కూడా తనవైపుకు ఆకర్షితం చెయ్యలేదు. కనుక, అనుభవి స్వరూపులుగా అవ్వడం, కర్మ చేస్తూ కూడా కర్మయోగి యొక్క అనుభవి స్వరూపంలో మునిగిపోవడం, ఇందులో ఇప్పుడు మరింత ఆవశ్యకత ఉంది. స్వరూపంలోకి వచ్చేయాలి. ప్రతి విషయంలో, ప్రతి సబ్జెక్టులో అనుభవి స్వరూపులుగా కావాలి. జ్ఞానం, యోగం, ధారణ, సేవ, నాలుగు సబ్జెక్టులలోనూ అనుభవి స్వరూపులుగా అవ్వాలి. అనుభవిని మాయ కూడా కదిలించలేదు అందుకే బాప్‌దాదా ఈరోజు పిల్లలందరినీ అనుభవి స్వరూపులుగా చూడాలని ఆశిస్తున్నారు. వినడం మరియు ఆలోచించడంలో తేడా ఉంది కానీ అనుభవి స్వరూపులుగా కావాలి, ఏదైతే అనుకుంటారో, ఏ స్వమానంలో స్థితి అవ్వాలనుకుంటారో ఆ అనుభవ స్వరూపంలో స్థితులవ్వగలగాలి. అనుభవాన్ని ఎవ్వరూ కదిలించలేరు ఎందుకంటే స్వమానము మరియు దేహభానము. ఎక్కడ స్వమాన స్వరూపము ఉంటుందో, స్వమాన అనుభవంలో స్థితులై ఉంటారో అక్కడ దేహ భానము రాలేదు. ఎలాగంటే చూడండి, అంధకారం ఉందనుకోండి, లైట్ యొక్క స్విచ్‌ను మీరు ఆన్ చెయ్యగానే అంధకారం ఆటోమేటిక్‌గా మాయమైపోతుంది. అంధకారాన్ని తొలగించడానికి, అంధకారాన్ని పారద్రోలడానికి శ్రమించనవసరం లేదు. అలాగే స్వమానమనే సీట్‌పై అనుభవం అనే స్విచ్ ఆన్ అయి ఉన్నట్లయితే ఏ విధమైన దేహ భానము రాదు. భిన్న భిన్న ప్రకారాల దేహ భానాలు ఉన్నాయి మరియు భిన్న భిన్న ప్రకారాల స్వమానాలను బాబా ఇచ్చి ఉన్నారు. స్వమానాలు తెలుసు, పురుషార్థం కూడా చేస్తున్నారు కానీ అనుభవంతో కూడిన పురుషార్థం చెయ్యడంలో మరియు అనుభవి స్వరూపులుగా అవ్వడంలోనూ తేడా ఉంది అందుకే కష్టపడాల్సి వస్తుంది. ఇప్పుడు సమయానుసారంగా తండ్రి సమానంగా అయ్యే లక్ష్యాన్ని సంపన్నం చేసే సమయంలో పిల్లలు కష్టపడటం బాప్‌దాదాకు నచ్చడంలేదు. నేను కర్మయోగి జీవితం ఉన్నవాడినా అని ప్రతి ఒక్కరూ స్వయాన్ని పరిశీలించుకోండి. జీవతమనేది నేచురల్‌గా, సదాకాలం కోసం ఉండేది, అప్పుడప్పుడూ ఉండేది కాదు. ఇటువంటి అనుభవి స్వరూపులుగా అవ్వండి. యోగి జీవితం, అనుభవిమూర్తులుగా అవ్వాలన్న లక్ష్యం సంపన్నమవుతుందా? మస్తకంపై మెరుస్తున్న ప్రకాశం సదా స్వయానికీ అనుభవం కావాలి. స్వయం ఆ స్వరూపంలో స్థితులవ్వాలి, స్మృతి స్వరూపులుగా ఉండాలి. స్మృతి చేసేవారిగా కాదు, స్మృతి స్వరూపులుగా ఉండాలి. స్మృతి స్వరూపులుగా ఉన్నారా లేదా అన్నదానికి ప్రమాణము – ఎక్కడ స్మృతి యొక్క అనుభవి స్వరూపము ఉంటుందో అక్కడ ప్రతి కార్యాన్ని చేస్తూ స్వయంలో సమర్థత అనుభవం అవుతుంది.

భిన్న భిన్న కార్యాలు ఉండవచ్చు కానీ అనుభవ స్వరూపము యొక్క స్థితి భిన్న భిన్నంగా ఉండదు.

ఎందుకు కష్టపడుతున్నారు అని ఈ రోజు బాప్‌దాదా చూసారు. అనుభవి స్వరూపంగా అయ్యేందులో నంబర్‌వార్ పురుషార్థనుసారంగా ఉండటాన్ని చూసాము. బాప్‌దాదాకు పిల్లలందరిపై గాఢమైన ప్రేమ ఉంది. ఎవరి మీద ప్రేమ ఉంటుందో వారు కష్టపడటాన్ని చూడలేము. ఏ సబ్జెక్టులోనైనా కష్టపడాల్సి వస్తుందంటే, అప్పుడప్పుడు అన్న పదాన్ని ఉపయోగించాల్సి వస్తుంది అంటే అందుకు కారణం – అనుభవి స్వరూపులుగా అవ్వడంలో లోటు. పురుషార్థీలే కానీ స్వరూపులుగా అవ్వలేదు. దేహాభిమానం దగ్గరకు రానంతగా ఒక్క క్షణంలో నాలుగు సబ్జెక్టులలోనూ తమ స్వమానాల అనుభవి స్వరూపులుగా అవ్వాలి. ప్రకాశం ముందు చీకటి నిలువనట్లుగా, అంధకారాన్ని తొలగించాల్సిన అవసరం ఉండదు. అంధకారం ఉన్నచోట ప్రకాశం తక్కువగా అయినా ఉండి ఉండాలి లేక అసలు లేకైనా ఉండాలి, ఇది నేచురల్. కావున అన్నిటికన్నా అతి పెద్ద అథారిటీ అనుభవము అని గాయనం ఉంది. అనుభవాన్ని వేలాది మంది మార్చాలనుకున్నా మార్చలేరు. ఉదాహరణకు, మీరందరూ చక్కెర తియ్యగా ఉంటుందని అనుభవం చేసి ఉన్నారు, ఈ విషయంలో మిమ్మల్ని వేలాది మార్చాలని చూసినా మీరు మారుతారా? అలాగే జ్ఞానం, యోగం, ధారణ మరియు సేవ, ఈ నాలుగింటిలో ఏ ఒక్క దానిలో కష్టంగా అనిపిస్తుంది అంటే, సేవలో సఫలత, ధారణలో స్వభావ పరివర్తన, యోగంలో అచలంగా ఉండటము, యోగి జీవితాన్ని అనుభవం చెయ్యడము, ఎక్కడ కష్టం ఉంటుందో లేక ఎక్కడ అప్పుడప్పుడు అని అంటారో, అంటే ఆ ఫలానా సబ్జెక్టులో మీరు అనుభవిమూర్తులుగా అవ్వలేదు అని అర్థము. అనుభవం అప్పుడప్పుడు ఉండదు, అది నేచురల్ నేచర్‌గా ఉంటుంది. కష్టపడటానికి కారణమేమిటో ఇప్పుడు విన్నారా? అనుభూతి అను సీట్‌పై సెట్ అయ్యి ఏదో ఒక వరదాన స్వరూపంలో అనుభవిగా అయి అనుభవం చేసుకున్నప్పుడు కష్టమనిపిస్తుందా? నేచురల్‌గా అనుభవం అవుతుంది. అందుకే ఇప్పుడు సమయానుసారంగా అన్నీ అకస్మాత్తుగా జరుగనున్నాయి. ఏదీ చెప్పి జరగదు. ఎలా అయితే ప్రకృతిలో అన్నీ ఆకస్మిక ఆటలే జరుగుతున్నాయి కదా, ఇప్పుడది ఆరంభమయింది. కొత్త కొత్త విషయాలు, అకస్మాత్తుగా భూకంపం వచ్చింది, కొద్ది సమయంలోనే లక్షల ఆత్మలు వెళ్ళిపోయాయి. రేపు మేము ఉంటామా లేదా అని వారికి తెలుసా? ఇలాగే అనేక ప్రమాదాలు అకస్మాత్తుగా భిన్న-భిన్న స్థానాలలో జరగడం ఆరంభమయ్యాయి. గుంపులు గుంపులుగా ఒకే సమయంలో అనేకుల టికెట్టు కట్ అవుతుంది. ఇటువంటి సమయంలో మీరు ఎవరెడీగా ఉన్నారా? పురుషార్థం చేస్తున్నాను అప్పుడు చెప్పరు కదా? ఎవరెడీ అంటే ఏ వరదానమునైనా, స్వమాన్నానైనా సంకల్పం చెయ్యగానే ఆ స్వరూపంలోకి వచ్చేయాలి. అందుకే బాప్‌దాదా ఈరోజు ఈ విషయంపై అటెన్షన్‌ను ఇప్పిస్తున్నారు. ఏ వరదానమునైనా ఫలప్రదం చేసి వరదానం లేక స్వమాన స్వరూపం యొక్క అనుభవిగా అవ్వగలరా? అవ్వాల్సిందే. ప్రయత్నిస్తున్నాను, ఒకవేళ ప్రయత్నించాలనుకున్నా అది ఇప్పటినుండే చెయ్యండి ఎందుకంటే బహుకాలపు అభ్యాసము సమయానికి సహాయం చేస్తుంది. పురుషార్థీలు కాదు, అనుభవిలు ఎందుకంటే మీ అందరికీ అనుభవం యొక్క అథారిటీని ఆల్‌మైటీ అథారిటీ ఇచ్చారు. దేహభానం యొక్క అథారిటీ ఉంది కదా, నేను ఫలానాను అని దేహ భానాన్ని గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంటుందా! ఉదాహరణకు, మీ పేరు దేహం ఆధారంగా వచ్చింది, మరి దేహ భానం కలిగినట్లే కదా, నేను ఫలానా, వేలాది మంది వచ్చి మీరు ఫలానా కాదు, మీరు ఇది అంటూ మీ పేరు మార్చి చెబితే మీరు ఒప్పుకుంటారా? మీ పేరును మర్చిపోతారా! జన్మ తీసుకోగానే వచ్చిన దేహ భానము ఎంత పక్కాగా, నేచురల్‌గా ఉంది. వేరొకరిని కూడా మీ పేరుతో పిలిచినట్లయితే, మిమ్మల్ని పిలవడం లేదు, కానీ మీ పేరున్న వారిని పిలిచినా కానీ పేరు వినగానే మిమ్మల్ని పిలుస్తున్నారేమో అని మీ చెవులు అటెన్షన్ పెడ్తాయి. మరి దేహ భానము ఇంతగా పక్కాగా అయిపోయింది. ఇలాగే దేహీ అభిమాని, స్వమానధారి, స్వరాజ్య అధికారి– ఇవి కూడా ఇంత పక్కా అయిపోవాలి. మీరంటారు కదా, మా జీవితం పరివర్తన చెందింది అని, ఏ పరివర్తన తీసుకువచ్చారు? దేహ భానము నుండి స్వమానము, స్వరాజ్య అధికారులుగా అయ్యారు. మరి జ్ఞాన స్వరూపుడిగా అయ్యానా అని పరిశీలించుకోండి. లేక జ్ఞానం వింటూ వినిపించేవాడిగా అయ్యానా? జ్ఞానము అంటే నాలెడ్జ్, నాలెడ్జ్ యొక్క ప్రాక్టికల్ స్వరూపము. నాలెడ్జ్ ఈజ్ లైట్ (జ్ఞానము ప్రకాశమువంటిది), నాలెడ్జ్ ఈజ్ మైట్ (జ్ఞానము శక్తివంటిది) అని నాలెడ్జ్ గురించి అంటారు. కనుక జ్ఞాన స్వరూపులుగా అవ్వడమంటే ఏ కర్మ చేసినా అందులో లైట్ మరియు మైట్ ఉండటము. యథార్థంగా ఉంటాయి. జ్ఞాన స్వరూపులుగా అవ్వడమంటే అర్థం ఇదే. జ్ఞానాన్ని వినిపించేవారిగా కాదు, జ్ఞాన స్వరూపులుగా అవ్వాలి. యోగ స్వరూపము అనగా కర్మేంద్రియజీతులుగా అవ్వడము. ప్రతి కర్మేంద్రియంపై స్వరాజ్యాధికారము. దీనినే యోగము అనగా యుక్తియుక్త జీవితము అని అంటారు. ఈ విధంగా జ్ఞానయోగాల స్వరూపులుగా ఉన్నట్లయితే ప్రతి గుణ ధారణ ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. ఎక్కడ జ్ఞానము, యోగము, యోగయుక్తము ఉంటాయో అక్కడ గుణాల ధారణ ఆటోమేటిక్‌గా జరుగుతుంది. సేవ ప్రతి సమయము ఆటోమేటిక్‌గా జరుగుతుంది. సమయానుసారంగా మనసా సేవను చెయ్యండి, వాచ, కర్మణ, స్నేహ సంబంధాలలో చెయ్యండి, సేవ కూడా అఖండంగా జరుగుతూనే ఉంటుంది. సంబంధ సంపర్కాలలో కూడా సేవ జరుగుతుంది. ఉదాహరణకు, మీ బ్రాహ్మణ పరివారంలో మీ సోదరి లేక సోదరుడు నిరాశతో ఉన్నారనుకోండి, పురుషార్థంలో కాస్త డల్‌గా ఉన్నారనుకోండి, ఏదైనా సంస్కారానికి వశమై ఉన్నారనుకోండి, ఇటువంటి సంపర్కంలో ఉన్న ఆత్మకు మీరు ఉల్లాస ఉత్సాహాన్ని ఇచ్చారు, సహయోగాన్ని అందించారు, స్నేహమును ఇచ్చారనుకోండి, మీ సేవలో దీనికి కూడా పుణ్యం జమ అవుతుంది. పడిపోయిన వారిని లేపడాన్ని పుణ్యమని అంటారు. కనుక, సంబంధ సంపర్కాలలో కూడా సేవ చెయ్యడమే సత్యమైన సేవాధారుల కర్తవ్యము. సేవ లభించినప్పుడు లేక సేవ ఇవ్వడం జరిగినప్పుడు అదే సేవ అని అనుకోకండి. స్వయం మనసా, వాచ, కర్మణ, సంబంధ సంపర్కాలలో సేవ ఆటోమేటిక్‌గా

జరుగుతూ ఉండాలి. బాప్‌దాదా ఏమి చూసారంటే కొన్నిసార్లు సంపర్కంలో ఉన్నవారి స్వభావ సంస్కారము కొంచం ఉండాల్సిన విధంగా లేనప్పుడు, వీరింతే, వీరు మారరు, వీరి సేవ చెయ్యడం టైమ్ వేస్టు అని సంకల్పం చెయ్యడం - ఇది యథార్థమా? మేము ప్రకృతిని కూడా సతోప్రధానంగా చేసేవారము అని మీరు స్వయం గురించి భావిస్తున్నప్పుడు, వీరైతే మనుష్యాత్మలు, బ్రాహ్మణుడు అని అనబడుతున్నారు, కానీ సంస్కారానికి వశమై ఉన్నారు. ప్రకృతి యొక్క సంస్కారాన్ని మారుస్తాము అని ఛాలెంజ్ చేసినప్పుడు వీరైతే ప్రకృతితో చూస్తే పురుషుడు, ఆత్మ.మీ సంబంధంలో ఉన్నవారు. సత్యమైన సేవాధారి తమ సేవా పుణ్యాన్ని జమ చేసుకోవడానికి శుభ భావనను తప్పకుండా ఉంచుకుంటాడు. వీరింతే, వీరింక మారరు - దీనిని శుభ భావన అని అనరు, ఇది సూక్ష్మ ద్వేష భావము. ఎంతైనా మన సోదరి సోదరులు. నా బాబా అనైతే అంటారు కదా! సత్యమైన సేవాధారులు శుభ భావనలు ఇచ్చే సేవలో కూడా పుణ్యాన్ని సంపాదించుకుంటారు. పడిపోయిన వారిని మరింత పడవేయకండి, లేపండి. సహయోగాన్ని ఇచ్చేవారినే సత్యమైన సేవాధారి, పుణ్యాత్మ అని అంటాము. ఇంతటి సేవా ఉల్లాస-ఉత్సాహాలు ఉన్నాయా అని స్వయాన్ని పరిశీలించుకోండి. వీరినే అనుభవం యొక్క అథారిటీ ఉన్నవారు అనంటారు. ఇప్పుడు బాప్‌దాదా ఇదే ఆశిస్తున్నారు, అనుభవిమూర్తులుగా అవ్వండి, అనుభవం యొక్క అథారిటీని కార్యంలోకి తీసుకురండి.

ఎవరైతే నాలుగు సబ్జెక్టులలోనూ స్వయాన్ని అనుభవి స్వరూపులుగా చేసుకుని అనుభవం యొక్క అథారిటీని కార్యంలోకి తీసుకువస్తాము, ఉన్న లోపాలను సంపన్నం చేస్తాము, ఇంతగా స్వయంపై అటెన్షన్‌ను పెడ్తాము అన్నవారు చేతులెత్తండి. మనసు యొక్క చేతిని ఎత్తుతున్నారు కదా! శరీర చేయి కాదు, మనసు యొక్క చేయి. ఎత్తండి. మనసు యొక్క చేతిని ఎత్తండి ఎందుకంటే బాప్‌దాదా శివరాత్రికి రిజల్టును చూస్తారు. మనసులో ఎవ్వరి సంస్కార లోపము మీలోని శుభ భావనను తగ్గించకూడదు. వారి సంస్కారం ఢీలాగా ఉంది కానీ మీలోని శుభ భావనను తగ్గించేంత పవర్‌ఫుల్‌గా అయితే వారున్నారు కదా. బ్రహ్మాబాబా ఏమేమి చూడలేదు, ఏమేమి చెయ్యలేదు, బాధ్యత ఉన్నప్పటికీ అంతిమంలో శుభ భావన, శుభ కామనలు మూడు మాటల శిక్షణను అందరికీ ఇచ్చి వెళ్ళారు. గుర్తుంది కదా! మూడు మాటలు గుర్తున్నాయి కదా! స్వయం కూడా నిరాకారి, నిరహంకారి, నిర్వికారి, ఈ స్థితిలోనే అవ్యక్తమయ్యారు, ఎవ్వరికీ కర్మభోగం యొక్క ఫీలింగ్‌ను తెప్పించలేదు, వారి కర్మభోగం సమాప్తమవుతుంది అని ఎవరికైనా అనిపించిందా! ఏమయింది! అవ్యక్తమైపోయారు. ఇటువంటి బ్రహ్మా బాబా సమానంగా ఫరిశ్తా భవ అను వరదానమేదైతే బాబా చేసి చూపించారో, ఫాలో బ్రహ్మా తండ్రి. బ్రహ్మా బాబాపై ప్రేమ ఉంది, ఇప్పుడు కూడా సాకారంలో వారిని చూడకపోయినా కానీ అవ్యక్త బాబా రూపంలో కూడా అందరికీ స్నేహం ఇచ్చారు. బాప్‌దాదా ఇద్దరిపై ప్రేమ ఉండటాన్ని చూసాము. స్నేహం సబ్జెక్టులో మెజారిటీ అందరూ పాస్ అయ్యారు. స్నేహము నడిపిస్తుంది. మీరందరూ ఎందుకు వచ్చారు? ఏ విమానంలో వచ్చారు? స్నేహ విమానంలో చేరుకున్నారు. బాప్‌దాదాకు తన చివరి పిల్లవాడిపై కూడా ప్రేమ ఉంది. ఎలాంటివారైనా కానీ ప్రేమలో పాస్ అయ్యారు ఎందుకంటే బాబాకు పిల్లలు ప్రతి ఒక్కరిపై హృదయపూర్వక ప్రేమ ఉంది. ఎలా ఉన్నాకానీ నా వారు. నా బాబా అని మీరంటారు కదా, మరి బాబా ఏమంటారు? నా పిల్లలు. ఇటువంటి శుభ భావన పరివారంలో పరస్పరంలో ఉండటం అవసరము. స్వభావాన్ని చూడకండి. భావ స్వభావాలు ఉన్నాయని బాబాకు తెలుసు, కానీ భావ స్వభావాలు ప్రేమను సమాప్తం చెయ్యకూడదు. సంబంధాలను సమాప్తం చెయ్యకూడదు. కార్యాన్ని తక్కువ సఫలం చెయ్యడం సరైనది కాదు. ఇది పరివారము. ఏ పరివారము? ప్రభు పరివారము, పరమాత్మ పరివారము. ఏ కారణం చేతనైనా ఇందులో ప్రేమ తగ్గకూడదు. ఇలా ఉందా? ప్రేమలో లోటు ఉందా? ప్రేమ అనగా శుభ భావన తప్పక ఉండాలి. ఎలాంటి వారైనా కానీ, ఇది పరమాత్ముని పరివారము. నేను ప్రభు పరివారానికి చెందినవాడను అని భావించినప్పుడు, పరివారము అనగా ప్రేమ. ఒకవేళ పరివారంలో ప్రేమ లేకపోతే పరివారమే లేనట్లు. కనుక, ఈరోజు ఏ పాఠాన్ని చదువుకున్నారు? పక్కా చేసుకున్నారా? ప్రతి ఆత్మ పట్ల శుభ భావన, శుభ భావము. ఈ పరమాత్మ పరివారము ఒక్క సమయంలోనే ఉంటుంది, ఇంత పెద్ద పరివారము పరమాత్మునికి తప్ప మరెవ్వరికీ ఉండదు. కావున పరిశీలించుకోండి ఎందుకంటే ఇది పురుషార్థంలో విఘ్నంగా అవుతుంది. విఘ్నముక్తులుగా అయినప్పుడే అనుభవిగా అయ్యి అనుభవం యొక్క అథారిటీ ద్వారా అందర్నీ అనుభవీలుగా చేస్తారు. అచ్ఛా.

ఈరోజు మొదటిసారిగా వచ్చినవారు లేచి నిల్చోండి. చేయి ఊపండి. మొదటి సారి వచ్చిన వారికి బాప్‌దాదా విశేషమైన అభినందనలు తెలుపుతున్నారు. ఎందుకంటే టూ లేట్‌లో కాక లేట్‌లో అయినా వచ్చారు. వచ్చిన వారందరికీ బాప్‌దాదా ఒక శుభవార్త ఏమని వినిపిస్తున్నారంటే ఒకవేళ ఆలస్యంగా వచ్చినా కానీ తీవ్ర పురుషార్థం అనగా ఎగిరే కళ యొక్క పురుషార్థాన్ని చేసి ముందుకు వెళ్ళాలనుకుంటే తీవ్ర పురుషార్థం ద్వారా ముందుకు వెళ్ళవచ్చు. కానీ తీవ్ర పురుషార్థము. సాధారణ పురుషార్థము కాదు. ప్రతిసారీ మొదటిసారి వచ్చినవారిని చూసి బాప్‌దాదా సంతోషిస్తారు. అంతేకాక పూర్తి పరివారం మిమ్మల్ని చూసి సంతోషిస్తుంది. వచ్చారు, ఏదో ఒక వారసత్వాన్ని తీసుకునే అధికారులుగా అవుతారు అందుకే బాప్‌దాదా అంటారు రండి, తండ్రి నుండి దూరమైన పిల్లలూ, రండి. అచ్ఛా. కూర్చోండి. అచ్ఛా.

**సేవ టర్న్ - రాజస్థాన్ మరియు ఇండోర్ వారిది:-** అచ్ఛా, ముందు ఇండోర్‌వారు చెతులెత్తండి. ఇప్పుడు రాజస్థాన్‌వారు చేతులెత్తండి. అచ్ఛా. ఇద్దరూ తమ సేవా పాత్రను చక్కగా నిర్వహించారు. అందరూ ఈ సేవా అవకాశాన్ని ఎంతో ఉల్లాస-ఉత్సాహాలతో చేయడం మరియు చేయించడాన్ని బాప్‌దాదా చూసారు. ఈ 10-15 రోజుల సేవా పాత్ర భిన్న భిన్న సంపాదనలకు సాధనము.

ఒక లాభమేమిటంటే సేవ యొక్క మేవగా ప్రతి ఒక్కరికీ పుణ్యం జమ అవుతుంది. మరో లాభము, ఇక్కడ మధువన జ్ఞాన వాతావరణము, పెద్ద పరివార వాతావరణము, స్నేహం ద్వారా కూడా పురుషార్థంలో బలం లభిస్తుంది. ఎందుకంటే వాతావరణం, వైబ్రేషన్లు మరియు జ్ఞాన స్నానము – ఒక్కసారి తీర్థ స్నానాలు చెయ్యడానికి వెళ్తేనే ఎంతో పుణ్యం జమ అయిందనుకుంటారు, మరి ఇక్కడ ఎన్ని రోజులైతే ఉంటారో అన్ని రోజులు జ్ఞాన స్నానము, జ్ఞాన వాక్యాలు చెవులలో పడుతూ ఉంటాయి. యోగి ఆత్మలు, ప్రభు ప్రేమ కలిగిన ఆత్మలకు ఆ వైబ్రేషన్లు కూడా ఆటోమేటిక్‌గా అందుతూ ఉంటాయి. ఏకాంత వాతావరణ నుండి లాభం చేకూరుతుంది. ఎవరైతే తమ పనులలో, చదువులో, తమ లాభాలలో స్వయాన్ని బిజీగా పెట్టుకుంటారో వారు కొద్ది రోజుల్లోనే తమ భవిష్యత్తును ఉన్నతంగా చేసుకునే అవకాశం లభిస్తుంది. అందుకే యజ్ఞ కార్యం కూడా జరుగుతుంది మరియు వచ్చేవారికి పుణ్యం జమ అవుతూ ఉంటుంది. రెండు జోన్లు వచ్చాయి కానీ బాప్‌దాదా ఏమి చూసారంటే ఈనాటి వాతావరణంలో సేవా ఉత్సాహము మెజారిటీ అన్ని జోన్లలోనూ ఉంది. ఇండోర్ కూడా సెంటర్లను పెంచుతుంది, సందేశాన్ని ఇచ్చి బాబా పిల్లలుగా చేస్తున్నారు. రాజస్థాన్ కూడా ఇలాగే ముందుకు వెళ్తుంది. ఈరోజుల్లో సేవా అల అందరిలో ఉంది. బాప్‌దాదా కూడా ఏమని సూచిస్తున్నారంటే ఏ జోన్‌వారైనా, ఎక్కడ నుండి వచ్చినా, శివరాత్రి తండ్రి జన్మదినం, సేవా ఆరంభం కూడా మరియు విశేష ఆత్మల జన్మ దినం కూడా. ఎలాగైతే ప్రసిద్ధి చెందినవారి పుట్టినరోజును ప్రభుత్వం జరుపుతుంది కదా,, బాపూజీ గాంధీ పుట్టినరోజును ఎంతగా జరుపుకుంటారు కదా, ఆ రోజున ప్రతి ఒక్కరూ భారతదేశానికి గుర్తు అయిన జెండాను అందరూ ఎగురవేయాలి అని అనుకుంటారు కదా. అలాగే ఈ విశేష జన్మ మహారథులది కూడా, తండ్రిది కూడా. మరి ఈ రోజున ప్రతి ఒక్కరూ ఏమి జరుపుకోవాలి? బాప్‌దాదా సంకల్పమేమిటంటే శివరాత్రి ముందు వారమైనా లేక శివరాత్రి తర్వాత వారం రోజులైనా మీ పరిచయస్థులకు, మీ వీధివారు, మీ ఆఫీసులో పనిచేసే తోటివారు, వీరికి సందేశాన్ని తప్పక ఇవ్వండి – ఒకవేళ బాబా నుండి వారసత్వాన్ని తీసుకోవాలనుకుంటే తీసుకోండి అన్న సందేశాన్ని తప్పకుండా ఇవ్వండి. మీ వీధిలో ఎవ్వరూ కూడా మాకింత ఆలస్యంగా తెలిసిందే, కొంచం ముందు తెలిసి ఉంటే కొద్దిగా అయినా తయారు చేసుకునేవారము, లేకపోతే చివరిలో కేవలం అహో ప్రభూ అని మాత్రమే అనగలము. మీరు వచ్చారు కానీ మేము గుర్తించలేదు అని ఫిర్యాదు చేస్తూ ఉంటారు. మరి ఈ శివరాత్రికి ఏ విధితో అయినా కానీ పరిచయస్థులకు సందేశాన్ని అందించే ఏదైనా విధిని పరస్పరం తయారు చెయ్యండి. అయినా మిగిలిఉంటే ఇక అది వారి అదృష్టం. కానీ మీరు మీ కార్యాన్ని పూర్తి చేసారు. ఇలా ఏదో విధంగా ప్రతి ఒక్కరికీ సందేశం అందాలి. నేచర్‌నుబట్టి, స్వభావాన్ని బట్టి మీ మీ పద్ధతులలో సందేశాన్ని తప్పకుండా ఇవ్వండి. పెద్ద రోజు, ఈరోజు మీకు శుభవార్తను వినిపిస్తాము. అప్పుడు ఈ ఫిర్యాదు ఉండదు. ఇప్పుడు కూడా మీరు ఏదైనా ప్రోగ్రాములు చేస్తే ఏమంటారు? మాకైతే ఇప్పుడే తెలిసింది, మీరు ముందే ఎందుకు చెప్పలేదు అని కొందరు అంటారు కదా. అందుకే ఇది పిల్లలది మరియు బాప్‌దాదా జన్మ దినము, పాతవారు తమ జన్మదినాన్ని ఎప్పుడు జరుపుకుంటారు? శివరాత్రి జరుపుకుంటారు కదా? శివరాత్రి జరుపుకుంటారు కదా! మరి ఇంతమంది యొక్క జన్మదినాన ఈ సందేశాన్ని అందించే మిఠాయిని అందరికీ పంచండి. సరేనా! పంచుతారా! చేతులెత్తండి. ఎవ్వరూ వంచితమవ్వకూడదు. ఏ విధి అయినా ఫర్వాలేదు, ఫంక్షన్ చెయ్యండి, పోస్ట్ ద్వారా పంపండి, కానీ ఎవ్వరూ మిగలకూడదు. ఏ సాధనం ద్వారా అయినా కానీ అందరికీ సందేశాన్ని అందించాలి. మీరు పరస్పరం సలహాలు తీసుకుని మూడు నాలుగు వద్ధతులను తయారు చెయ్యండి. వర్గంవారు కూడా తమ కనెక్షన్‌లో ఉన్నవారందరికీ శివరాత్రి మహత్యాన్ని తెలిపే సందేశాన్ని ఇవ్వండి. ఇష్టమేనా? అచ్ఛా.

గ్రామగ్రామాలలో కూడా, గ్రామాలలో ఉండే వారిలో ఎవరో ఒకరు బ్రాహ్మణులుగా అయితే మారి ఉంటారు కదా, వారి ద్వారా ఏదో ఒక రీతిలో కావాలంటే కరపత్రాలను పంచండి, కావాలంటే వారి సమ్ముఖంలోకి వెళ్ళండి, కానీ సందేశాన్ని తప్పకుండా ఇవ్వండి. ఈ శివరాత్రి అంటే ఏమిటి అని ఇంటింటికీ తెలియాలి. ఈ విషయంలో ఏ జోన్ ఏ నంబరు తీసుకుంటుందో చూస్తాము. లెక్క ఉంచండి. బాప్‌దాదా రిజల్టు చూస్తారు, ఎంతమందికి కరపత్రాలను పంచారు, ఎంతమందికి ప్రత్యక్షంగా కలిసారు, అంతా రిజల్టును తీసి పెట్టండి. ప్రతి ఒక్కరూ బిజీగా ఉండాలి, ఎవ్వరూ ఫ్రీగా ఉండకూడదు. అచ్ఛా. ఇండోర్ మరియు రాజస్థాన్. ఇరువురూ బ్రహ్మా బాబాకు ప్రియమైనవారే. బ్రహ్మా బాబా ద్వారా ఇండోర్‌కు పునాది ఏర్పడింది మరియు రాజస్థాన్‌లో బ్రహ్మబాబా మరియు బాప్‌దాదా ద్వారా మొదటి మ్యూజియం తయారు చెయ్యబడ్డది. కావున ఇరువురూ బ్రహ్మా బాబాకు, బాబాకు ఎలాగూ ప్రియమైనవారు, కానీ విశేషంగా బ్రహ్మా బాబాకు ప్రియమైనవారు. మరి బ్రహ్మా బాబా ఛత్రఛాయ ఇద్దరిపై సదా ఉంటుంది. అన్ని జోన్లపై సదా ఉంటుంది కానీ వీరిది విశేషత ఉంది. సందేశి వెళ్ళినప్పుడు అడ్వాన్స్ పార్టీ ఇమర్జ్ అయితే వారితో జరిగే ఆత్మిక సంభాషణ మొదట్లో చాలా జరిగేవి. మీ అందరి మహారథి, ఎవరైతే స్థాపన కార్యంలో నిమిత్తమై ఉన్నారో, ఇటువంటి అనేక తోటివారు, అడ్వాన్స్ పార్టీలో నిమిత్తమైనవారు వారితో బాప్‌దాదా సదా ఆది విషయాలను సంభాషిస్తూ ఉంటారు. బాప్‌దాదా మరియు అడ్వాన్స్ పార్టీలది ఒకటే సంకల్పం – ఇప్పుడిక ఎప్పుడు ద్వారాలు తెరవడానికి వస్తారు! ఎందుకంటే కేవలం అడ్వాన్స్ పార్టీ తెరవలేదు, బాప్‌దాదా కూడా తెరవలేరు. కలిసే తెరుస్తారు. మరి అడ్వాన్స్ పార్టీవారు మరియు బాప్‌దాదా ఏమని అడుగుతున్నారంటే అందరూ నిరాకారి ఫరిశ్తా స్వరూపంలో ఎప్పటివరకు ఎవరెడీగా అవుతారు! ఈమధ్యలో ప్రకృతి కూడా చాలా పిలుస్తుంది, భారం చాలా పెరుగుతూ ఉంది. మనసుది కూడా, శరీరానిది కూడా. అందుకే అందరూ ఆహ్వానిస్తున్నారు. ఇప్పుడు కొంచం కొంచం తమ ఎవరెడీ దృశ్యాలను చూపించండి. ఆ దృశ్యాలు ఎక్కువలో ఎక్కువ సమయము లేక ఫరిశ్తా రూపము లేక నిరాకారి రూపము, ప్రాక్టికల్‌లో తమది ప్రత్యక్షం చేసుకోండి. గుప్త పురుషార్థం చేస్తున్నారు కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా కనిపించాలి, మీ మస్తకం ద్వారా

లైట్ యొక్క ప్రకాశం అనుభవం కావాలి. నయనాలతో ఆత్మిక శక్తి అనుభవం కావాలి. నోటితో, ముఖంతో మధురత, చిరునవ్వు చిందించే ముఖం అనుభవం కావాలి. తారీఖు అడిగితే అందరూ ఆలోచనలో పడ్తారు ఎందుకంటే సంగఠన రూపంలో మహావీరులెవరైతే ఉన్నారో, తీవ్ర పురుషార్థీలు సంగఠిత రూపంలో వెళ్ళాలి. ముందు వెనక వెళ్ళకూడదు. ముందుగా ఇక్కడ ఎవరెడీ రూపము ప్రత్యక్షం కావాలి, దీనిద్వారా బాప్‌దాదా మరియు కార్యము ప్రత్యక్షం కావాలి. కావున ఇప్పుడు తీవ్ర పురుషార్థం చెయ్యండి, ఒకరికొకరు సహయోగాన్ని అందించుకోండి, ముందుకు తీసుకువెళ్ళండి. బలహీనులకు ఆధారాన్ని ఇవ్వండి. ఇటువంటి సంగఠనను తయారు చెయ్యండి. అచ్ఛా.

**గ్రామ వికాస వింగ్, సైన్సు ఇంజినీర్ వింగ్ మరియు స్పార్క్ :-** తమ పరిచయాన్ని మంచిగా ఇస్తున్నారు. అచ్ఛా, మూడు వర్గాల సమాచారాన్ని బాప్‌దాదా విన్నారు. ఇప్పుడు వచ్చిన మూడు వర్గాలు పరస్పరంలో మంచి ప్రగతిశీల మీటింగ్‌ను చేసుకున్నారు. మీటింగ్‌లో తమ భవిష్య ప్లాన్లను కూడా తయారు చేసుకున్నారు. ఈరోజుల్లో వర్గంవారు సేవలో ప్రతి ఒక్కరూ నంబర్‌వన్ తీసుకోవాలనుకుంటున్నారు, ఇందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఈ తీవ్ర పురుషార్థం యొక్క ఉల్లాస ఉత్సాహాలను చూసి బాప్‌దాదా అన్ని వర్గాలవారికి, ముఖ్యంగా ఈ మూడింటికి పదమారెట్ల అభినందనలు తెలుపుతున్నారు. ప్లాన్ మంచిగా చేసారు. మంచిగా చేసారు, ఉల్లాసంతో చేసారు. అందుకే బాప్‌దాదా ముగ్గురికీ ఏమంటున్నారంటే ఏ ప్లాన్లనైతే చేసారో వాటిని చాలా త్వరగా ప్రాక్టికల్‌లోకి తీసుకురండి. బాప్‌దాదాకు నచ్చాయి. కేవలం మధ్య-మధ్యలో, ఈరోజుల్లో అయితే పరస్పరం కాన్ఫరెన్సు చేసుకోవడానికి ఫోన్ సిస్టమ్ కూడా ఉంది. ప్రతి వర్గానికి విశేషంగా నిమిత్తమైనవారు మధ్య మధ్యలో ఫోన్ కాన్ఫరెన్సు ద్వారా కూడా ఉత్సాహాన్ని పెంచవచ్చు. ఎందుకంటే తమ తమ పట్టణాలలో ఉల్లాస ఉత్సాహాలను ఇచ్చినట్లయితే మీటింగ్‌లో ఉన్నప్పుడు వచ్చిన ఉత్సాహంలా ఉంటుంది. ఇలా మధ్య మధ్యలో రిజల్టును అడుగుతూ వారిని కూడా ఉత్సాహంలోకి తీసుకురండి. బాగుంది. ఈ బోర్డును పబ్లిక్ వైపుకు తిప్పండి. నేచర్ గురించి కూడా అందరికీ ఈ రోజుల్లో చింత ఉంది. కనుక, మీరు విశేషంగా సందేశాన్ని ఇవ్వండి, మనసు యొక్క నేచర్ ద్వారా ప్రకృతి నేచర్‌ను ఎలా మార్చవచ్చును? ప్లాన్ తయారు చేసారు కానీ ప్రతి స్థానము కలిసి ప్రోగ్రాము ద్వారా అనౌన్సు చెయ్యండి, చిన్న చిన్న ప్రోగ్రాములు కూడా చెయ్యండి కానీ సందేశాన్ని అందించండి. ఇప్పుడు ఏ ప్రోగ్రాములైతే జరుగుతున్నాయో అందులో సందేశాన్ని అందించిన పద్ధతి చాలా బాగుండటాన్ని బాప్‌దాదా చూసారు. ఇకమీదట కూడా ఏదైతే చేస్తారో అందులో కూడా నిమిత్తమైన సేవాధారుల సలహాను తీసుకుని ప్రోగ్రామును చక్కగా నడిపించండి. ఎక్కడకు వెళ్ళినా కానీ, విశేషమైన స్థానాలు కావచ్చు లేక చిన్న చిన్న స్థానాలు కావచ్చు, బ్రహ్మాకుమారీలు ఏదో ప్రోగ్రాము చేస్తున్నారు. శాంతిగా కూర్చుండిపోకండి, ఇప్పుడు ఉల్లాస ఉత్సాహాలతో సందేశాన్ని అందించండి. ఇప్పుడు దగ్గరకు వచ్చే సమయము. వాతావరణము ఇప్పుడు వైరాగ్యము అనే నవీనతను చూడాలని, వినాలని ఆశగా ఉంది. పరస్పరంలో సలహాలను తీసుకుని మరింత ఉల్లాస ఉత్సాహాలతో సందేశాన్ని అందించండి. దేశంలోని ముఖ్య స్థానాలలో ఒకేసారి సందేశం అందాలి, ప్రతి ముఖ్య స్థానంలో వార్తాపత్రికల్లో రావాలి, ఇది జరిగింది, ఇది జరిగింది... రేడియో కావచ్చు, టి.వి కావచ్చు, అన్ని వైపుల నుండి సందేశాన్ని అందించండి. తమ తమ ఏరియాలలో కూడా టి.వి ద్వారా, రేడియో ద్వారా సందేశాన్ని వ్యాపింపజేయవచ్చు. అచ్ఛా. చాలా చాలా అభినందనలు. వర్గంవారు ఈరోజుల్లో ఉత్సాహంతో చేస్తున్నారు. ఇంకా చేస్తూ ఉండండి. అచ్ఛా.

**సింధీ గ్రూపు:-** సింధీ గ్రూపువారు చేతులెత్తండి. ఈ ఉత్సాహము, సేవా విధానము చాలా బాగున్నాయి. బాప్‌దాదా విశేషంగా ఇందుకు నిమిత్తమైనవారికి అభినందనలు తెలుపుతున్నారు ఎందుకంటే ఈ కారణంగా అందరికీ సందేశం అందింది కదా. రావడం ఎంతమంచి వచ్చినాకానీ పరిచయం ఎంతమందికి లభించింది! ఇతరులందరికీ మీ ఈ సాధనము మంచిగా అనిపిస్తుంది. సేవ కూడా జరిగింది, జరుపుకోవడం కూడా జరిగింది. డబుల్ పని అయిపోయింది. తోడుగా ఎవరైతే ఉన్నారో వారి ఆశీర్వాదాలు కూడా లభిస్తాయి. బాగుంది. బాబాకు, శివబాబాకు తమ అవతరణ స్థానంగా ఏదంటే ఇష్టము? సింధ్ నచ్చింది కదా! మరి అదృష్టం కదా! అవతరణ స్థానానికి ఎంతటి మహత్వం ఉంటుంది! ధర్మపితల జన్మస్థానానికి ఎంత మహత్వముంటుంది. మరి సింధు జన్మ భూమికి కూడా తన మహత్వముంది. ఇప్పుడు వీరు ప్రోగ్రాము చేస్తున్నారు, జనక్ ప్రోగ్రాము తయారు చేస్తున్నారు. ఇప్పుడు మీరు కూడా మీ పరిచయస్థులకు సందేశాన్ని అందించండి. ఒకవేళ సందేశం అంది ఉంటే వారికి చెప్పండి , ఇప్పుడు ఈ స్థానము తన స్థానాన్ని సంపాదించుకుంది. చిన్నదాని నుండి పెద్దగా అయిపోతుంది. కానీ బాప్‌దాదా ఈ అటెన్షన్‌ను ఇప్పిస్తున్నారు - ఏ సమయము వెళ్తారో అప్పటి వాతావరణాన్ని తెలుసుకొని తర్వాత అడుగుల వెయ్యండి ఎందుకంటే వీరు మారడానికి ఎక్కువ సమయం పట్టదు. ఇకపోతే అంతా మంచిగా ఉంది, జన్మస్థానం చోట ప్రత్యక్షం జరగాలి. ఏ ధర్మానికి చెందినవారైనా కానీ ఒకే తండ్రి సంతానము. తండ్రి సందేశాన్ని వినడానికి అందరికీ హక్కు ఉంది. మీ ఈ ప్లాన్ చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇక్కడకు వచ్చినవారందరికీ బాప్‌దాదా విశేషంగా అభినందనలు తెలుపుతున్నారు. అభినందనలు, అభినందనలు, అభినందనలు.

**డబుల్ విదేశీయులు:-** డబుల్ విదేశీయులు ఛాన్సును తీసుకోవడంలో తెలివైనవారు అని బాప్‌దాదా చూసారు. ఎక్కడి నుండైనా వచ్చేస్తారు, తమ తమ సేవా ప్లాన్లను మంచిగా తయారు చేసుకుని తమ సంగఠనను కూడా పటిష్ఠ పరుచుకుంటారు. మంచి స్థానాన్ని వెతికి పట్టుకున్నారు. బాబాను కూడా కలవడము, పరివారాన్ని కూడా కలవడము మరియు స్వ ఉన్నతి కూడా చేసుకోవడము. ఇది బాప్‌దాదాకు నచ్చింది. విదేశీయులు ఎటువంటి సాంపుల్‌గా అయి చూపించాలంటే ఎవరు ఏ దేశంలో నిమిత్తులో ఆ దేశంలో ఏ సెంటరు ఉంటుందో, ఎన్ని సెంటర్లు ఉంటాయో అవి నిర్విఘ్నంగా అయ్యే ఉదాహరణగా తయారు చేసి

చూపించండి. నంబరును తీసుకోండి. ఇండియా జోన్ కూడా పురుషార్థం చేస్తుంది, ఇప్పుడు అనౌన్సు కాలేదు కానీ మీరు నంబరు తీసుకోండి. ఎవరు తీసుకోవాలనుకుంటే వారు తీసుకోవచ్చు. మంచి ధైర్యం ఉంది, సహయోగం కూడా మంచిగా లభిస్తుంది. ఎవరైతే తయారు చేస్తారో వారిని పాటింగ్ అనగా ఇండియన్ భాషలో వెన్ను తట్టడము అనంటారు. కనెక్షన్ పెట్టుకుని ఏదో ఒక సాధనముతో కనెక్షన్‌లో ముందుకు వెళ్తారు. బాగుంది. ఉల్లాస ఉత్సాహాల అలను వ్యాపింపచేస్తూ ఉండండి మరియు ప్రతి సంవత్సరము ఏదో ఒక విశేషతను జత చేస్తూ కూడా ఉంటారు. అందుకే బాప్‌దాదా పదమారెట్ల అభినందనలను ఇస్తున్నారు.

ఇప్పుడు ఇండోర్ ఏమి చేస్తుంది? ఎవరైనా ఉదాహరణగా, నంబర్‌వన్‌గా అయి చూపిస్తారా? ఇండోర్ అయినా రాజస్థాన్ అయినా చెయ్యండి, నంబరును తీసుకోండి. ధైర్యముందా? బాప్‌దాదాను తోడుగా అయితే చేసుకున్నారు. కనుక బాప్‌దాదా తోడుగా ఉన్నారు, కేవలం నిమిత్తంగా కావాల్సి ఉంది. అచ్ఛా.

బాప్‌దాదా పిల్లలందరిలోని విశేషతలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక సబ్జెక్టులో విశేషత దాగి ఉంది అందుకే బాప్‌దాదా ఇన్డివిడ్యువల్‌గా ఒక్కొక్కరిని కాబోయే విజయీ స్వరూపంలో చూస్తున్నారు ఎందుకంటే అందరినీ తోడుగా చేసుకుని నడవాల్సి ఉంటుంది. తోడుగా ఉన్నారు, తోడుగా నడుస్తారు. బ్రహ్మా బాబాతో పాటు రాజ్యం చేస్తారు. అచ్ఛా.

నలువైపుల ఉన్న పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషంతో వాహ్ పిల్లలు వాహ్! అన్న పాటను పాడుతున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరి హృదయంలో బాబా ఉన్నారు మరియు బాబా హృదయంలో పిల్లలందరూ ఉన్నారు. ఇక్కడ ఇంతటి పరివారాన్ని, మధువన నివాసులను చూసి వాహ్ మధువనం వాహ్! అన్న సంతోషం కూడా కలుగుతుంది. అందరి ఆశ్రయ స్థానం మధువనమే అందుకే మధువనానికి పరిగెత్తుకుంటూ వస్తారు. ఇప్పుడు బాబా ఆశను త్వరత్వరగా పూర్తి చెయ్యాలి. నాలుగు సబ్జెక్టులలోనూ అనుభవి స్వరూపులుగా అవ్వాల్సిందే. బాప్‌దాదా దేశ విదేశాలలోని నలువైపుల ఉన్న పిల్లలు ఇక్కడ కూర్చున్నట్లుగా చూస్తున్నారు. అందరూ చూసి ఎంతో సంతోషిస్తున్నారు. ఈ సాధనాలు, ఈ సైన్సు ఈ సమయంలో ఉన్నతిలోకి వెళ్తున్నాయి, క్రొత్త క్రొత్త ఇన్వెన్షన్లు ప్రపంచంలో చేస్తున్నారు కానీ లాభం కోసం అనేక మంచి మంచి సాధనాలను తయారు చేస్తున్నారు. దూరంగా ఉన్నప్పటికీ తోడుగా ఉన్నారు. కనుక ఈ సాధనాలను తయారు చేసినందుకు సైన్సువారికి అభినందనలు. అచ్ఛా. పిల్లలందరికీ, దేశ విదేశాలలోని పిల్లలందరూ చాలా-చాలా హృదయపూర్వక ప్రేమ మరియు స్మృతిని స్వీకరించండి మరియు విశేషంగా ఇటువంటి విశేషమైన పిల్లలకు నమస్తే.

**దాదీలతో:-** ఉల్లాస ఉత్సాహాలు మంచిగా ఉన్నాయి, ఏర్పాట్లు కూడా లభిస్తున్నాయి. ఈ సాధనాలు మీ సమయంలోనే వెలువడ్డాయి, మీకే సుఖం లభిస్తుంది. వారు వినాశనం గురించే మాట్లాడుతున్నారు, మీరు లాభాన్ని పొందుతున్నారు. బాగుంది.

**మోహిని అక్కయ్య ముంబయి ఆసుపత్రిలో ఉన్నారు, వారు విశేష స్మృతిని పంపారు:-** ఇప్పుడు సరి చేసుకోవడంలో పడ్డారు కదా, మంచిగా నయం చేసుకునే రండి. గుర్తుకైతే వస్తారు కానీ ఆరోగ్యాన్ని కూడా చూసుకోవాలి కదా. బాప్‌దాదాను స్మృతి చేస్తున్నారు, బాప్‌దాదా వద్దకు స్మృతి చేరుకుంటుంది. వారికి విశేష ప్రియ స్మృతులను అందించండి.

**దాదీ నిర్మల్‌శాంతతో:-** మీ ధైర్యము శరీరాన్ని నడిపిస్తుంది. తండ్రి సహాయం చేసేవారు మరియు మీ ధైర్యము కూడా ఉంది.

**రతన్ మోహిని దాదీతో:-** ఎగిరింపజేస్తూ ఉన్నారు, ఎగురుతూ ఉన్నారు.

**శాంతమణి దాదీతో:-** బాగున్నారు, సంతోషంగా ఉన్నారు. మంచిగా దృష్టిని తీసుకుంటున్నారు.

**ముగ్గురు అన్నయ్యలతో:-** ముగ్గురూ కలిసి శివరాత్రి ప్లాన్‌ను తయారు చెయ్యండి. విశేష స్థానాలలో ఒకే సమయంలో ఒకే విధంగా తమ తమ దగ్గర చెయ్యండి, కానీ ముఖ్య స్థానాలలో అడ్వర్‌టైజ్ చెయ్యండి. అన్ని స్థానాలలో ఉండాలి. ఎందుకంటే ముఖ్య స్థానాలలో ఎక్కడో ఒక చోట ఏర్పాటు చేసి పెట్టచ్చు. ఎలా అయితే ఒకే సమయంలో పెద్ద ప్రోగ్రామును చేసారు కదా అలా శివరాత్రి ప్రోగ్రాము ప్రతి స్థానంలో జరగాలి మరియు అన్ని స్థానాల గురించి ముందు చూపించినట్లుగా చూపించండి.

**మద్రాసు ప్రోగ్రాము చాలా మంచిగా అయింది:-** ఇందులో కూడా ఏదైనా ఎడిషన్ చెయ్యాలన్నా లేక నవీనతను తీసుకురావాలన్నా పరస్పరంలో మీటింగ్ చేసుకుని దానిని కూడా ముందుకు తీసుకు వెళ్ళవచ్చు. నిమిత్తంగా ఉన్నారు, నిమిత్తంగా అయి కార్యాన్ని మంచిగా చేస్తున్నారు కానీ ఇందులో ఎడిషన్ చెయ్యాలంటే చెయ్యవచ్చు.

**నిజార్ అన్నయ్యతో:-** మంచిది, అభినందనలు. ప్రోగ్రామైతే మంచిగా జరుగుతుంది. అయినప్పటికీ పరస్పరంలో సలహాను తీసుకుని ఏదైనా ఎడిషన్ చెయ్యాలంటే చెయ్యండి, నడిపిస్తూ ఉండండి. ఏదైనా సలహా ఉంటే దానిని వినండి, ఒకవేళ నచ్చితే దానిని ముందుకు తీసుకువెళ్ళండి. మీటింగ్‌లో ఏదైనా సలహాను ఇవ్వండి, తర్వాత ఏదైతే ఫైనల్ అవుతుందో దానిని చేసి చూడండి.

**డైమండ్ హాల్‌లో క్రొత్త స్క్రీన్ పెట్టడం జరిగింది, దానిని బాప్‌దాదా చూస్తున్నారు:-** అందరూ సంతోషంతో ఎగురుతున్నారు. అందరూ ఒక్కొక్కరుగా ఎగురుతూ ఉండటాన్ని బాప్‌దాదా చూస్తున్నారు.

## "దేహ భానం యొక్క నేను - నేను అన్న హోలీను కాల్చివేసి పరమాత్ముని సాంగత్యపు రంగుల హోలీను జరుపుకోండి."

ఈరోజు హోలియస్ట్ బాబా తమ హోలీ పిల్లలతో హోలీను జరుపుకోవడానికి వచ్చారు. నలువైపుల ఉన్న పిల్లలు దూరదూరాల నుండి స్నేహంగా హృదయంలో ఇమిడిపోతున్నారు. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల మస్తకంలో మెరుస్తున్న భాగ్య సితారను చూస్తున్నారు. ఇంత పెద్ద భాగ్యము పూర్తి కల్పంలో మరెవ్వరికీ ఉండదు. ఈ సంగమయుగీ ప్రాప్తుల ఆధారంతో పిల్లలైన మీరే ఇంతటి శ్రేష్ఠమైనవారిగా, పవిత్రులుగా అవుతారు. దీని ద్వారా మీరు డబుల్ పవిత్రులుగా అవుతారు. ఆత్మ కూడా పవిత్రము మరియు శరీరము కూడా పవిత్రము. పూర్తి కల్పంలో తిరిగి చూడండి, ఏ ధర్మాత్మ కూడా డబుల్ పవిత్రంగా అవ్వలేదు. పిల్లలైన మీరు డబుల్ పవిత్రులుగా అవుతారు మరియు డబుల్ పవిత్రతకు గుర్తు – డబుల్ కిరీటధారిగా అవ్వడము.

ఈరోజు అందరూ హోలీను జరుపుకుంటారు కానీ ఈ సమయంలో మీరు డబుల్ హోలీగా అయినందుకు స్మృతిచిహ్నంగానే ఉత్సవ రూపంలో హోలీను జరుపుకుంటున్నారు. మీ జీవితంలో ప్రతి అడుగు–అడుగులోని మహత్వం ఉత్సవం రూపంలో జరుగుతుంది. మీరు ఈ సంగమంలో ప్రతి రోజు, ప్రతి అడుగు ఉల్లాసము మరియు ఉత్సాహములో ఉంటారు కనుక మీ ఉల్లాస ఉత్సాహాలకు గుర్తుగానే ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. ఉల్లాస ఉత్సాహాలు ఎందుకు ఉంటాయి? ఎందుకంటే మీరు పరమాత్ముని సాంగత్యపు రంగుల హోలీను జరుపుకుంటారు కాబట్టి. అనగా మీ ప్రతి అడుగును ఉత్సవ రూపంలో జరుపుకుంటారు. ఇప్పుడు హోలీలో ముందుగా కాలుస్తారు, తర్వాత జరుపుకుంటారు. మీరు కూడా సంగమంలో ఇప్పుడు తమ పాత సంస్కార స్వభావాలను యోగాగ్నిలో కాల్చివేస్తున్నారు ఎందుకంటే మీలోని పాత సంస్కారాలను కాల్చనంత వరకు పరమాత్ముని సాంగత్యపు రంగు మీకు అంటుకోదు, పరమాత్మ మిలనము జరుగదు. అంటే మీరు యోగాగ్నిలో సంస్కారాలను కాల్చివేసారు, తర్వాత పరమాత్ముని సాంగత్యపు రంగులో మునిగారు. ఈరోజుల్లో కాలుస్తున్నారు మరియు రంగులు కూడా వేసుకుంటున్నారు. మీ ఆధ్యాత్మిక రూపానికి వారు స్థూల రూపాన్ని ఇచ్చారు. వారు స్థూలమైన అగ్నిని వెలిగిస్తారు, స్థూలమైన రంగులు వేసుకుంటారు ఎందుకంటే ఇప్పుడున్నది దేహాభిమాన వృత్తి కనుక. మీరు హోలీగా అవుతారు, వారు హోలీను జరుపుకుంటారు. పూర్తి కల్పంలో మరెవ్వరూ ఆధ్యాత్మిక హోలీను జరుపుకుని డబుల్ హోలీగా అవ్వలేదు. మీరందరూ, ఎక్కడినుండి వచ్చినా కానీ పరమాత్ముని సాంగత్యపు హోలీకి వచ్చారు. పరమాత్ముని సాంగత్యపు హోలీను జరుపుకోవడానికి వచ్చారు. హోలీ గురించి మీరిలా అంటారు కదా – హోలీ అంటే ఏదైతే గడిచిపోయిందో అది హో లీ (గడిచిపోయింది). మరి డ్రామా అనుసారంగా ఏదైతే గడిచిపోయిందో దానిని హో లీ అని అంటాము, గడిచిపోయిందేదో గడిచిపోయింది. ఏ విధమైన వ్యర్థ విషయాన్నీ చిత్తములోకి తీసుకోరు, గడిచిపోయింది, ఇటువంటి హోలీను జరుపుకుంటూ ఉంటారు కదా. మీరందరూ హోలీ అనగా పవిత్రంగా అయ్యే పూర్తి పురుషార్థం చేసి పవిత్రతను ధారణ చేసారు అందుకే భవిష్యత్తులో మీకు డబుల్ పవిత్రతకు గుర్తుగా డబుల్ కిరీటాన్ని చూపిస్తారు.

మరి ఈ రోజు పిల్లలైన మీరందరూ దేనిని కాల్చి వెళ్తారు? జన్మదినం రోజున బాప్‌దాదా ఏదైతే హోమ్‌వర్కు ఇచ్చారో – క్రోధాన్ని జన్మదినం రోజున జన్మదిన బహుమతిగా ఇచ్చేయండి – దాని రిజల్టు ఈ రోజు కొంతమంది పిల్లల నుండి బాప్‌దాదాకు చేరుకుంది. అక్కడక్కడ పిల్లలు అటెన్షన్‌ను పెట్టడం బాప్‌దాదా చూసారు. మీరందరూ కూడా మీ మీ రిజల్టును చూసుకుని ఉంటారు. ఎవరైతే ఇక్కడ కూర్చుని ఉన్నారో వారు తమ రిజల్టును చూసుకున్నారా! ఎవరైతే తమ రిజల్టులో కంట్రోల్ చేసుకుని సఫలతను పొందాము అని అంటారో వారు చేతులెత్తండి. సఫలతను పొందారా! చేతులు పెద్దగా ఎత్తండి. టీచర్లు చేతులు ఎత్తండి, విదేశీయులు చేతులెత్తండి. (అందరూ చేతులెత్తారు) అచ్ఛా. అభినందనలు. దీని వలన మీరందరూ స్వయంపై ధైర్యాన్ని ఉంచారు మరియు ధైర్యానికి ఫలితం ప్రాప్తించగలదు, ఇది అనుభవం చేసారు. మరి ఈ అనుభవాన్ని ఇక ముందు కూడా లక్ష్యంగా తీసుకుని పదే–పదే చెకింగ్ చేసుకుంటూ ముందుకు వెళ్ళడం సంభవమని భావిస్తున్నారా? సంభవమా? భవిష్యత్తులో ఇలా వీలవుతుందా? వారు చేతులెత్తండి. అచ్ఛా. వీలవుతుందా? టీచర్లు వీలవుతుందా? పాండవులకు వీలవుతుందా? అచ్ఛా. సంభవమవ్వగలదు అని అనకండి, అవ్వాల్సిందే, ఇందుకు చప్పట్లు కొట్టండి. అచ్ఛా. ఇప్పుడైతే ఎక్కువ రోజులు అవ్వలేదు కానీ ఇప్పుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి, ఈ రోజు నుండి మూడు నెలలు అటెన్షన్‌ను పెట్టి క్రోధం యొక్క టెన్షన్‌ను సమాప్తం చెయ్యగలరా? చెయ్యగలరా? వారు చేతులెత్తండి. అచ్ఛా. ఇదైతే చాలా మంచి శుభవార్త, ఎందుకని? క్రోధానికి కారణం ఏమిటి? క్రోధానికి బీజము ఏమిటి? మీరు సదా

తమ భవిష్య స్వరూపాన్ని మీ ముందు ఉంచుకోండి, మీ భవిష్య స్వరూపం ఎంతగా అలంకరింపబడిన హర్షిత ముఖము! బాప్‌దాదాను చూడండి, అందులోనూ బ్రహ్మాబాబాను మీ ఎదుటకు తీసుకురండి, ఎందుకని? శివబాబా అయితే ఎలాగూ నిరాకారుడు కానీ బ్రహ్మా బాబా మాత్రం మీలా సాకార రూపధారి, మీలా బాధ్యత కిరీటాన్ని ధరించినవారు అయినప్పటికీ సదా చిరునవ్వుతో కూడిన సంతోషకర ముఖము ఉండేది ఎందుకంటే ఈ వికారాలపై విజయాన్ని పొంది మీ ఎదురుగా శరీరంతో కార్యం చేస్తూ ఉదాహరణగా నిలిచారు. బ్రహ్మాబాబాకన్నా ఎక్కువగా మీకు బాధ్యతలు ఉన్నాయా? బ్రహ్మాబాబాకున్న బాధ్యతల ముందు మీకున్న బాధ్యతలు ఏమీ లెనట్లే. చివరి వరకు కర్మాతీత వైబ్రేషన్లలో ఉంటూ అవ్యక్త ఫరిశ్తాగా అయ్యారు. మరి ఇప్పుడు బాప్‌దాదాకు ఇచ్చేసిన బహుమతిని తిరిగి తీసుకోరు కదా! సేవా కార్యక్రమాలలో ఉన్నప్పుడు ఇటువంటి పరిస్థితులు వస్తూ ఉంటాయి అని బాప్‌దాదా అర్థం చేసుకోగలరు. అప్పుడప్పుడూ పెద్ద గొంతు అవుతుంది అని కొందరు రిజల్టులో వ్రాసారు, మూడ్‌లో ఆవేశం వస్తూ ఉంటుంది. కానీ ఇటువంటి విషయాలు ఎదురుగా వచ్చినప్పుడే విజయులుగా అయి చూపించడానికి అవకాశం వస్తుంది. పరిస్థితుల పని రావడము కానీ మీకున్న జ్ఞానము పరిస్థితులను దాటుకుని విజయులుగా కావడము. మరి ఇష్టమేనా? క్రోధానికి సదా కోసం వీడ్కోలు చేస్తారా లేక కేవలం మూడు నెలల కోసమేనా? ఎంత సమయం కోసం ధైర్యముంది? సదా కోసం క్రోధముక్తులుగా కావడం కష్టంకాదు, అవ్వాల్సిందే అని భావించేవారు చేతులెత్తండి. అవ్వాల్సిందే. అచ్చా. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ఎందుకని? మీ చివరి జన్మలో కూడా మీ మహిమ ఏమని చేస్తారు? మీ దేవతా రూపం ఎదుట మీరు సర్వగుణ సంపన్నులు, సంపూర్ణ నిర్వికారులు అని మహిమను చేస్తారు. మీరు ఇలా అయ్యే పాత్ర సంగమయుగంలోనిదే. బాప్‌దాదా మనసులో ఒక విశేషమైన ఆశ ఉంది, చెప్పమంటారా? తల ఊపండి, చెప్పమంటారా? బాప్‌దాదా ఇప్పటి నుండి, ఇప్పటి నుండి పిల్లలు ప్రతి ఒక్కరినీ వికసించిన గులాబి పుష్పాలుగా చూడాలని ఆశిస్తున్నారు. అదృష్టవంతులు, సంతోషకర ముఖము. పరిస్థితుల పని రావడము, ఇది కూడా అర్థం చేసుకోండి. పరిస్థితులు వస్తాయి కానీ మీ లక్ష్యాన్ని లక్షణాలలోకి తీసుకురావాలి. గాబరా పడకూడదు. బ్రహ్మాకుమారీలు పవిత్రతా పాఠాన్ని చాలా నేర్పిస్తారు అని ఎలా అయితే ఇప్పుడు అందరూ చెప్పుకుంటున్నారో అలాగే బ్రహ్మాకుమారీలు క్రోధముక్తులుగా చేస్తారు అని కూడా ప్రసిద్ధికెక్కాలి. ఎందుకంటే క్రోధం నుండి ముక్తులవ్వాలని అందరూ కోరుకుంటారు. ఒత్తిడి ఉంటుంది కదా! ఒత్తిడి కలుగుతుంది కనుక అందరూ దాని నుండి ముక్తిని కోరుకుంటారు కానీ వారికి విధి తెలియదు. పవిత్రంగా ఉండటం అసంభవం అని భావించేవారు ఇప్పుడు మిమ్మల్ని చూసి, మీ అనుభవం ఆధారంతో ఇది వీలవుతుంది అని ఎలా అయితే అనుకున్నారో అలాగే ఇప్పుడు ఈ సంవత్సరం క్రోధజీతులుగా అవ్వడం సంభవమే, కష్టం కాదు అన్న అలను వ్యాప్తి చెయ్యండి. ఇటువంటి ఉదాహరణ యొక్క అనుభవాన్ని ప్రాక్టికల్‌గా స్టేజిపైకి తీసుకురండి. చాలామంది పిల్లలు కార్యాలన్నీ చేస్తూ క్రోధజీతులుగా అవ్వడాన్ని బాప్‌దాదా చూసారు. ఇటువంటి ఉదాహరణలు మీ పరివారంలో, బ్రాహ్మణ పరివారంలో తయారయ్యాయి. మరి ఈ సంవత్సరం ఏమి చేస్తారు? హోలీ జరుపుకోవడానికి వచ్చారు కదా! హోలీలో ఏమి చేస్తారు? కాలుస్తారు కదా! మరి ఈనాటి హోలీలో మీరు ఏమి  కాలుస్తారు? క్రోధమైతే చేసేసారు, దీనిని పక్కా చేస్తారు! కానీ బాప్‌దాదా ఏమి చూసారంటే ఒత్తిడిలోకి రావడానికి కారణం దేహాభిమానపు 'నేను' అన్న పదము. దేహభానపు 'నేను' – ఒకటి నేను ఆత్మను, మరొకటి దేహభానపు నేను అన్న పదము అభిమానంతో కూడినది కూడా ఉంటుంది, అవమానంతో కూడినది కూడా ఉంటుంది మరియు నిరాశతో కూడిన నేను–నేను కూడా క్రింద పడవేస్తుంది. మరి ఈ రోజు క్రోధజీత్‌లో ముందుకు వెళ్ళడంలో దేహాభిమానపు నేను అన్న పదాన్ని యోగాగ్నిలో కాల్చివేయండి. అనేక రకాల నేను–నేను అన్నవాటిని కాల్చివేయండి మరియు నేను ఆత్మను, ఇటువంటి 'నేను' అన్న పదాన్ని పక్కా చేసుకోండి. మిగతా అన్ని 'నేను' అన్నవాటిని ఈరోజు యోగాగ్నిలో కాల్చేసి వెళ్ళండి. అనేక రకాల నేను ఉన్నాయి కదా. కనుక ఈ రోజు కాల్చివేసే హోలీను జరుపుకోండి. ఎందుకంటే క్రోధానికి కారణం ఎక్కువ ఒత్తిడి. కనుక ఇటువంటి 'నేను' అన్నదాన్ని సమాప్తం చెయ్యడానికి మీలోపల సంకల్పం తీసుకోండి. కాల్చివేయాలి ఎందుకంటే ఇది కూడా భారమే కదా. ట్రైన్‌లో వెళ్ళండి, విమానంలో వెళ్ళండి కానీ ఈ భారాన్ని ఇక్కడే కాల్చేసి వెళ్ళండి. కాల్చగలరా? పిల్లల ధైర్యము, తండ్రి సహాయము తోడుగా ఉండనే ఉన్నది అని ఎవరైతే భావిస్తున్నారో, విజయము కూడా తోడుగానే ఉంటుంది. నేను విజయిగా అవ్వాల్సిందే అని భావించేవారు చేతులెత్తండి. అవ్వాల్సిందే, అచ్చా. ఈ రోజు ఇక్కడకు వచ్చిన వి.ఐ.పిలు కూడా చేతులెత్తుతున్నారు.  ఇక్కడకు వచ్చిన వి.ఐ.పిలు లేచి నిల్చోండి. చేతులెత్తుతున్నారు. చప్పట్లు కొట్టండి. విజయులుగా అవుతారా? చూడండి. ఎవరైతే విజయులుగా అవుతారో వారికి ఒక్కొక్కరికీ మాలను వేస్తున్నాము. అభినందనలు, అభినందనలు. అచ్చా. ఇప్పుడు వచ్చిన వి.ఐ.పీలందరూ ధైర్యమున్నవారు అందుకే బాప్‌దాదా వరదానమును ఇస్తున్నారు. ఈ సమయంలో మీరందరూ వి.ఐ.పిలుగా ఏ కారణం చేతనైనా అయి

ఉండవచ్చు ఈ జన్మలో, కానీ బాప్‌దాదా ధైర్యమును కలిగిన పిల్లలైన మిమ్మల్ని ఇప్పుడు వి.ఐ.పి అని అనరు, పిల్లలు అని అంటారు. బాప్‌దాదా ఈ వరదానాన్ని, గ్యారంటీని ఇస్తున్నారు – మీరందరూ 21 జన్మలు వి.ఐ.పిలు అవుతారు. ఇక్కడలా ఎలక్షన్లు, సెలక్షన్లు జరగవు. అందరూ కేవలం ఒక్క విషయాన్ని మాత్రం వదలకండి. ఎంతగా కనెక్షన్‌ను పెట్టుకుంటామో అంతగా రిలేషన్ పక్కాగా ఉంటుంది మరియు బాబా వరదానమును పొందేస్తారు. మరి సమ్మతమేనా? కనెక్షన్ పెట్టుకోవడం సమ్మతమేనా? చేతులెత్తండి. అచ్ఛా. (బాప్‌దాదా పూలమాలను తీసుకుని ముందుకు వేసారు) ఈ మాలను మీరందరూ వేసుకోండి.

పిల్లలైన మీరందరూ క్రొత్తవారు, రియల్ గోల్డు పిల్లలు సదా బాబాకు ఆజ్ఞాకారులు కదా! కనుక ఈరోజు ఇటువంటి నేను అన్న పదాన్ని కాల్చేసి వెళ్ళండి. మొదటిసారి వచ్చినవారు లేవండి. అచ్ఛా. మొదటిసారి వచ్చిన పిల్లలకు బాప్‌దాదా మొదటి సారి వచ్చినందుకు పదమారెట్ల అభినందనలు ఇస్తున్నారు. కానీ ఇప్పుడెలా అయితే మొదటిసారి వచ్చారో అలాగే మొదటి నంబరు, మొదటి డివిజన్, మొదటి నంబరు అయితే ఫిక్స్ అయిపోయింది. మొదటి డివిజన్‌లోకి వస్తారు, ఈ ధైర్యముంది. ధైర్యమున్నవారు చేతులెత్తండి. చూడండి, ఆలోచించి చేతులెత్తండి. అచ్ఛా. మేము లాస్ట్ వచ్చాము కానీ ఫాస్ట్‌గా వెళ్తాము అన్న లక్ష్యాన్ని పెట్టుకోండి ఎందుకంటే సమయంపై ఎటువంటి నమ్మకము లేదు. ఇప్పుడు ఏదైతే చెయ్యాలనుకుంటారో దానిని తీవ్ర పురుషార్థీలుగా అయ్యి చెయ్యండి ఎందుకంటే బహుకాలపు పురుషార్థాన్ని మీరందరూ కొద్ది సమయంలోనే పూర్తి చెయ్యవలసి ఉంటుంది. మరి ధైర్యముందా? ధైర్యముందా? చేతులెత్తండి. చూడండి, మీ ఫోటోను తియ్యడం జరుగుతుంది. ఇటువంటి ధైర్యవంతులకు బాప్‌దాదా అభినందనలు ఇస్తున్నారు – ధైర్యము మీది సహాయం ఇచ్చేది బాబా. కానీ ధైర్యాన్ని మాత్రం కోల్పోవద్దు. తమ అదృష్ట సితారను సదా మెరిసేలా ఉంచండి ఎందుకంటే ఈ జన్మలో చేసిన తీవ్ర పురుషార్థం, పురుషార్థం కాదు తీవ్ర పురుషార్థం అనేక జన్మల భాగ్యాన్ని తయారు చేస్తుంది అందుకే ధైర్యాన్ని ఎప్పుడూ కోల్పోవద్దు. పరిస్థితులు వస్తాయి కానీ పరిస్థితి మహావీర్ కాదు, మీరు సర్వశక్తిమంతుని పిల్లలు, మీ ముందు పరిస్థితి ఎంత! పరిస్థితి వస్తుంది, వెళ్ళిపోతుంది. వెళ్ళిపోయేదాని వెనుక మీరు మీ అదృష్టాన్ని పోగొట్టుకోవద్దు. అచ్ఛా, కూర్చోండి.

బాప్‌దాదా అందరికీ స్నేహము నిండిన అభినందనలు తెలుపుతున్నారు, ఏ విషయానికి? ధైర్యాన్ని ఉంచారు. పిల్లలందరూ తీసుకున్న సంకల్పానికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మరి హోలీను జరుపుకున్నారా? కాల్చివేసే హోలీనైతే జరుపుకున్నారు కదా. మరియు పరమాత్ముని సాంగత్యపు రంగుల హోలీను జరుపుకోండి. కాల్చేసారు కూడా, జరుపుకున్నారు కూడా.

ఇప్పుడు బాప్‌దాదా పిల్లలందరికీ ఒక డ్రిల్‌ను చేయించాలనుకుంటున్నారు. నలువైపుల పరిస్థితులు ఉన్నాయి, ఒక్కో చోట ఒక్కో పరిస్థితి. నలువైపుల ఉన్న ఇటువంటి పరిస్థితుల మధ్యలో మీరు ఒక్క సెకండులో ఏకాగ్రులు కాగలరా? ఇటువంటి అభ్యాసాన్ని స్వయంలో అనుభవం చేసుకుంటున్నారా? లేక ఒకవేళ మీకు కొన్ని కారణాల వలన ఏ విషయం గురించైనా వ్యర్థ సంకల్పాల తుఫాను వచ్చినట్లయితే, అటువంటి సమయంలో మీరు మీ మనసు, బుద్ధిని ఏకాగ్రం చెయ్యగలరా? ఈ ఏకాగ్రతా శక్తి యొక్క డ్రిల్‌ను అవసరమైనప్పుడు చేసి చూసారా? ఒకవేళ ఇటువంటి సమయంలో ఒక్క సెకండులో ఏకాగ్రతా శక్తిని కార్యంలోకి తీసుకురాకపోతే ముందుందు ఇటువంటి పరిస్థితి మళ్ళీ మళ్ళీ వస్తుంది. మరి ఈ రోజు బాప్‌దాదా సెకండులో ఫుల్‌స్టాప్ అనగా ఏకాగ్ర స్థితి యొక్క అభ్యాసంపై అటెన్షన్‌ను ఇప్పించాలనుకుంటున్నారు ఎందుకంటే ప్రకృతి తన భిన్న భిన్న రంగులను చూపించడం ప్రారంభించింది. నలువైపుల ఏమేమి జరుగుతున్నాయి అన్నది మీకు బాగా తెలుసు. మనసు బుద్ధిని భ్రమింపజేసే విషయాలు రావలసిందే, మరి ఇప్పుడు మీ మనసును, బుద్ధిని ఒక్క క్షణంలో పరంధామంలో స్థితి చెయ్యగలరా? ఇప్పుడు ఫరిశ్తా రూపంలో స్థితులవ్వండి. నేను బ్రాహ్మణ్ మాస్టర్ సర్వశక్తిమంతుని స్థితిలో ఉన్నాను, ఈ విధంగా మాస్టర్ సర్వశక్తిమంతుని స్థితిలో స్థితులవ్వండి. (బాప్‌దాదా డ్రిల్ చేయించారు) ఇటువంటి అభ్యాసాన్ని రోజంతా సమయం లభించినప్పుడు పదే-పదే మనసును ఏకాగ్రం చేసి చూడండి. ఎక్కడ కావాలంటే అక్కడ, ఎలా కావాలంటే అలా, మనసును ఏకాగ్రం చేసుకోండి. పురుషార్థం ఒక్క నిమిషం పట్టినా, ఒక్క సెకండులో ఫుల్‌స్టాప్ ఎందుకంటే అలజడుల సమయం ఇప్పుడు తయారవుతుంది కనుక మైండ్ కంట్రోల్ – మనసు నాది, నేను మనసును కాదు, నా మనసు – మరి నా అన్నవాటిపై నాకు కంట్రోల్ ఉందా? ఈ డ్రిల్ చాలా అవసరము.

ఎవరెవరైతే వచ్చారో బాప్‌దాదాకు అందరూ ప్రియమైనవారే. ఎందుకని? ఎలా ఉన్నాకానీ బాప్‌దాదా పిల్లలందరినీ కోట్లలో కొద్దిమందిగా చూస్తారు. పురుషార్థంలో బలహీనంగా ఉన్నాకానీ బాబాకు ప్రియమైనవారు. మనస్ఫూర్తిగా నా బాబా అని అంటారు అందుకే బాబాకు కూడా అతి ప్రియమైనవారు. బాప్‌దాదా కేవలం ఒక్క విషయాన్ని గుర్తుకు తెప్పిస్తున్నారు – మీ ముఖము సదా సంతోషంగా, సంతోషంతో మెరుస్తూ ఉండాలి. పరిస్థితులను వెళ్ళనివ్వండి కానీ సంతోషాన్ని వెళ్ళనివ్వద్దు.

సంగమయుగీ సంతోషం పరమాత్ముని బహుమతి. కావున హోలీ అనగా ఇలాంటి విషయాలు ఏవైనా వచ్చినా కానీ హోలీను జరుపుకోని వచ్చాము, పరిస్థితి హో లీ అయిపోయింది కానీ సంతోషం పోకూడదు అని గుర్తుంచుకోండి. పరమాత్ముడు ఇచ్చే బహుమతి, ఖజానా సంతోషము.

సంతోషంగా ఉండాలి మరియు సంతోషాన్ని పంచాలి అన్న స్లోగన్‌ను సదా గుర్తుంచుకోండి అని బాప్‌దాదా అంటున్నారు. ఎంతగా పంచుతారో అది అంతగా పెరుగుతుంది, అంతేకాక సంతోషకర ముఖము నడుస్తూ తిరుగుతూ కూడా ఆటోమేటిక్‌గా సేవ చేస్తూ ఉంటుంది. వీరికి ఏమి లభించింది అని చూసిన వారందరూ ఆలోచిస్తారు. మరి ఈ రోజు హోలీ సందర్భంగా సంతోషమనే దిల్‌ఖుష్ మిఠాయిని స్వీకరించండి. అందరూ తిన్నారా? సదా తింటూ ఉండండి. దీనితో ఎటువంటి అనారోగ్యము రాదు. అచ్ఛా.

**సేవ టర్న్ ఢిల్లీ మరియు ఆగ్రావారిది :–** ఢిల్లీవారు చాలా పెద్ద మనసున్న వారు ఎందుకంటే ఢిల్లీ రాజధాని, ఇప్పుడు కూడా రాజధానియే, భవిష్యత్తులో కూడా రాజధానియే. ఢిల్లీలో బాప్‌దాదా హృదయ ఆశలు కూడా ఉన్నాయి మరియు ఆశలను పూర్తి కూడా చేసారు. సేవా ప్రకారంగా ఢిల్లీలో కూడా సేవలు జరుగుతున్నాయి. ఈమధ్య కాలంలో పిల్లలు చిన్న పెద్ద పట్టణాలలో ఉల్లాసంతో సేవను చేసారు, దాని రిజల్టుతో బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఢిల్లీవారి పట్ల కూడా సంతోషంగా ఉన్నారు. ఇప్పుడు ఢిల్లీవారు ఒక అద్భుతాన్ని చేసి చూపించండి, చెప్పమంటారా? మొదటి నుండి ఒక విషయం మిగిలి ఉంది, ఢిల్లీవారైనా మరెవరైనా – ఇప్పుడు ఢిల్లీవారున్నారు – గీతా భగవంతుడు ఎవరు? ఈ విషయాన్ని ఏదైనా విధితో ఒక గ్రూపును తయారుచేయండి. అప్పుడు వారే స్వయంగా గీతా భగవంతుడు పరమాత్మ అని అంటారు. ఇలా ముందుగా ఒక చిన్న గ్రూపును తయారు చేసి చూపించండి. అనౌన్సు చెయ్యనవసరం లేదు, కానీ చిన్న గ్రూపు, కనెక్షన్‌లో ఉన్నవారు చాలామంది ఉన్నారు, జడ్జిలు ఉన్నారు, కొందరు పెద్ద పెద్ద కనెక్షన్లలో వస్తారు, వారికి అర్థం చేయించి వారిని తయారు చేయండి. నిజంగా భగవంతుడు ఎవరు? ఇది వీలవుతుందా? వీలవుతుందా? క్రొత్త విషయాన్ని చేసి చూపించండి. ముందు గ్రూపును తయారు చెయ్యండి అందులో అన్ని పొజిషన్లవారు ఉండాలి, భిన్న భిన్న పొజిషన్లవారు ఉండాలి, ధార్మికపరమైన వారు కూడా ఉండాలి, జడ్జిలు ఉండాలి, వకీళ్ళు ఉండాలి, సాధారణ పొజిషన్‌వారు ఉండాలి, ఇటువంటి గ్రూపును తయారు చెయ్యండి ఎందుకంటే ఈ విషయం ప్రసిద్ధి కావాలి కదా! గీతా భగవంతుడు ఎవరు అని ప్రత్యక్షం కావలసిందే. ఢిల్లీలో అన్ని ప్రకారాల వారు ఉన్నారు. ధర్మ స్థానాలు ఉన్న చోట కూడా ఒకవేళ ఈ విధంగా ఎవరినైనా తయారు చెయ్యగలిగితే కూడా చెయ్యవచ్చు. ఒక గ్రూపును తయారు చెయ్యండి.

బాప్‌దాదా పిల్లల పురుషార్థాన్ని, ధైర్యాన్ని చూసారు. బాబా చెప్పిన వెంటనే పిల్లలు సేవను ఎంతో ఉత్సాహంతో చేసారు. ఇందుకోసం బాప్‌దాదా మనస్ఫూర్తిగా ఆశీర్వాదాలను ఇస్తున్నారు – పిల్లల్లో ఉల్లాస ఉత్సాహాలు ఉన్నాయి, ఇక ముందు కూడా పెరుగుతూ ఉంటాయి. బాప్‌దాదా సేవా సమాచారాన్ని కూడా విన్నారు. ఇప్పుడు ఢిల్లీలో భిన్న భిన్న ప్రోగ్రాములు జరుగుతున్నాయి. బాబా ద్వారా పిల్లలకు లభించిన బహుమతి, స్థానం లభించింది, (ఓ.ఆర్.సి) దానిని కార్యంలోకి తెస్తున్నారు. ఇందుకు విశేషమైన అభినందనలు. పిల్లల్లో ఉల్లాస ఉత్సాహాలు ఉన్నాయి, కేవలం కొద్ది సమయాన్ని వెచ్చిస్తారు.

ఢిల్లీలో బాబా మరియు జగదాంబ ఇద్దరూ సేవ చేసారు. బ్రహ్మాబాబా కూడా సేవ చేసారు, జగదాంబ కూడా సేవ చేసారు. జమునా నదీ తీరమైతే ఢిల్లీలోనే ఉంది. మీ రాజధాని కూడా జమున నదీ తీరాన ఉంటుంది. మరి ఢిల్లీవారు అందరికీ స్థానమును ఇవ్వవలసి ఉంటుంది. పెద్ద మనసు కలిగి ఉన్నారు కదా! బాప్‌దాదా ప్రతి స్థానంలో ఉన్న పిల్లల మహిమను చేస్తారు వాహ్ నా పిల్లలు వాహ్! మరి ఢిల్లీ పిల్లల టర్న్ ఇది, మీ టర్న్ కనుక బాప్‌దాదా విశేషంగా సేవా సహయోగానికి, స్నేహిగా చేసుకునేందుకు అభినందనలు, అభినందనలు. ఇప్పుడు ఇది చేసి చూపించండి. ఇటువంటి గ్రూపు, ఏ జోన్ ధైర్యమును ఉంచినా కానీ వారు ఆ గ్రూపును తీసుకురావచ్చు. సందేశాన్ని వ్యాపింపజేసేందుకు నిమిత్తమైనవారు, ఇప్పుడు మిగిలిపోయిన పాయింట్లను చేసి చూపించండి. బాగుంది. బాప్‌దాదా పిల్లల సేవను కూడా చూస్తూ ఉంటారు. సేవ కూడా జరుగుతూ ఉంటుంది, సేవతో పాటు స్వ స్థితిలో కూడా ముందుకు వెళ్ళాలన్న ఉల్లాసము మంచిగా ఉంది. బాగుంది.

**డబుల్ విదేశీయులు :–** 90 దేశాలనుండి వచ్చారని బాప్‌దాదా విన్నారు. వాహ్ డబుల్ విదేశీయులు వాహ్! అని బాప్‌దాదా అంటున్నారు. సంతోషంలో ఎగురుతూ ఉన్నారు కదా! సేవా ఉల్లాసము మరియు తీవ్ర పురుషార్థం యొక్క ఉల్లాసము, ఈ రెండూ ఒకదానికొకటి సహయోగిగా అయ్యి ఇస్తూ ఉంటాయి. బాప్‌దాదాకు మధువనంలో వచ్చే ప్రతి

గ్రూపును రిఫ్రెష్ చెయ్యడం, ధైర్యాన్ని పెంచడం చాలా మంచిగా అనిపిస్తాయి. ఈ మధ్యలో స్పెషల్ భట్టీ చెయ్యాలి, ఏకాంతవాసులుగా అవ్వాలి అన్న అల చాలా బాగుంది. జనరల్ ప్రోగ్రాములైతే జరుగుతూనే ఉంటాయి. కానీ చిన్న చిన్న గ్రూపులను తయారుచేసి స్వ ఉన్నతి కోసం ప్రోగ్రాములు తయారు చేసుకోవడం – ఈ ఉన్నతి సాధనము చాలా బాగుంది. టీచర్లు కూడా చేసారు. బాగుంది. పాండవులు కూడా చేసారు ఎందుకంటే దీని ద్వారా స్వయంపై స్పెషల్ అటెన్షన్ ఉంటుంది. రిఫ్రెష్‌మెంట్ కోసం మధువనానికి ఉల్లాసంగా రావడం బాప్‌దాదాకు చాలా బాగా నచ్చుతుంది. సమయాన్ని తీసుకుని సమయం యొక్క లాభాన్ని తీసుకుని వెళ్తున్నారు. ఒకటి జనరల్ ప్రోగ్రాము వలన లాభము, బాప్‌దాదాను కలుసుకునే లాభము, మరియు విశేషంగా తమ స్వ ఉన్నతిలో లాభము. అలాగే బాప్‌దాదా అన్ని వైపుల ఉన్న వారికి సలహా ఇస్తున్నారు – మీ మీ చోట్ల కూడా చిన్న చిన్న గ్రూపులకు స్వ ఉన్నతి యొక్క అవకాశాన్ని ఇచ్చి అనుభవాన్ని పెంచండి. 5 మంది గ్రూపు చెయ్యండి, చిన్న సెంటరైతే. ఈరోజుల్లో విశేషమైన అటెన్షన్ ఫస్ట్ స్వ ఉన్నతి. కంట్రోలింగ్ పావర్. ఏకాగ్రత శక్తిపైన, డ్రిల్‌పైన అటెన్షన్ పెట్టండి. దేశంవారు, విదేశంవారు ఇద్దరిలో సేవ మరియు స్వ ఉన్నతిలో అటెన్షన్ ఉంది, కానీ ఇంకా పెంచుతూ ఉండండి ఎందుకంటే బాప్‌దాదా రెండు విషయాలను పదే పదే అటెన్షన్‌లోకి తీసుకువచ్చారు. ఒకటి అకస్మాత్తుగా, మరొకటి బహుకాలపు పురుషార్థం జమ అయి ఉండాలి. అవుతుంది అని కాదు, అవుతూ ఉంది అని కూడా కాదు. తీవ్రంగా ఉందా? ఇప్పుడు ఏదైనా ధారణ విషయంలో తీవ్రంగా ఉన్నాను, పరివర్తన అవుతున్నాను అని అనవద్దు. డబుల్ విదేశీయుల వృద్ధిని చూసి కూడా బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తున్నారు. విదేశాలలో మిగిలి ఉన్న ఏరియాలను కూడా పూర్తి చేయండి. విదేశాలలో కూడా ఫిర్యాదు రాకూడదు. జరుగుతున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే కూడా అటెన్షన్‌ను ఇచ్చి ఆ ఫిర్యాదును కూడా సమాప్తం చెయ్యండి. ఎప్పుడు అన్న మాట వద్దు, ఇప్పుడు. బాప్‌దాదా పిల్లలందరిపై సంతోషంగా ఉన్నారు. అమృతవేళ విశేషంగా చుట్టి వచ్చారు. కేవలం మధువనంలో లేక భారతదేశంలోనే తిరిగి వస్తారని కాదు. విదేశాలలో తిరిగి రావడానికి బాబాకు ఎంత సమయం పడుతుంది? పిల్లలందరి చార్టును బాప్‌దాదా ఇలా తిరుగుతూ చూస్తారు. ప్రేమ కూడా ఉంది కదా! ప్రేమ పిల్లలది, బాబాకు కూడా ప్రేమ ఉంది. మరి ఏమి చేస్తున్నారు? అన్ని వైపులకు వెళ్తారు. కేవలం లండన్, అమెరికాయే కాదు, అన్ని చోట్లకు వస్తాము. బాప్‌దాదా యొక్క ప్రతి సీజన్‌లో విదేశీయులు మిస్ అవ్వరు – ఈ రీతి ఏదైతే తయారు చేసారో బాగా చేసారు. అందంగా ఉంది. మధువనానికి అందం పిల్లలు. డబుల్ విదేశీయుల రాకతో మధువన అందం పెరుగుతుంది. చప్పట్లు కొట్టండి. మీ అందరికీ కూడా మంచిగా అనిపిస్తుంది కదా. డబుల్ విదేశీయులు ప్రతి టర్నులో వస్తారు, ధైర్యాన్ని ఉంచుతారు. ఈరోజు 90 దేశాల నుండి వచ్చారు. బాప్‌దాదా పిల్లల ప్రేమను చూసి, ఇప్పుడు ఇక ఏమి జరిగినా పరిస్థితులను చూడవద్దు, స్నేహాన్ని చూడండి. మరి ఈ 90 దేశాల నుండి దేనిలో వచ్చారు? స్నేహము. మరి ఈ రోజు బాప్‌దాదా విశేషంగా డబుల్ విదేశీయులు చెప్పినట్లుగా వంద రెట్లు అభినందనలు మరియు దీవెనలు ఇస్తున్నారు. అచ్చా, కూర్చోండి.

**ఐ.టి. గ్రూపు :–** బాగుంది, ఐ.టి. గ్రూపు ద్వారా పిల్లలకు కూడా లాభం చేకూరింది, దూరంగా ఉన్నవారిని కూడా ఎదురుగా చూస్తున్నారు. టి.వి ద్వారా కూడా సేవ, సందేశం చేరుతున్నాయి. ఈ డిపార్టుమెంటు కేవలం, ప్రతి దేశంలోని టి.వి గ్రూపును ఎంతటి ఉల్లాస ఉత్సాహాలలోకి తీసుకురావాలంటే దేశదేశాలలో సేవ జరగాలి. ఎలా అయితే ఇప్పుడు ఒక్క స్టూడెంటు ద్వారా అక్కడక్కడ సేవలు జరుగుతున్నాయో, అలాగే ప్రతి జోన్‌లో ప్రతి పెద్ద స్థానంలో ఎక్కడ సందేశం చేరగలదో, అక్కడ కూడా ఈ లాభాన్ని తీసుకోవచ్చు. ఎక్కడెక్కడ ప్రోగ్రాములు జరుగుతున్నాయో అవి కూడా చూపించవచ్చు, తమ ఏరియాలో. మంచి విషయాలను వ్యాప్తి చేయడానికి తమ ఏరియాలోని సాధనాలు, అది కూడా ప్రతి దేశం చేస్తుందా లేదా అని చెకింగ్ జరగాలి. సాధనాలు మంచిగా ఉన్నాయి. చేస్తున్నారు కూడా, కానీ పెంచుతూ వెళ్ళండి. ఆకర్షణీయమైన ప్రోగ్రాములు చేస్తూ ఉండండి మరియు నలువైపుల పంపుతూ ఉండండి అప్పుడు నలువైపుల వ్యాప్తి అవుతుంది. రోజురోజుకూ ఈ డిపార్టుమెంటును కూడా పద్ధతిలోకి తీసుకువస్తున్నందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది, ఇక ముందు కూడా పెరుగుతూ ఉంటుంది. బాప్‌దాదాకు ఇందుకు సంతోషంగా ఉంది. బాగుంది. పరస్పరం మీటింగ్ చేసుకున్నారు, ఉల్లాస ఉత్సాహాలు పెంచారు, ఇలాగే ఉల్లాస ఉత్సాహాలను, సమాచారాలను ఇచ్చి పుచ్చుకోవడాన్ని పెంచండి. బాగుంది, అభినందనలు. అచ్చా.

బాప్‌దాదా మళ్ళీ సూచనను ఇస్తున్నారు – స్వ పురుషార్థము. స్వ పురుషార్థంతో స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతి రెండింటిపై అటెన్షన్‌ను ఇస్తూ ఉండండి, ముందుకు వెళ్తూ ఉండండి, సదా ఎగురుతూ ఉండండి, ఎగిరిస్తూ ఉండండి. అచ్చా.

నలువైపుల బాప్‌దాదా స్నేహంలో ఇమిడిపోయి స్మృతి మరియు సేవలో ముమ్ముందుకు వెళ్ళేవారు మరియు తీసుకు వెళ్ళేవారు, అమృతవేళను ఎంతో మంచిగా శక్తిశాలిగా తయారు చేసుకునేవారు, మనసా సేవ ద్వారా దయా హృదయులుగా, దయాళువుగా, కృపాలువుగా అయి ఆత్మలకు ఏదో ఒక అంచలిని ఇచ్చేవారు, ఈ విధిని ముందుకు తీసుకువెళ్తూ ఉండండి. పిల్లలు ప్రతి ఒక్కరూ ఉల్లాస ఉత్సాహాలలో ఉండటాన్ని బాప్‌దాదా చూసారు, కానీ ఇప్పుడు దేనిని జోడించాలి? సదా అన్న పదాన్ని జోడించాలి. అప్పుడప్పుడూ అన్న పదాన్ని డిక్షనరీ నుండి తీసెయ్యండి. మరి నలువైపుల ఉన్న పిల్లలు హోలీ కూడా జరుపుకున్నారు, కాల్చేసారు కూడా మరియు సాంగత్యపు రంగు కూడా పడ్డది, గడిచిందేదో గడిచిపోయింది అన్న హోలీను కూడా జరుపుకున్నారు, అందుకే బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను సమ్ముఖంలో హృదయంలో చూస్తున్నారు. బాప్‌దాదా యొక్క పదమా పదమ్ రెట్ల ప్రియస్మృతులు మరియు నమస్తే.

**దాదీలతో :–** బాబా మరియు డ్రామా బంధనంలో బంధింపబడి ఉన్నారు. ఒకరికొకరు సలహాలు తీసుకుంటూ హా జీ, హా జీ అంటూ స్వయం కూడా ఎగురుతూ ఉండండి మరియు అందరినీ ఎగిరిస్తూ ఉండండి. అచ్ఛా.

**మోహినీ అక్కయ్యతో :–** ప్రేమతో ముందుకు వెళ్తూ ఉంటారు (మధ్య మధ్యలో ఆరోగ్యం పాడవుతూ ఉంటుంది) అది పొరపాటులతో జరుగుతుంది. మీ సమయం కొంచం కింద మీద అవుతున్న కారణంగా ఇలా జరుగుతుంది. బాప్‌దాదా అయితే సహయోగిగా ఉండనే ఉన్నారు. ఏదైతే జరిగిపోయిందో దానిని చక్కబెట్టడంలో కొంత సమయం పడుతుంది, పాత శరీరం కదా. అయిపోతుంది. కేవలం దినచర్యను మరియు మందులను సమయానికి వేసుకుంటూ ఉండండి ఎందుకంటే ఇప్పుడు కొంత సమయం మీరు మందుల ఆధారాన్ని తీసుకోవలసి వస్తుంది, అయిపోతుంది.

అందరి తలపై చేయి ఉంది, ఇదైతే ఒక్కరిపైనే ఉంచాము, కానీ మీ అందరి తలపై కూడా బాబా చేయి ఉంది.

**పర్‌దాదీతో :–** సదా హర్షితంగా ఉండటము వీరికి బ్రాహ్మణ జీవితంలో లభించిన బహుమతి. ఏమి జరిగినా కానీ హర్షితంగా ఉంటారు. ఎగురుతూ ఉంటారు, నాట్యం చేస్తూ ఉంటారు. పేషంటు కాదు, ఎగిరే కళలో ఉండేవారు.

**నిర్వైర్ అన్నయ్యతో :–** మీకు కూడా సదా కోసం, ప్రతి ఘడియ కోసం అభినందనలు.

**బృజ్ మోహన్ అన్నయ్యతో :–** సేవలో బిజీగా ఉంటున్నారు, మంచిది.

**రమేష్ అన్నయ్యతో :–** బాగుంది, ప్రభుత్వ నియమాలైతే మారుతూ ఉంటాయి కానీ మీరు బ్రాహ్మణ పరివారంలో ఎంత సహజంగా వీలైతే అంత, సహజంగా, సహజంగా చేసి నడుస్తూ ఉండండి, నడిపిస్తూ ఉండండి. మీ డిపార్టుమెంటును సహజంగా చేస్తూ వెళ్ళండి. అప్పుడు అందరూ సంతోషంగా సహయోగిగా అవుతారు ఎందుకంటే యజ్ఞ కార్యము మీ డిపార్టుమెంటుపై ఆధారపడి ఉంది. కనుక, సహజంగా చెయ్యండి. కష్టంగా ఉండవచ్చు, ప్రభుత్వమైతే కష్టంగా చేస్తుంది, కానీ కష్టానికి కూడా సహజమైన విధానాన్ని వెతికి సహజంగా నడిపిస్తూ ఉండండి. ప్రభుత్వమైతే తన పని చేసుకుపోతుంది, మీరు మీ పని చెయ్యండి. బాగుంది. (బజెట్‌లో)

అదైతే వస్తుంది. వారి పనిని వారు చేస్తారు కదా. మనం మన పని చెయ్యాలి. తమ కార్యంలో వారు రైట్, వారికి కూడా వారి ప్రాబ్లమ్ ఉంటుంది. పాండవ ప్రభుత్వం యొక్క సమస్య కాదు. సంతోషంగా.

**విదేశీ పెద్దక్కయ్యలతో :–** చాలా బాగుంది. గ్రూపును తయారు చేసి పురుషార్థంలో ముందుకు తీసుకువెళ్తూ ఉన్నారు. బాప్‌దాదాకైతే ఈ మధువన సీజన్ చాలా మంచిగా అనిపిస్తుంది. ఒక్క సంవత్సరం కోసం డోస్ లభించేస్తుంది. ఈ భట్టీ అనుభవం చాలా బాగుంది. పరస్పరంలో గ్రూపు చేసుకున్నారు కదా, ఇది బాగుంది. ప్రతి సంవత్సరం ఏదో ఒకటి క్రొత్తగా చేయండి. (బాహ్‌రీన్‌లో సేవ బాగా జరుగుతుంది) సైలెన్సు వైపు ఎంతగా అటెన్షన్ తీసుకురాగలరో అంత మంచిది. బాగుంది (జయంతి అక్కయ్యతో) మంచిగా చేసి వచ్చారు, అభినందనలు.

**హైదరాబాదు శాంతి సరోవరంలో క్రొత్త హాల్ తయారైంది, దాని ఉద్ఘాటనను బాప్‌దాదా బటన్ ప్రెస్ చేసి చేసారు :–** ఈ స్థానంతో సేవ పెరుగుతుంది, ఎంతోమందికి సందేశం లభిస్తుంది. కేవలం పరస్పరం త్వరత్వరగా మీటింగులు చేసుకుంటూ ఉండండి, ఇప్పుడు ఏమి చెయ్యాలి, ఇప్పుడు ఏమి చెయ్యాలి అని ప్లాన్లు వేసుకుంటూ ఉండండి, వాటిని ప్రాక్టికల్‌లోకి తీసుకురండి. పాండవులు మరియు శక్తులు ఇద్దరూ కలిసి ఇక ముందు ఏమి చెయ్యాలి, ఏమి చెయ్యాలి అని ఆలోచించండి. ఒకటి పూర్తవగానే మరొకటి చేయండి అప్పుడు ఈ స్థానం ఎంతో ఉపయోగపడుతుంది.

15-03-10 ఓం శాంతి "అవ్యక్త బాప్‌దాదా" మధువనం

# "పరమాత్మ ప్రేమకు పాత్రులైన ఆత్మల్లారా, దుఃఖంతో ఉన్నవారికి సుఖం యొక్క అంచలిని ఇవ్వండి, వ్యర్థాన్ని సమాప్తం చేసి సమర్థవంతులుగా అవ్వండి మరియు సమయాన్ని సమీపంగా తీసుకురండి"

ఈ రోజు బాప్‌దాదా తమ నలువైపుల ఉన్న పరమాత్మ ప్రియులైన పిల్లలను చూస్తున్నారు. ఇటువంటి పరమాత్మ ప్రియులు కోట్లలో కొద్ది మంది పిల్లలే ఉన్నారు ఎందుకంటే ఈ సమయంలోనే పరమాత్మ ప్రేమను అనుభవం చేసుకోగలరు. కల్పం మొత్తంలో ఆత్మల ప్రేమ, మహాత్మల, ధర్మాత్మల ప్రేమను అనుభవం చేసారు కానీ పరమాత్మ ప్రేమ కేవలం ఇప్పుడు సంగమయుగంలో మాత్రమే ఉంటుంది. ఈ ప్రేమను పిల్లలైన మీ అందరూ అనుభవం చేస్తున్నారు. పరమాత్మ ఎక్కడ ఉంటారు అని మిమ్మల్ని అడిగితే మీరు ఏమని జవాబిస్తారు? నాతో ఉన్నారు. నాతోటే ఉంటారు. నా హృదయంలోనే ఉన్నారు. ఇలా అనుభవం చేస్తున్నారు కదా! మీకే తెలుసు మరియు మీకే ఈ ప్రేమ యొక్క అనుభవం ఉంది. మా హృదయంలో బాబా ఉంటారు మరియు బాబా హృదయంలో మేము ఉంటాము. ఈ పరమాత్మ ప్రేమ యొక్క నషాను అనుభవం చేసే భాగ్యం మాకే లభించింది అని మీకు తెలుసు. ఎవరితో అయినా ప్రేమ ఏర్పడితే అందుకు గుర్తు ఏమిటి? అందుకు గుర్తు వారిపై బలిహారమవ్వడము. మరి పరమపిత పరమాత్మ పిల్లలైన మీ నుండి ఏమి ఆశిస్తున్నారు అన్నది మీ అందరికీ తెలుసు కదా? పిల్లలు ప్రతి ఒక్కరి పట్ల బాబాకున్న ఆశ ఏమిటంటే నా పిల్లలందరూ తండ్రి సమానంగా కావాలి అని. తండ్రివలె పిల్లల స్థితి కూడా శ్రేష్ఠంగా అవ్వాలి. అది ఎటువంటి శ్రేష్ఠ స్థితి? సంపూర్ణ పవిత్రత స్థితి. ఎంతటి పవిత్రత అంటే స్వప్నంలో కూడా అపవిత్రత రాకూడదు. ఇటువంటి సంపూర్ణ పవిత్రత స్థితిని తయారు చేసుకుంటున్నారా? ఆ సంపూర్ణ పవిత్రతలో అపవిత్రత యొక్క నామరూపాలు కూడా ఉండకూడదు.

వర్తమాన సమయము సమీపంగా వస్తున్న కారణంగా బాప్‌దాదా ఇచ్చే సూచన ఏమిటంటే సమయ సమీపత అనుసారంగా వ్యర్థ సంకల్పం కూడా అపవిత్రతకు గుర్తే. రోజంతటిలో ఇది కూడా పరిశీలించుకోండి - ఏ విధమైన వ్యర్థ సంకల్పము, అభిమానము లేక అవమానము తమ వైపుకు ఆకర్షించడం లేదు కదా! ఎందుకంటే నడుస్తూ నడుస్తూ ఒకవేళ బాబా ఇచ్చిన విశేషతలను తమ విశేషతలుగా భావించి అభిమానంలోకి వచ్చినట్లయితే ఇది కూడా వ్యర్థ సంకల్పమే అవుతుంది. నేను అన్న అశుభ సంకల్పము - నేనేమీ తక్కువ కాదు, నాకూ అన్నీ తెలుసు, నా ఈ సంకల్పమే యథార్థమైనది, ఉన్నతమైనది - ఈ నాది అన్న అభిమానము కూడా సూక్ష్మ అపవిత్రత యొక్క అంశమే. ఏ విధమైన అపవిత్రత యొక్క వ్యర్థ సంకల్పాల అంశమేమైనా ఉండిపోయిందా అని స్వయాన్ని పరిశీలించుకోండి. ఎందుకంటే ఇప్పుడు పవిత్ర ప్రపంచ స్థాపనా సమయాన్ని సమీపంగా తీసుకురావడానికి పరమాత్మ ప్రియులైన మీరు నిమిత్తులు. మరి నిమిత్త ఆత్మల వైబ్రేషన్లు నలువైపుల వ్యాపిస్తాయి. కావున, ఏ విధమైన వ్యర్థ సంకల్పము తన వైపు ఆకర్షించట్లేదు కదా అని పరిశీలించుకోండి. ఎందుకంటే ఇప్పుడు పవిత్ర ప్రపంచము, పవిత్ర రాజ్యము సమీపిస్తున్నాయి. దుఃఖము మరియు అశాంతికి కారణము అపవిత్రత. మరి అపవిత్ర ఆత్మలకు మరియు భక్త ఆత్మలకు ఇప్పుడు డబుల్ సేవ చేయాలి. బాప్‌దాదా ఏమి చూసారంటే వాచ సేవ ఎంతో బాగా చేస్తున్నారు, మీపై ఉన్న ఫిర్యాదును కూడా తీసేసుకుంటున్నారు. కానీ ఆత్మకు ఎక్స్‌ట్రా సకాశ్ కావాలి. మనసా సేవ ద్వారా సకాశ్‌ను ఇవ్వాలి, ధైర్యమును ఇవ్వాలి, ఉల్లాస - ఉత్సాహాలను ఇవ్వాలి. కావున ఇప్పుడు డబుల్ సేవ యొక్క ఆవశ్యకత ఉంది. ఇందుకోసం బాప్‌దాదా ఏమంటారంటే పిల్లలు ప్రతి ఒక్కరూ స్వయాన్ని పూర్వజులుగా భావించాలి. మీరు ఈ కల్ప వృక్షానికి ఫౌండేషన్ - పూర్వజులు మరియు పూజ్య ఆత్మలు. బాప్‌దాదా అయితే దుఃఖి పిల్లల మొరను వింటూ ఉంటారు. పిల్లలైన మీకు వారి మొర వినిపించాలి. ఎంతగా సంపూర్ణ పవిత్ర ఆత్మగా అవుతారో, అవుతూ ఉన్నారు, అయ్యారు కూడా కానీ దానితోపాటు ఇప్పుడు మనసా సేవను పెంచాలి.

ఈ రోజు విశ్వంలో సుఖము, శాంతి, సంతోషము ఆత్మలలో తక్కువ అవుతున్నాయి. మరి పరమాత్మ ప్రేమకు పాత్రులైన మీరు ఇప్పుడు ప్రేమ, సంతుష్టత, సంతోషము యొక్క అంచలిని ఇవ్వాల్సిన అవసరము ఉంది. దుఃఖంతో ఉన్నవారికి సుఖం యొక్క అంచలిని ఇవ్వాలి. ఒకటి, మనసా సేవ ద్వారా సకాశ్‌ను ఇవ్వాలి. రెండవది, తమ ముఖము మరియు నడవడిక ద్వారా బాబాను ప్రత్యక్షం చెయ్యాలి. ఇప్పుడేదైతే సేవ చేస్తూ ఉన్నారో మరియు చేసారో అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. సేవలో నలువైపుల ఉల్లాస ఉత్సాహాలున్నాయి కానీ ఇప్పుడు ఒక్క సేవ మిగిలిపోయింది. ఇప్పటివరకు బ్రహ్మాకుమారీలు మనుష్యాత్మలను మంచిగా తయారు చేస్తారు, అశుద్ధ వ్యవహారం నుండి ముక్తి చేస్తారు అని అందరూ అంటున్నారు. యువకుల కోసం ప్రభుత్వం కోరుకునేదాన్ని మంచిగా చేస్తారు అని అంటారు. కానీ ఇప్పుడు, బాబా

వచ్చారు, పరమాత్మ వచ్చారు, పరమాత్ముని జ్ఞానాన్ని వీరు ఇస్తున్నారు, నా తండ్రి వారసత్వాన్ని ఇవ్వడానికి వచ్చారు – ఈ విధంగా ఇప్పుడు బాబా వైపుకు వారి దృష్టి వెళ్ళడం ద్వారా వారిని కూడా పరమాత్మ ప్రేమ, పరమాత్మ ఆకర్షణ ఆకర్షిస్తాయి. బాగుంది – బాగుంది అనైతే అంటున్నారు కానీ పరమాత్మ తండ్రి యొక్క ప్రత్యక్షత ఆకర్షించి మంచిగా చెయ్యాలి. ఇప్పుడు బాబాను గుర్తించడము, ఎవరినైతే గుర్తు చేస్తున్నామో వారి జ్ఞానము, వారి నుండి వారసత్వము లభిస్తున్నాయి అని వారికి అర్థం కావాలి. కావున ఇప్పుడు మీరు మనసా సేవ ద్వారా వారిని తండ్రికి సమీపంగా తీసుకురండి. తమ ముఖము మరియు నడవడిక ద్వారా మీ నయనాలలో తండ్రి ప్రత్యక్షం కావాలి. ఇప్పుడు ఇందుకోసం పరస్పరంలో ప్లాన్ చేసుకోండి.

బాప్‌దాదా ఏమి చూసారంటే బాప్‌దాదా ఇచ్చిన ప్లాన్‌ను సమయానుసారంగా పిల్లలు ఎంతో విధిపూర్వకంగా, ఉల్లాస – ఉత్సాహాలతో చేసారు, చేస్తూ ఉన్నారు, ఇందుకు బాప్‌దాదా పిల్లలందరికీ పదమా పదమ్‌రెట్లు అభినందనలు తెలుపుతున్నారు. ఇప్పుడు ఎడిషన్ ఏమి చెయ్యాలంటే, భగవంతుడు వారసత్వాన్ని ఇస్తున్నారు, ఇప్పుడు కాకపోతే మరెప్పుడు వారసత్వాన్ని తీసుకుంటాము! పిల్లల దుఃఖము, అశాంతి యొక్క వాతావరణం చూసి బాబాకు చాలా దయ కలుగుతుంది. ఇది అతిలోకి వెళ్ళనుంది అని బాబాకు మరియు మీకు కూడా తెలుసు. అతి కానిదే అంతమవ్వదు. ఇటువంటి సమయంలో ఆత్మలకు ఇది అనుభవం చేయించండి, కేవలం వినిపించడం కాదు, భగవంతుడు వారసత్వాన్ని ఇస్తున్నారు అని అనుభవం చేయించండి. బాబా ప్రత్యక్షత ఎప్పుడు, ఎలా అవుతుంది అని మీరు కూడా అడుగుతూ ఉంటారు కదా. మరి వారు బ్రహ్మాకుమారీల వరకు చేరుకున్నారు, కానీ బ్రహ్మాకుమారీలకు నేర్పించేది ఎవరు! బ్రహ్మాకుమారీలు, బ్రహ్మాకుమారులకు దాత ఎవరు! ఇప్పుడు సమయాన్ని సమీపంగా తీసుకురావాలి, సమాప్తి చెయ్యాలి. సమాప్తిని సమీపంగా తీసుకువచ్చేది ఎవరు? నేను నిమిత్తుడను అని పిల్లలు ప్రతి ఒక్కరూ భావిస్తున్నారు కదా. ఈ బాధ్యతను బాబా తమతోపాటు పిల్లలకు కూడా ఇచ్చారు. పిల్లలు తండ్రిని ప్రత్యక్షం చేస్తారు. చూడండి, మీరందరూ బాబాను తెలుసుకున్నప్పుడు ఏమి చేసారు? గుర్తించారు, తెలుసుకున్నారు, అప్పుడు పిల్లలుగా అయి వారసత్వానికి అధికారులుగా అయ్యారు. ఇప్పుడు వారసత్వాన్ని తీసుకునేవారి క్యూ మొదలవ్వాలి. మరి ఈ క్యూ ఎందుకు ఆగి ఉంది? ఎందుకంటే కొంతమంది పిల్లలు ఇప్పటికీ వ్యర్థ సంకల్పాల క్యూలోనే ఉన్నారు. ఎందుకు, ఏమిటి, ఎలా, ఇప్పుడు ఇందులోనే సమయాన్ని ఇస్తున్నారు కానీ వ్యర్థం సమాప్తం అవ్వలేదు. సమర్థవంతంగా అవ్వడంలో వ్యర్థము ఆటంకాన్ని వేస్తుంది.

మరి ఈరోజు బాప్‌దాదా వ్యర్థ సంకల్పాలను సమాప్తం చెయ్యడానికి నలువైపుల ఉన్న పిల్లలకు ధైర్యాన్ని ఇస్తున్నారు. ఇప్పటినుండి వ్యర్థాన్ని సమాప్తం చేసి సదా సమర్థవంతులుగా అయ్యి సమర్థులుగా తయారు చెయ్యండి. కేవలం సందేశాన్ని ఇవ్వకండి, సమర్థులుగా చెయ్యండి, సమర్థులుగా అవ్వండి. వ్యర్థం యొక్క సమాప్తి దివసాన్ని జరుపుకోండి. వీలవుతుందా? వ్యర్థ సంకల్పాలు స్వయానికి నష్టాన్ని తీసుకువస్తాయి, సమయము వ్యర్థంగా పోతుంది, ముఖముపై సదా సంతోషము, అదృష్టము యొక్క అనుభవం తగ్గుతుంది. అందుకే ఇప్పుడు సమాప్తి యొక్క సమయాన్ని సమీపంగా తీసుకురావాలి. ఎవరు తీసుకురావాలి? మీరే కదా! ఇప్పుడు సమాప్తి సమయాన్ని సమీపంగా తీసుకురావాలి, అందుకోసం వ్యర్థాన్ని సమాప్తం చెయ్యాలి, చెయ్యాలి కాదు, చెయ్యాల్సిందే, స్వప్నంలో కూడా రాకూడదు, సంకల్పం కాదు కదా స్వప్నంలో కూడా రాకూడదు, స్వయాన్ని ఇంతటి ధైర్యవంతులగా భావించేవారు చేతలెత్తండి. మనసు యొక్క చేతిని ఎత్తుతున్నారు కదా! స్థూల చేతిని ఎత్తడం చాలా సులువు కానీ మనసు యొక్క చేతిని ఎత్తుతున్నారు కదా? మనసు యొక్క చేతిని ఎత్తేవారు చేతులెత్తండి. అచ్ఛా. ఈనాటి వి.ఐ.పిలు లేవండి. ఇక్కడ కూర్చున్నారు కదా. అచ్ఛా. వి.ఐ.పిలు అనగా స్నేహిలు, సహయోగులు, జరుగుతున్న కర్తవ్యంపట్ల ప్రేమ కలిగినవారు, సోదరీలతో ప్రేమ, సోదరులతో ప్రేమ, వారిని వి.ఐ.పిలు అని అంటాము అనగా స్నేహులు సహయోగులు. ఇప్పుడు ఇంకెలా అవ్వాలి? వి.ఐ.పిలుగా ఉన్నారు, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇప్పుడు ఇంకెలా అవుతారు? ఒక చిన్న విషయము ఉంది, చెప్పమంటారా? చెప్పమంటారా? బాప్‌దాదా అంటున్నారు, స్నేహమైతే చాలా బాగుంది, స్మృతి కూడా చేస్తారు, బాబా అన్న మాట కూడా మనస్ఫూర్తిగా వస్తుంది. కేవలం ఒక్క విషయం ఎడిషన్ కావాలి. ఆ ఎడిషన్ ఏమిటి? సహజయోగి లిస్టులో కూడా రండి. ఒక అడుగైతే వేసారు కానీ ముందుకు వెళ్ళడానికి ఏమి చెయ్యడం జరుగుతుంది? ఒక అడుగు వేసాక ఇంకా ముందుకు వెళ్ళాలంటే రెండో అడుగును వెయ్యవలసి ఉంటుంది. స్నేహి పిల్లలు మరియు సహయోగి పిల్లల పట్ల బాప్‌దాదాకు ఉన్న ఆశ ఇదే. కావున సహజయోగులుగా కూడా అవ్వండి. సహజయోగులుగా అవ్వగలరా? అవ్వగలరు, ఏదీ కష్టం కాదు. దేనినీ వదలాల్సిన అవసరం లేదు. యోగ శక్తి మరింత సహాయాన్ని అందిస్తుంది. మీ కార్యంలో వృద్ధి అవుతుంది. బాప్‌దాదాకు స్నేహి సహయోగి పిల్లలు గుర్తుకు వస్తూ ఉంటారు. ఎందుకని? ఎందుకంటే మీరు ఉదాహరణగా ఉన్నారు. ఒక విషయంలో అందరూ కంగారు పడుతూ ఉంటారు. ఇల్లు

వాకిలి వదలాల్సి ఉంటుందేమో అని అనుకుంటారు. కానీ మీరందరూ ఇళ్ళల్లో ఉంటూ స్నేహంగా, సహయోగమునిస్తూ నడుచుకుంటున్నారు. మిమ్మల్ని చూసి వారిలో ఉల్లాస ఉత్సాహాలు వస్తాయి. మీ సేవ జరిగిపోతుంది. అనేకుల అదృష్ట తాళాన్ని మీరు తెరువగలరు. ఇష్టమేనా? నచ్చితే చేతులెత్తండి. అచ్ఛా. ఇప్పుడు బాప్‌దాదా ఒక వరదానమును ఇస్తారు. మీరు ధైర్యాన్ని ఉంచారు, ధైర్యానికి ఫలితం చాలా మధురంగా ఉంటుంది. బాప్‌దాదా ఇచ్చే వరదానమేమిటంటే మీరందరూ రాబోయే క్రొత్త ప్రపంచంలో 21 జన్మలు సదా సంతోషంగా ఉంటారు. ప్రపంచం యొక్క అలజడులలోకి రారు. జీవితంలో కావలసినవి, తనువు మనసు ధనము అన్నీ లభిస్తాయి. తనువు ఆరోగ్యంగా, మనసు సంతోషంగా, ధనం అపారంగా లభిస్తాయి. ఇది మీకు 21 జన్మలవరకు గ్యారంటీ. బాప్‌దాదాకు సమ్మతమే, మీరు కేవలం ఒక్క విషయం చెయ్యండి. రోజూ ఆశ్రమానికి వెళ్ళలేకపోతే ఫోన్ అయినా చెయ్యండి. ఈ చెవి యొక్క ఫోన్ ఉంది కదా, అది చెయ్యండి. మీ కనెక్షన్‌లో ఉన్న టీచర్‌తో మీ సమయాన్ని ఫిక్స్ చేసుకోండి. రోజూ ఆ సమయానికి ఫోన్ చెయ్యండి. రోజూ చదివే మహావాక్యాలను మురళి అంటాము, అందులోని వరదానము మరియు ఆరంభంలో ఉండేవాటిని వినండి. ఎందుకని? బాప్‌దాదా ఎందుకు చెప్తున్నారు? ఒకవేళ చెయ్యాలనుకుంటే చేతులెత్తండి. అచ్ఛా, ఈనాటి ప్రపంచం అనుసారంగా పరిస్థితులు చాలా మారుతూ ఉన్నాయి. ప్రభుత్వ నియమాలు కూడా మారుతూ ఉంటాయి. మనుష్యుల వృత్తి కూడా మారుతూ ఉంటుంది. ప్రతి ఒక్కరి జీవితంలో పరిస్థితులైతే వస్తాయి, వ్యర్థమూ వస్తుంది. వ్యర్థాన్ని సమాప్తం చెయ్యడానికి సమర్థ సంకల్పాలు కావాలి. వేస్ట్‌ను సమాప్తం చెయ్యడానికి బెస్ట్ సంకల్పాలు కావాలి. అందుకే రోజూ వరదానాన్ని వినండి. వరదానమనేది శ్రేష్ఠ సంకల్పము. వ్యర్థం వచ్చినప్పుడు మనసుకు శ్రేష్ఠ సంకల్పము కావాలి. మనసు ఖాళీగా ఉండలేదు. మనసుక ఏదో ఒక సంకల్పం కావాలి. మరి వ్యర్థాన్ని, వేస్ట్‌ను బెస్ట్‌లోకి మార్చడానికి, ఈ వరదానము మరియు స్లోగన్ మొదలైనవి మనసును మార్చడానికి కావాలి. ఇది చెయ్యగలరా? చెయ్యగలరా? కొందరు చేస్తుండవచ్చు. ఎందుకంటే అనుభవీలుగా అయ్యి ఇతరులనూ అనుభవీలుగా చెయ్యగలిగే సేవను మీరు చెయ్యగలరు. ఇప్పుడు సమయం చాలా వేగంగా వెళ్తుంది. మరి ఈ ఫాస్ట్ సమయంలో మీ సేవ కూడా ఫాస్ట్‌గా ఉంటుంది. మీ అందరూ వచ్చినందుకు బాప్‌దాదాకు సంతోషంగా ఉంది, పిల్లలను చూసాము కదా, అప్పుడప్పుడూ వచ్చేవారే అయినా కానీ పిల్లలే కదా. మరి పిల్లలనైతే తండ్రి చూస్తారు. అందుకే మీరు అమృతవేళ లేచినప్పుడు మంచంపై పడుకుని కూడా కళ్ళు తెరవగానే ముందుగా శివబాబాకు గుడ్ మార్నింగ్ చెప్పండి. ఇది చెయ్యగలరా? అందుకే అంటారు, మంచిని చూస్తే రోజంతా మంచే జరుగుతుంది అని. ఏదైనా చెడు జరిగితే ఏమంటారు? ఈ రోజు ఎవరి ముఖం చూసానో రోజంతా పాడైపోయింది అని అంటారు. మరి అతి మంచివారు ఎవరు? శివబాబా. శివబాబాపై ప్రేమ ఉంది కదా. కనుక కళ్ళు తెరవగానే శివబాబా, గుడ్ మార్నింగ్ అని అనండి. అలాగే కళ్ళు మూసుకునేటప్పుడు, అంటే పడుకునేటప్పుడు శివబాబా గుడ్ నైట్. ఇది సహజమే కదా. అప్పుడు మీకు రోజంతా మంచే జరుగుతుంది. ఎందుకంటే శుభ సంకల్పమైన వరదానాన్ని కూడా తీసేసుకున్నారు కదా. మరి ఇప్పుడు ఇలా చెయ్యండి. మీరంటే బాబాకు ప్రేమ ఉంది కదా. ఇలా చెయ్యడం ద్వారా మీరింకా ముందుకు వెళ్ళగలరు. మీ జీవితంలో సంతోషాన్ని అనుభవం చేస్తారు. ఎప్పుడూ దుఃఖపు అల రాదు. మరి ఒప్పుకున్నట్లేనా, అలాగే సహజయోగులుగా అవ్వండి, చాలు. నేను ఆత్మను, శివబాబా సంతానమును, చాలు, ఇదే సహజయోగము. నడుస్తూ తిరుగుతూ నేను ఆత్మను, శివబాబా సంతానమును అని గుర్తుంచుకోండి. ఇదైతే గుర్తు పెట్టుకోగలరు కదా. చాలా మంచిది. ఇది వీరితో చేసిన ఆత్మిక సంభాషణ.

ఇప్పుడు మీరందరూ వారసులున్నారు, వారసులుగా అయ్యేవారూ ఉన్నారు. ఎవరైతే స్వయాన్ని బాప్‌దాదాకు పక్కా వారసులుగా భావిస్తున్నారో వారు చేతులెత్తండి. వారసులేనా? వి.ఐ.పిలు కూడా అందరూ చేతులెత్తుతున్నారు. చప్పట్లు కొట్టండి. అచ్ఛా. ఇప్పుడు వారస క్వాలిటీవారు ఈరోజు ఒక సంకల్పాన్ని దృఢంగా చేసుకోండి. బాప్‌దాదాతో ఏమని సంకల్పం చేస్తారంటే, ఇప్పటి నుండి, ఎప్పటి నుండో కాదు, ఇప్పటి నుండి వ్యర్థ సంకల్పాలను సమాప్తం చేసే తీరుతాము. ఒప్పుకున్నట్లేనా? అయితే చేతులెత్తండి. అచ్ఛా. మేము పక్కా సంకల్పం చేస్తున్నాము అనేవారు, మనసు ద్వారా. చేతులెత్తకండి. మనసు యొక్క చేతులెత్తేవారు చేతులెత్తండి. అచ్ఛా, అందరూ ఉన్నారు. వెనుకవారు చేతులెత్తుతున్నారా? పక్కా అనేవారు రెండు చేతులెత్తండి. వ్యర్థాన్ని సమాప్తం చెయ్యడము అంటే సమర్థవంతులుగా అవ్వడము. సదా సమర్థత, మరియు రెండవ కార్యము ఏమిటి? దుఃఖము మరియు అశాంతి యొక్క సమాప్తి రోజును సమీపంగా తీసుకురావడము. రెండు కార్యాలు. ఒకటి, సదా సమర్థవంతులుగా అవ్వడము మరియు రెండు, సమయాన్ని సమీపంగా తీసుకురావడము. సరేనా. రెండు కార్యాలకూ సమ్మతమేనా? తల ఊపండి. ఎందుకంటే బాప్‌దాదా వద్దకు మొరలు, దుఃఖపు ఆక్రందనలు చాలా వినిపిస్తూ ఉంటాయి. మీకెందుకు వినిపించవో అర్థం కాదు. బాప్‌దాదా ఇలా విన్నప్పుడు, పిల్లలైన మీరు స్వయాన్ని వారసులుగా

భావిస్తున్నారు, వారసత్వాన్ని తీసుకునేవారు. మరి వారసత్వాన్ని తీసుకునేవారికి ఇతరులకు వారసత్వాన్ని ఇప్పించే విషయంలో దయ కలగాలి కదా. దయ ఎందుకు కలగడం లేదు? వైరాగ్యము, అనంతమైన వైరాగ్యము మరియు దయ రావాలి. చిన్న చిన్న విషయాలలో ఎందుకు, ఏమిటి అన్న క్యూలో సమయాన్ని గడపద్దు. బాప్‌దాదాకు గారాబాల, పదమా పదమ్ వరదానాలతో నిండిన వరదానీ పిల్లలారా! ఇప్పుడు సంకల్పాన్ని దృఢంగా చేసుకోండి. దృఢత్వము అనే తాళంచెవిని ఉపయోగించండి. కర్మయోగులుగా అవ్వండి. కర్మయోగి జీవితం కలిగినవారిగా అవ్వండి. జీవితము అన్నది సదాకాలం ఉండేది, అప్పుడప్పుడూ ఉండేది కాదు. కావున ఇప్పుడు మీ కృపామయ, దయామయ, దుఃఖహర్త సుఖదాత స్వరూపాన్ని ఇమర్జ్ చేసుకోండి. అకస్మాత్తు యొక్క సమయం గురించి బాప్‌దాదా ఎంతో కాలంగా చెప్తూ ఉన్నారు. కావున అకస్మాత్తుగా జరిగేకన్నా ముందే భక్తుల మొరలను పూర్తి చెయ్యండి. దుఃఖంతో ఉన్నవారి దుఃఖాలను వినండి. ఇప్పుడు చిన్నవారు, పెద్దవారు అందరూ స్వయాన్ని విశ్వ పరివర్తకులుగా, విశ్వంలోని దుఃఖాన్ని పరివర్తన చేసి సుఖ ప్రపంచాన్ని తీసుకువచ్చేందుకు బాధ్యులుగా భావించండి.

బాప్‌దాదా ఇలా రావడము వెళ్ళడము కూడా ఎప్పటి వరకు? అందుకే అన్నీ అకస్మాత్తుగా జరుగనున్నాయి. ఇప్పుడు వారస క్వాలిటీ, వారసత్వాన్ని ఇప్పించడము, దయా హృదయులుగా అయ్యే పాత్రను వహించండి. ఎప్పటివరకు జరుగుతుంది అని అనుకోకండి. అకస్మాత్తుగా జరుగుతాయి. అందుకే వ్యర్థాన్ని సమాప్తం చెయ్యాల్సిందే. అవ్వాల్సిందే, చెయ్యాల్సిందే. బాప్‌దాదా రిజల్టును చూసారు, అందరి కర్మల గతిని పరిశీలించారు. పురుషార్థ గతిని పరిశీలించారు. ఖజానాలను, జమ ఖాతాను పరిశీలించారు. మరి రిజల్టులో ఏమి చూసారు? జమ చేసుకోవడానికి చాలా మంచిగా పురుషార్థాన్ని చేస్తారు, కానీ జమ చేసుకునేందులో శాతం భిన్నంగా ఉంది. ఇంత మేము జమ చేసుకున్నాము అని మీరు అనుకుంటారు, జమ అయితే అవుతుంది కానీ శాతం, తక్కువగా జమ అవుతుంది, సదా కోసం జమ అవ్వడం లేదు. ఎంతైతే చేస్తున్నారో అంతగా సదా కోసం జమ అవ్వడంలో తేడా ఉంది. అందుకే బాప్‌దాదా ఇప్పుడు ఒక్కొక్క విషయంపై దృఢ సంకల్పాన్ని చేయిస్తున్నారు. క్రోధంపై చేయించారు, కానీ మనసులో ఎవ్వరిపట్ల అలజడి రాకూడదు. ఎందుకు, ఏమిటి అని రాకూడదు. నోటితో అయితే కంట్రోల్ చేసుకున్నారు, కొందరు మంచిగా కంట్రోల్ చేసుకున్నారు కానీ మనసుతో కొంత జరుగుతూ ఉంటుంది. తొలగించుకునే ప్రయత్నం అయితే చేస్తున్నారు. అటెన్షన్ పెట్టినందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. దీనివల్ల నాకే నష్టముంది అని అర్థం చేసుకుంటున్నారు. అర్థమయిందా. అచ్చా.

**సేవ టర్న్ ఈస్టర్న్ జోన్, (బెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం) నేపాల్ మరియు తమిళనాడు వారిది :–** ముప్పావు హాలు వీరే ఉన్నారు. అచ్చా. సేవాధారి, కేవలం సేవాధారులు లేవండి, మిగతావారు కూర్చోండి. చాలామంది ఉన్నారు. బాగుంది. ఇప్పుడు విశేషమైనవారు ఈస్టర్న్‌వారు. ఈస్టర్న్‌లో కూడా చాలా భాగాలున్నాయి. ఈస్టర్న్‌జోన్ విశేషత అయితే ఉంది, అందులో కూడా విశేషమైనది కలకత్తా, అక్కడ జ్ఞాన సూర్యుడు ఉదయించారు. ఎక్కడైతే జ్ఞాన సూర్యుడు ఉదయించారో ఆ ధరిత్రి ఎంత మహనీయమైనది. బెంగాల్, బీహార్ కూడా తక్కువేమీ కాదు. ఎందుకంటే బాప్‌దాదా ఏమి చూసారంటే బీహార్‌లో సేవా సాధనాలు చాలా మంచిగా ఉన్నాయి. ఎందుకు మంచిగా ఉన్నాయి? ఎందుకంటే బీహార్ ప్రజలు మంచి ఆశలను పెట్టుకుంటారు. బీహార్‌లో ఈ మధ్య జరిగిన అలజడి సమయంలో అక్కడి సోదరసోదరీలు చేసిన కార్యము, వారి జీవితానికి ఏమి కావాలో ఆ ప్రాప్తిని ఇచ్చేందుకు మరియు జ్ఞానాన్ని వినిపించేందుకు, మనసు మరియు శరీరము రెండింటి పాలనను ఇచ్చారు. అందుకే బీహార్‌లో మంచి పేరు వ్యాప్తి అయ్యి ఉంది. ప్రేమతో వింటారు, ఈ సేవను మనస్ఫూర్తిగా చేసారు. ఇటువంటి డబుల్ సేవను, కేవలం వస్తువులనిచ్చే సేవయే కాక సెంటర్లను కూడా తెరిచారు, ఇటువంటి డబుల్ సేవను చేసే బీహార్ పిల్లలకు బాప్‌దాదా విశేషంగా అభినందనలు తెలుపుతున్నారు. నిజానికి మిగతా ప్రదేశాలలో కూడా చేస్తూ ఉంటారు, చేసారు కూడా. వారి పేరును తీసుకోము కానీ చేస్తూ ఉంటారు. విదేశాలలో కూడా చేసారు, ఇండియాలో కూడా చేసారు. కానీ బీహార్ విశేషత ఏమిటంటే అక్కడ అనేక ప్రదేశాలలో జ్ఞాన వర్షాన్ని చాలా బాగా కురిపించారు. ఎన్ని సెంటర్లు తెరిచారు? (ఒక సంవత్సరంలో 12 సెంటర్లను 12 జిల్లాలలో తెరవడం జరిగింది). గీతా పాఠశాలలు కూడా మొదలై ఉంటాయి. (వాటిని కూడా తెరవడం జరిగింది). బాగుంది. బాప్‌దాదాకు ఈ సేవ చాలా బాగా నచ్చుతుంది. ఇటువంటి పరిస్థితి ఉన్న ప్రతి చోట ఈ విధమైన డబుల్ సేవను చెయ్యాలి. సెంటర్‌ను తెరవడంలో మీరు నిమిత్తులుగా అవ్వవలసి ఉంటుంది ఎందుకంటే అక్కడి పరిస్థితులు పాడై ఉంటాయి కానీ కొద్ది సమయంలో మీకు మంచి సహయోగులుగా అవుతారు. బాప్‌దాదా ఏమి చూసారంటే ఇప్పుడు ఈ జోన్‌లో కూడా సేవ వ్యాపిస్తుంది. అది బెంగాల్, బీహార్, వారి తోటివారు కావచ్చు, నేపాల్, ఒరిస్సా, అస్సాం, తమిళనాడు కావచ్చు. వీరి తోటివారు చాలామంది ఉన్నారు ఎందుకంటే

జ్ఞాన సూర్యుడు ఉదయించారు కనుక సెంటర్లు కూడా ఎక్కువగా ఉన్నాయి మరియు తోటివారు కూడా చాలామంది ఉన్నారు. ఈరోజు వరకు ప్రతి ఏరియాకు, అది పెద్ద జోన్ కాకపోయినా, చిన్నదే అయినా కానీ చిన్నవారిలో సేవా ఉత్సాహము చాలా ఉంది. ఎంతో అభిరుచితో చేసారు, చేస్తూ ఉన్నారు కూడా. అందుకే ఏ జోన్ల పేరైతే ఇప్పుడు చెప్పడం జరిగిందో అక్కడంతా సేవ యొక్క ఊపు మంచిగా ఉంది. రిజల్టులో ఇంకేమి చూసామంటే రెగ్యులర్ స్టూడెంట్లుగా కూడా అయ్యారు. ప్రోగ్రాము చిన్నదైనా, పెద్దదైనా, మీడియా కూడా తోడుగా ఉంటుంది కానీ ఇప్పుడు బాబా ఏదైతే చెప్పారో సమయాన్ని సమీపంగా తీసుకురావాలి అని, అందుకోసం త్వరత్వరగా తయారీలు చెయ్యండి. అచ్ఛా. బెంగాల్, బీహార్ వైపు నుండి వచ్చిన వారందరికీ అభినందనలు తెలుపుతున్నారు. యజ్ఞసేవ అను పుణ్య కార్యాన్ని మంచిగా సంభాళిస్తున్నారు, సంఖ్య ఎక్కువగా ఉంది కానీ బాప్‌దాదా ఒక్క విషయాన్ని చూసారు. అందరికీ తక్కువ సంఖ్యలో రావడంకన్నా ఎక్కువ సంఖ్య ఉన్నప్పుడు రావడమే ఇష్టము. రోజురోజుకూ పెరుగుతూనే ఉంటుంది. అయినప్పటికీ కుంభ మేళాలో కన్నా కూడా శుద్ధమైన భోజనమే లభిస్తుంది కదా. ఉండటానికి టెంట్ అయితే లభించింది కదా. ఎవరైతే వస్తారో వారి ప్రేమను చూసి బాప్‌దాదా, ఎందుకంటే ప్రేమలో ఏదైనా చూడాల్సి వచ్చినా, చేయాల్సి వచ్చినా కానీ అది అంతగా తెలియదు, సంతోషంగా చేస్తారు. మరి బెంగాల్, బీహార్ జోన్‌వారు కుడా సేవా పాత్రను మంచిగా నిర్వహించారు. అచ్ఛా. ఇక్కడ కూర్చున్నవారిలో ఎవరికైనా పడుకునే వద్ద, తినేవద్ద ఏదైనా కష్టముంటే చేతులెత్తండి. తినడము, పడుకోవడం వద్ద కష్టంగా ఉన్నవారు చేతులెత్తండి. పెద్దగా చెయ్యి ఎత్తండి. అచ్ఛా.

**తమిళనాడు :-** ఈమధ్యలో తమిళనాడు కూడా ఉల్లాస ఉత్సాహాలలో ఉంది. శివుని మేళా ఏదైతే చేసారో, ఆ సేవను వివిధ స్థానాలలో కూడా చేస్తున్నారు. దాని వలన లాభం ఇతర దేశాలకు కూడా చేరుకుంటుంది, ఇది చాలా మంచిది ఎందుకంటే విశేషమైనదైతే శివబాబా పరిచయం కదా. అందులో శివబాబా పరిచయమే లభిస్తుంది. కావున ఈ సేవను ఇతర దేశాలలోకి వెళ్ళి చేస్తున్నారు. ఈ సేవా సమాచారం బాప్‌దాదాకు మంచిగా అనిపించింది. చేస్తూ ఉండండి. ఏ జోన్‌లో అయితే ఐకమత్యం ఉంటుందో, ఐకమత్యం స్వతహాగానే పుణ్య కర్మను చేయిస్తుంది, ఉల్లాస ఉత్సాహాలను పెంచుతుంది. బాప్‌దాదా ఏమి చూసారంటే అందరూ, పూర్తి జోన్ కలిసి ఏ హాల్‌నైతే తయారు చేసారో, అందరి సహయోగంతో, జోన్ సహయోగంతో హాల్ తయారయింది. జోన్‌లోని వారి మధ్య ఉన్న సహయోగము కూడా మంచిగా అనిపించింది. జోన్‌ను కలపడం ద్వారా ఒకరికొకరు సమీపంగా ఉండటంవలన ఒకరికొకరు సహయోగాన్ని ఇచ్చుకోవడం సహజమవుతుంది. ఇది కూడా సహయోగిగా అవ్వడమే, నా ఏరియా అని కాదు, అన్నీ నావే. ఎక్కడ అవసరముందో అక్కడ నాది. జోన్ పేర్లు వేరువేరుగా ఉండవచ్చు కానీ ఎక్కడ అవసరముందో, అవసరమున్న సమయంలో సహయోగాన్ని అందించడం మహా పుణ్యము. ఒకవేళ మీ పుణ్య ఖాతాను జమ చేసుకోవాలంటే సహయోగులుగా అవ్వండి మరియు సేవకు మరింత వెలుగు అందించండి. ఇది బాప్‌దాదాకు నచ్చింది. కావున ఈ సంగఠనను పెంచుతూ ఉండండి. పెంచుతూనే ఉంటారు కదా, చేతులెత్తండి. అచ్ఛా. మనమందరమూ ఒక్కటే, సేవ కారణంగా, కార్య వ్యవహారాల కారణంగా జోన్లు తయారు చెయ్యబడ్డాయి, నిజానికి అంతా ఒక్కటే. ఒక్కటిగా ఉంటాము. ఒక్కరికి చెందినవారము. ఒక్కరికే చెంది ఉంటాము. అచ్ఛా.

**నేపాల్ :-** నేపాల్ సేవా సమాచారాన్ని వింటూ ఉంటాము. అక్కడి వాయుమండలం అనుసారంగా యుక్తితో సేవను మంచిగా చేస్తున్నారు. బాప్‌దాదా నేపాల్ సేవను విని సంతోషిస్తున్నారు. ఏమి జరిగినా కానీ ఈ ఆధ్యాత్మిక సేవ తక్కువ అవ్వదు. పెరుగుతూనే ఉంటుంది కానీ తగ్గదు. సెంటర్లు పెరుగుతున్నాయి, అలజడిలో అచలంగా ఉన్నారు. అందుకే బాప్‌దాదాకు నేపాల్ సేవపై గర్వంగా ఉంటుంది. చాలా బాగుంది. వీరంతా నేపాల్‌వారు లేచారు. నేపాల్‌వారు పెద్దగా చేతులెత్తండి. ఇది మంచిగా చేసారు, ఇలా జోన్లవారీగా కలవడం ద్వారా వారూ తృప్తిగా వస్తున్నారు. మరియు సేవను కూడా చేస్తున్నారు. అందరికీ సాల్వేషన్ కూడా లభిస్తుంది. అచ్ఛా.

**డబుల్ విదేశీయులు :-** డబుల్ విదేశీయులకు బాప్‌దాదా డబుల్ పురుషార్థీలు అని టైటిల్‌ను ఇచ్చారు. మరి చెప్పండి, డబుల్ పురుషార్థీలే కదా, చేతులెత్తండి. డబుల్ విదేశీయులు కాదు డబుల్ పురుషార్థీలు. చాలా బాగుంది. విదేశీ సేవ బాబాను విశ్వ సేవాధారిగా ఋజువు చేసింది అని బాప్‌దాదా ఎప్పుడూ అంటారు. మొదట్లో కేవలం భారత సేవాధారిగానే ఉన్నారు కానీ ఇప్పుడు ప్రతి టర్నులో 90 దేశాల నుండి, 80 దేశాల నుండి డబుల్ విదేశీయులు వస్తున్నారు. ప్రతి సీజన్‌కు విదేశాలలో కూడా సేవ పెరగడం, ఎంతో ఉల్లాసంతో మిలనానికి రావడం బాప్‌దాదాకు సంతోషాన్ని కలిగిస్తుంది. ఎంత కష్టపడాల్సి వచ్చినాకానీ, బాప్‌దాదాకు తెలుసు, ఒకసారి కలిసి వెళ్ళాక మరో సంవత్సరం కోసం డబ్బాలో టికెట్టు కోసం కూడబెట్టేవారు, కానీ తప్పకుండా వచ్చేవారు. ఇప్పుడు తనువు, మనసు, ధనం అన్నింటిలో ముందుకు వెళ్తున్నారు. బాప్‌దాదా

ముందు కూడా వినిపించి ఉన్నారు, మధువనంకు వచ్చి రిఫ్రెష్ అవ్వడము, పర్సనల్ అటెన్షన్ పెట్టుకోవడము బాప్‌దాదాకు చాలా నచ్చింది. ఈసారి రిజల్టును కూడా బాప్‌దాదా విన్నారు. ఒకరికొకరు స్నేహి, సహయోగిగా అయి ఏదైనా సూచనను ఇవ్వాల్సి ఉన్నప్పుడు, పురుషార్థం తీవ్రతరం చేయడంలో లోపమున్నప్పుడు మనస్ఫూర్తిగా ఒకరికొకరు చెప్పుకోవడం బాప్‌దాదాకు నచ్చింది ఎందుకంటే ఎప్పటివరకైతే తమ లోపాన్ని తెలుసుకోరో, గుర్తించరో అప్పటివరకు పరివర్తన జరగదు. అందుకే బాప్‌దాదాకు పురుషార్థం యొక్క విధి మంచిగా అనిపించింది. కొద్ది కొద్ది మంది పరస్పరంలో మీటింగ్ చేసుకోవడం వలన దానిద్వారా అటెన్షన్ ఎక్కువ ఉంటుంది. మరి డబుల్ విదేశీయులు డబుల్ పురుషార్థీలు – ఇది బాప్‌దాదా మధువన సమాచారంలో ఎక్కువ చూసారు. మిగతా వారందరూ ఎవరైతే వచ్చారో ఇప్పుడు స్వయాన్ని నిర్విఘ్నంగా భావిస్తున్నారా? నిర్విఘ్నంగా భావిస్తున్నట్లయితే చేతులెత్తండి. నిర్విఘ్నము. అచ్ఛా. మెజారిటీ ఉన్నారు. కొందరు లేరు. మెజారిటీ ఉన్నారు. మరి బాప్‌దాదా ఈరోజు డబుల్ విదేశీయులకు డబుల్ వరదానాన్ని ఇస్తున్నారు – ఒకటి, సేవ చేసి సెంటరును వృద్ధి చేయండి. రెగ్యులర్ స్టూడెంట్లను పెంచుతూ ఉండండి. పెరుగుతారు. రెండవది, ఒకరికొకరు పురుషార్థం చేస్తూ చేయించే మీటింగ్ ఏదైతే పెట్టారో, ప్రతి సంవత్సరం చేస్తూ ఉన్నారు దానివలన లాభాన్ని కూడా ఎంతైతే తీసుకోవాలో అంతకంటే ఎక్కువగానే తీసుకుంటూ ఉండండి. పరస్పరంలో ఏదైతే తయారు చేసుకున్నారో ఆ విధి మంచిగా ఉంది. దీనిద్వారా మరింత వృద్ధి అవుతుంది, దీనిపై మరింత అటెన్షన్ పెట్టి మరింత పెంచితే పెరుగుతుంది. విన్నారా! బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మనసులో ఏమి గుర్తుకు వస్తుంది బాబాకు? వాహ్ పిల్లలు వాహ్! అచ్ఛా.

**మొదటిసారి వచ్చినవారితో :-** ఈ సీజన్‌లో మెజారిటీ సగం క్లాసు మొదటిసారి వచ్చినవారే ఉన్నారు. ఎందుకంటే రెగ్యులర్‌వారైతే బయట కూర్చుంటారు, క్లాస్‌లో అయితే క్రొత్తవారు కూర్చుంటారు. అచ్ఛా, అందరూ చూసారా, పరివారం ఎంతగా పెరిగిందో! బాప్‌దాదా వాహ్ పరివారం వాహ్! అని అంటున్నారు. ఇప్పుడు ఏ స్థానం తయారు చేసినాకానీ అది చిన్నగా అవ్వాల్సిందే. ప్లాన్ తయారు చెయ్యాలి కదా. ఇప్పుడు మీ అందరి అటెన్షన్ సందేశమునివ్వడంలో మంచిగా ఉంది. మరి ఇన్ని సేవలతో వృద్ధి అయితే జరుగుతుంది కదా. మొదటిసారి వచ్చినవారికి బాప్‌దాదా చాలా – చాలా పదమారెట్లు అభినందనలు తెలుపుతున్నారు. ఇప్పుడు నిర్విఘ్నంగా అయ్యి రాబోయే సమస్యలను స్వయం మరియు సహయోగంతో త్వరగా సమాప్తం చేసి ఎగురుతూ వెళ్ళండి. ఇప్పుడు నడిచే సమయం పూర్తి అయిపోయింది. మీరు ఎగిరే సమయంలో వచ్చారు. మరి ఎగిరే సమయంలో నడవకూడదు, ఎగరాలి. కావున ఎగురుతూ ఉండండి, ముందుకు వెళ్తూ ఉండండి – ఇది బాప్‌దాదా ఇచ్చే విశేష వరదానము మరియు ఎక్స్‌ట్రా సహాయము మొదటిసారి వచ్చినవారికి లభిస్తుంది. అచ్ఛా.

ఇప్పుడు నలువైపుల ఉన్న పరమాత్మ ప్రియులైన పిల్లలను, ఎవరైతే సదా తండ్రి ప్రేమలో ఎగురుతూ ఉన్నారో, తీవ్ర పురుషార్థీలను, సేవలో నిర్విఘ్నమైన సత్యమైన సేవాధారులను, నలువైపుల ఉన్న ఇటువంటి పిల్లలను బాప్‌దాదా చూస్తున్నారు, అంతేకాక దూరంగా ఉన్నవారిని కూడా చూస్తున్నారు. ఇక్కడ శాంతివనంలో కూడా అక్కడక్కడ స్క్రీన్‌పై చూసేవారు, వినేవారు, అందరికీ బాప్‌దాదా సదా కోసం సంతోషంగా ఉండండి, సంతోషాన్ని పంచండి అన్న వరదానాన్ని ఇస్తున్నారు. సంతోషకర ముఖము ఉండాలి. ఎవరు మీ ముఖము చూసినా ఆ ముఖము సంతోషించాలి. ఎలా ఉన్నాకానీ మీ సంతోషకర ముఖాన్ని చూసి వారు కూడా సంతోషంగా ఉండాలి. ఈ వరదానము నలువైపుల ఉన్న పిల్లలకు, సమ్ముఖంలో ఉన్న పిల్లలందరికీ వరదానము. ఎప్పుడూ ముఖము వాడిపోయి ఉండకూడదు. మీరే వాడిపోతే ఇక ప్రపంచ పరిస్థితి ఏమిటి! మీరు సదా సంతోషకర ముఖముతో, సంతోషం నిండిన నడవడికతో ఉండాలి మరియు ఉంచాలి. ఇటువంటి తీవ్ర పురుషార్థి పిల్లలందరికీ బాప్‌దాదా ప్రియస్మృతులు మరియు మధురాతి మధురమైన పిల్లలకు నమస్తే.

**నిర్మలశాంత దాదీతో :-** వీరు బాగున్నారు. ఎటువంటి లెక్కాచారాన్ని అయినా సమాప్తం చేసుకోవడంలో సాక్షి, అతీతంగా మరియు ప్రియంగా అవ్వడంలో మంచి ఉదాహరణగా ఉన్నారు.

**"ప్రతి గంట మనసుతో వ్యాయామము చేసి దానిని శక్తిశాలిగా చేసుకోండి, బాబాయే మీ ప్రపంచమైనప్పుడు సంస్కారాలు కూడా బాబావలె చేసుకోండి."**

ఈ రోజు బాప్‌దాదా పిల్లలందరినీ ఒకే దేశస్థులుగా, ఒరిజినల్ దేశము ఏదైతే ఉందో, ఆ ఒక్క దేశము ఎంత ప్రియమైనదో మీ అందరికీ తెలుసు కదా! బాప్‌దాదా కూడా ఆ దేశం నుండే ఇక్కడకు పిల్లలను కలుసుకోవడానికి వచ్చారు. పిల్లలకు తండ్రిని కలుసుకున్నామన్న సంతోషము, అలాగే బాబాకు కూడా పిల్లలను కలుసుకున్నానన్న సంతోషము ఉంది. ఈ రోజు బాప్‌దాదా పిల్లలందరి స్వరూపాలను, విశేషంగా 5 స్వరూపాలను చూస్తున్నారు. అందుకే పంచముఖి బ్రహ్మ యొక్క గాయనము కూడా ఉంది. మరి మీ 5 రూపాలు మీకు తెలుసు కదా! మొదటిది, మీ జ్యోతి స్వరూపము. ఆ రూపము మీ ఎదుటకు వచ్చేసిందా! మెరుస్తూ ఉన్నటువంటి ఎంతటి ప్రియమైన రూపమది. రెండవది, దేవత రూపము, ఆ రూపము కూడా ఎంత ప్రియమైనది మరియు అతీతమైనది. మూడవ రూపము, మధ్యమములో పూజ్యనీయ రూపము. నాల్గవది, బ్రాహ్మణ రూప సంగమవాసి, అది కూడా ఎంత గొప్పది. ఐదవది, ఫరిశ్తా రూపము. ఈ 5 రూపాలు ఎంత ప్రియమైనవి. బాప్‌దాదా ఈ రోజు మనసు యొక్క వ్యాయామాన్ని నేర్పిస్తారు ఎందుకంటే మనసు అప్పుడప్పుడు పిల్లలను తన వైపుకు తీసుకువెళ్తుంది. కావున ఈ రోజు బాప్‌దాదా మనసును ఏకరసంగా చేసుకునేందుకు ఎక్సర్‌సైజును నేర్పిస్తున్నారు. రోజంతటిలో ఈ 5 రూపాల వ్యాయామాన్ని చేయండి మరియు అనుభవం చేయండి. ఏ రూపాన్ని తలుచుకుంటారో ఆ రూపమును మనసులో అనుభవం చేసుకోండి. జ్యోతిర్బిందువు అనగానే మెరుస్తూ ఉన్న ఆ రూపము మీ ఎదుటకు వచ్చింది కదా, అలాగే 5 రూపాలను ఎదుటకు తీసుకురండి మరియు వాటిని అనుభవం చేయండి. ప్రతి గంటలో 5 సెకండులు ఈ డ్రిల్‌ను చేయండి. ఒకవేళ సెకండు కాకపోతే 5 నిమిషాలు చేయండి. ప్రతి రూపాన్ని మీ ఎదుటకు తీసుకురండి, అనుభవం చేయండి. మనసును ఈ ఆత్మిక వ్యాయామంలో బిజీ చేసినట్లయితే మనసు వ్యాయామంతో చక్కగా ఉంటుంది. ఎలా అయితే శారీరిక వ్యాయామాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయో అలాగే ఈ వ్యాయామము మనసును శక్తిశాలిగా ఉంచుతుంది. ఒక్క సెకండు కోసమైనా మనసులో ఆ రూపాన్ని తీసుకురండి. ఇది సహజమే కదా లేక కష్టమా? కష్టమనిపించదు ఎందుకంటే ఈ వ్యాయామాన్ని మీరు అనేకసార్లు చేసి ఉన్నారు. ప్రతి కల్పము చేసారు. మీ స్వరూపమునే మీ ఎదుటకు తీసుకురావడము కష్టంగా అనిపించదు. ఒక్కొక్క రూపము ఎదుటకు వస్తూ ఉంటే దాని విశేషత కూడా అనుభవం అవుతూ ఉంటుంది. ఒక్కొక్కసారి పిల్లలు ఏమంటారంటే, మేము ఈ రూపాలనే అనుభవం చేసుకోవాలని అనుకుంటాము కానీ మనసు మరో వైపుకు వెళ్ళిపోతూ ఉంటుంది అని. ఎంత సమయము మనసును ఎక్కడ ఉంచాలనుకుంటారో అంత సమయము మనసు అలా ఉండటానికి బదులుగా వ్యర్థము, అయథార్థ సంకల్పాలు కూడా వస్తూ ఉంటాయి. ఒక్కోసారి మనసులో నిర్లక్ష్యపు సంకల్పాలు కూడా వస్తూ ఉంటాయి. కావున బాప్‌దాదా ప్రతి గంట 5 సెకండులు లేక 5 నిమిషాలు ఈ వ్యాయామముతో అనుభవం చేయించాలనుకుంటున్నారు. 5 నిమిషాలు మనసును ఈ వైపుకు నడిపించండి. నడవడం మంచిదే కదా! తర్వాత మీ పనిలో మునిగిపోండి ఎందుకంటే పనులైతే చేయాలి కదా! కార్యములు చేయకుండా ఉండటమైతే వీలు కాదు. యజ్ఞ సేవ, విశ్వ సేవ అయితే అందరూ చేస్తూనే ఉన్నారు, చేయాల్సిందే. ఈ 5 నిమిషాల డ్రిల్ చేసిన తర్వాత మీరు మీ కార్యంలో మునిగిపోండి. 5 సెకండులు లేక 5 నిమిషాలు కూడా సమయము లభించని వారు ఎవరైనా ఉన్నారా? ఒకవేళ అలాంటివారు ఉన్నట్లయితే చేతులెత్తండి. ఎవ్వరూ లేరు. ఎవరైనా ఉన్నారా? కావున పదే పదే ఈ వ్యాయామాన్ని చేయండి అప్పుడు కార్యం చేస్తూ కూడా ఇదే నషాలో ఉండగలరు. ఎందుకంటే బాబా మహామంత్రము – మన్మనాభవ. మనసు యొక్క అనుభవంతో మాయాజీతులుగా అవ్వడానికి మనసు యంత్రమవుతుంది. ఎందుకంటే సమయము ముందుకు గడుస్తున్నకొద్దీ దాని అనుసారంగా ఒక్క సెకండులో స్టాప్ చెయ్యవలసి ఉంటుంది. ఈ వ్యాయామము చేయడం వలన మన్మనాభవ అయ్యేందుకు సహాయం లభిస్తుంది. భాషణ ఇచ్చేటప్పుడుకానీ, ఎవరికైనా సందేశం ఇచ్చేటప్పుడుకానీ ఏమని అంటారు – మేము విశ్వాన్ని పరివర్తన చేసేవారము అని అంటారు కదా. మరి విశ్వాన్ని పరివర్తన చేయాలంటే ముందుగా మీ మనసును ఎంతగా శక్తిశాలిగా చేసుకోవాలంటే ఏ సమయంలో ఏ సంకల్పము చేయాలనుకుంటే ఆ సంకల్పమునే మనసు చేయాలి. సెకండులో ఆర్డర్ చేయండి. ఎలా అయితే ఈ శరీరానికి, కర్మేంద్రియాలకు ఆర్డర్ ఇస్తారు కదా, క్రిందకపెట్టు, పైకి పెట్టు అని అంటారు కదా. అలాగే మనసు వ్యర్థము మరియు అయథార్థము నుండి రక్షింపబడాలి. మనసుకు మీరు యజమానులు. నా మనసు అని అంటారు కదా! మరి నా మనసు నా ఆర్డర్‌లో ఉండాలి అందుకు ఈ మనసు యొక్క వ్యాయామమును చెప్పడం జరిగింది.

బాప్‌దాదా ఏమి చూసారంటే పిల్లలు ప్రతి ఒక్కరూ మేము మనసును జయించి జగత్‌జీతులుగా అవ్వాలని ఆశిస్తున్నారు. అందుకే రాబోవు సమయంకన్నా ముందుగానే మీ మనసును ఎక్కడ కావాలంటే అక్కడ స్థితి చేసుకునే అభ్యాసము ఉండాలి.

మరి బాప్‌దాదా ఏమి ఆశిస్తున్నారంటే పిల్లలందరూ ఎంతగా శక్తిశాలిగా అవ్వాలంటే ఏ సంకల్పము చేస్తారో అదే ఆర్డరులో మనసు, బుద్ధి, సంస్కారాలు ఉండాలి. ఎవరికైతే ఈ అభ్యాసము ఉంటుందో వారు జగత్‌జీతులుగా తప్పకుండా అవుతారు. బాప్‌దాదాపై, పరివారంపై అందరికీ ప్రేమ ఉంది. ఎంతగా పిల్లలకు బాబాపై ప్రేమ ఉందో అంతకంటే ఎక్కువ ప్రేమ బాబాకు పిల్లలపై ఉంది. పిల్లలు ఎంతో చతురతను చూపారు, నా బాబా, నా బాబా అంటూ నావారిగా చేసేసుకున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ నిశ్చయంతో "నా బాబా" అని అంటారు. బాబా కూడా నా పిల్లలు అని అంటారు. "నా" అన్న ఈ పదము ఎంతో అద్భుతము చేసింది. నా బాబా, ప్రియమైన బాబా అని అంటూ ఉంటే పిల్లల మనసులలో ఎంతో ఉమంగ ఉత్సాహాలు వస్తాయి. బాబా కూడా పదే పదే నా పిల్లలు అని అంటారు. మాయ యొక్క ఎటువంటి దాడి జరిగినా కానీ, ఎందుకంటే మాయను అర్ధకల్పం మీ దానిగా చేసేసుకున్నారు కదా! కావున మాయకు కూడా మీపై ఎంతో ప్రేమ ఉంది! కనుక అది పదే పదే మీ వద్దకు రావడానికి ప్రయత్నిస్తూ ఉంటుంది. కానీ మనస్ఫూర్తిగా నా బాబా అన్నప్పుడు బాబా నుండి సహయోగము లభిస్తుంది. మనస్ఫూర్తిగా ఒక్కసారి నా బాబా అని అన్నప్పుడు వేయి సార్లు శక్తిశాలి సహయోగాన్ని అందించడానికి బాబా బంధింపబడి ఉన్నారు. అనుభవం ఉంది కదా! కేవలం సమయానికి ఈ అనుభవాన్ని ప్రాక్టికల్‌లోకి తీసుకురండి.

బాప్‌దాదా పిల్లల ఒక్క విషయాన్ని చూసి మనసులో నవ్వుకుంటారు. ఏ విషయమో తెలుసా? బాబాయే మా ప్రపంచము అని అందరూ అంటారు, అందరూ అంటారు కదా! బాబాయే మా ప్రపంచము అని అనేవారు చేతులెత్తండి. అచ్ఛా, బాబాయే మీ ప్రపంచము. మరే ఇతర ప్రపంచము లేదు కదా! వేరే ప్రపంచము లేదు కానీ మరొకటి ఉంది, అది ఏమిటి? సంస్కారము. బాబాయే నా ప్రపంచము, మరో ప్రపంచమే లేదు. ప్రపంచము లేనప్పుడు సంస్కారము ఎలా వస్తుంది? ఈ మధ్య బాప్‌దాదా సమయానుసారంగా సంస్కారము అన్న పదాన్ని తొలగించాలనుకుంటున్నారు. తొలగించడం వీలవుతుందా? వీలవుతుందా? సంస్కారము విఘ్న రూపమవ్వదు అన్న దృఢ సంకల్పమును చెయ్యగలరు, దృఢ పురుషార్థము ద్వారా ఈరోజు కూడా సమాప్తం చేయవచ్చు. చేద్దాములే, ఆలోచిద్దాములే, చూద్దాములే... ఇది వద్దు. చేయాల్సిందే. సంస్కారము పని రావడము, మీ పని సమాప్తము చేయాల్సిందే. ధైర్యముందా? ధైర్యముందా? ముందు కూడా చేతులెత్తారు కానీ చేసిన సంకల్పం జరుగుతుందా అని పరిశీలించుకోండి. లక్ష్యమును ఇవ్వడము బాబా కార్యము , పిల్లల కార్యము బాబా చెప్పినదాన్ని చేయాల్సిందే. దీనికి కూడా ఒక డేట్‌ను ఫిక్స్ చేయండి, ఎలా అయితే భక్తులు డేట్‌ను ఫిక్స్ చేసారు కదా, ఈ తారీఖున శివరాత్రి చేయాలి అని, అలాగే మీరు కూడా దీనికి డేట్‌ను ఫిక్స్ చేయండి. అందరిదీ ఒకే డేట్ కాకపోయినా కానీ ప్రతి ఒక్కరూ తమ కోసం ఒక డేట్‌ను ఫిక్స్ చేసుకోగలరు కదా. చేసుకోగలరు కదా! చేయగలము అని అనుకుంటే చేతులెత్తండి. మరి చేసారా! చేయగలము అని అన్నప్పుడు చేసారా? డబుల్ విదేశీయులు ఫిక్స్ చేసారా? అచ్ఛా, ముందు కూర్చున్నవారు, ఏమి ఫిక్స్ చేసారు? ఏ డేట్ అయితే ఫిక్స్ చేసుకున్నారో దానిని బాప్‌దాదాకు వ్రాసి ఇవ్వండి. బాప్‌దాదా కూడా పిల్లలు పేపరులో పాస్ అయ్యేందుకు ధైర్యాన్ని ఇస్తారు కదా. ఆ తర్వాత వాహ్ పిల్లలు వాహ్ అని పాట పాడుతారు. సెరిమనీ జరుపుతాము, ఎవరైతే సంకల్పము చేసి దాని అనుసారంగానే ప్రాక్టికల్‌గా చేస్తారో వారికి సెరిమనీ జరుపుతాము ఎందుకంటే తేడా అయితే కనిపిస్తూ ఉంటుంది కదా! ఏ డేట్ అయితే ఫిక్స్ చేసుకుంటారో అందులో ముందుకు వెళ్ళడానికి సమీపంగా వస్తూ ఉంటారు కదా! తేడా కనిపించడం మొదలవుతుంది. కావున ఎవరైతే డేట్ అనుసారంగా సంపన్నమవుతారో వారికి బాప్‌దాదా సెరిమనీ జరుపుతారు. లోపల ఏదైతే చేస్తారో దానిని చూసేవారు కూడా పరిశీలిస్తారు ఎందుకంటే సంపర్కంలోకైతే వస్తారు కదా! ఎవరో ఒకరి ద్వారా సంస్కారాలు బయటకు వస్తాయి కదా. ఎందుకంటే బాప్‌దాదా ఏమి చూసారంటే పిల్లలు ప్రతి ఒక్కరికీ నేను మాస్టర్ సర్వశక్తిమంతుడను అన్న శుద్ధ నషా ఉంది. మాస్టర్ కదా? సర్వశక్తిమంతుడు ఉన్నప్పుడు సంకల్పాన్ని పూర్తి చేయగలగడం కూడా శక్తియే కదా. అచ్ఛా. ఈరోజు మొదటిసారిగా వచ్చినవారు లేవండి. చూడండి, ఎంతమంది వచ్చారు! బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. మధువనానికి వచ్చినందుకు అభినందనలు, అభినందనలు, అభినందనలు. టూ లేట్ బోర్డు పెట్టకముందే వచ్చారు అందుకు పూర్తి పరివారము, బాప్‌దాదా అందరికీ మీపట్ల ఉన్న శుభ ఆశ ఏమిటంటే సదా డబుల్ పురుషార్థం చేసి లాస్ట్ వచ్చినప్పటికీ ఫాస్ట్ వెళ్ళగలరు. ధైర్యముందా! ఈరోజు వచ్చినవారిలో ధైర్యముందా? లాస్ట్ వచ్చినప్పటికీ ఫాస్ట్‌గా వెళ్ళి ఫస్ట్ రాగలము, ఫస్ట్ నంబరులో అన్న ధైర్యముందా! ఫస్ట్‌క్లాసులో కూడా ఫస్ట్ రావాలి, వీలవుతుందా! మేము ఫాస్ట్‌గా వెళ్ళి ఫస్ట్ రాగలము అని భావించేవారు చేతులెత్తండి. స్వయంపై నిశ్చయముందా? అచ్ఛా. వెనుకవారు చేతులు పెద్దగా ఎత్తండి, వీలవుతుంది అని అనుకుంటే. అచ్ఛా. కొద్దిమంది ఉన్నారు. అయినప్పటికీ పూర్తి పరివారము మరియు బాప్‌దాదా మీకు పూర్తి సహయోగమును ఇచ్చి ముందుకు తీసుకు వెళ్ళాలని ఆశిస్తుంది కావున ఏ సెంటరు తరఫున వచ్చినా కానీ ఆ సెంటరులో మీరు చేసిన ప్రతిజ్ఞను పదే పదే గుర్తుకు తెచ్చుకోండి. వీలవుతుంది, అసంభవము కాదు. సంభవమే కానీ డబుల్ అటెన్షన్. ఒకవేళ లాస్ట్ మరియు ఫాస్ట్ వెళ్ళి చూపించినట్లయితే సెంటరులో మీ తీవ్ర పురుషార్థము యొక్క రోజును జరుపుతాము. ఫంక్షన్ చేస్తాము. త్వరత్వరగా బాబా

సమానంగా అయ్యి చూపించాలి అని అందరి మనసులలో ఉంది. అమృతవేళలో పిల్లలు బాబాతో మాట్లాడుతున్నప్పుడు బాప్‌దాదా ఎంతో సంతోషిస్తారు. వాహ్ పిల్లలు వాహ్! బాబా పిల్లలందరికీ, క్రొత్తవారైనా, పాతవారైనా అందరికీ చాలా చాలా హృదయపూర్వకంగా ఆశీర్వాదాలను ఇస్తున్నారు. ఒక అడుగు మీది, వేయి అడుగుల తండ్రి సహాయము ఎందుకంటే ఇప్పుడు సమయము యొక్క పరివర్తన వేగంగా జరుగుతుంది. అచ్ఛా.

**సేవ టర్న్ ఢిల్లీ మరియు ఆగ్రా జోన్ వారిది :–** ఢిల్లీ మొదటి నుండి సేవలో క్రొత్త క్రొత్త విషయాలను చేస్తూ ఉండటాన్ని బాప్‌దాదా విన్నారు. చేసారు కదా! ఇప్పుడు సేవలో ఏదైనా క్రొత్త ఇన్వెన్షన్‌ను ఆలోచించండి. భాషణ, ప్రోగ్రాములు కూడా బాగానే ఉన్నాయి ఎందుకంటే వాటితో వృద్ధి అవుతుంది మరియు సంబంధంలోకి వస్తున్నారు. ఇప్పుడు జరుగుతున్నవి చక్కగా ఉన్నాయి కానీ ఈ ప్రోగ్రాములు చాలా సమయం జరిగాయి. ఇప్పుడు ఏదైనా క్రొత్త విషయాన్ని ఆలోచించండి, దాని ద్వారా సేవ చేసే వారిలో క్రొత్త ఉమంగ ఉత్సాహము నిండాలి. చేస్తారు కదా! బాగుంది. అందరినీ ఉత్సాహంలోకి తీసుకువచ్చి అందులో బిజీ చేయండి. ఇక్కడ జరిగే పెద్ద ప్రోగ్రాములలో కేవలం భాషణ ఇచ్చేవారు బిజీగా ఉంటారు, ఇతరులు కేవలం తోడుగా ఉంటారు. వారు కూడా తప్పకుండా కావాలి కానీ ఇప్పుడు ఎటువంటి కార్యాన్ని ఆలోచించండంటే ప్రతి ఒక్క క్వాలిటీవారు బిజీగా ఉండాలి ఎందుకంటే ఢిల్లీయే రాజధానిగా అవ్వనున్నది. కనుక ఢిల్లీవారు ఇటువంటి ఇన్వెన్షన్ ఏదైనా ఆలోచించండి. సరేనా! అందరూ చేస్తారా? చేతులెత్తండి. మంచిది. ఎవ్వరైనా ఆలోచించవచ్చు. క్రొత్తవారైనా ఆలోచించవచ్చు. ఇంకెవరికైనా ఆలోచన వచ్చినాకానీ తమ ఆలోచనను ఇక్కడ హెడ్ ఆఫీసుకు, మధువనం ఆఫీసుకు వ్రాయవచ్చు. అందరికీ ఛాన్సు ఉంది. అచ్ఛా. ఢిల్లీవారు పురుషార్థంలో కూడా నంబరువన్ తీసుకోవాలి. బాప్‌దాదా చాలాకాలంగా ఏమి చెప్తున్నారంటే ఏ సెంటరైనా, దేశమైనా, విదేశీ సెంటరైనా, 6 మాసాలు నిర్విఘ్నంగా ఉండాలి, ఎటువంటి విఘ్నము రాకూడదు. నిర్విఘ్నము. ఒకవేళ నంబరువన్‌గా అయినట్లయితే అందుకు కూడా నిర్విఘ్న భవ అన్న రోజును జరుపుతాము. ఇప్పుడు 6 మాసాలు అని చెప్తున్నాము, 6 నెలల అభ్యాసము అయినప్పుడు ముమ్ముందు కూడా అలవాటు అవుతుంది. కానీ బహుమతిని పొందడానికి 6 నెలల సమయాన్ని ఇస్తున్నాము. మరి ఢిల్లీ ఏ నంబరును తీసుకుంటుంది? మొదటి నంబరు. బాప్‌దాదాకు సంతోషంగా ఉంది. పూర్తి పరివారానికి కూడా సంతోషంగా ఉంది. సంతుష్టత ప్రసిద్ధి కావాలి. సేవలో కానీ, తయారై ఉన్న నియమాలలో కానీ. మరి చూద్దాము. బాప్‌దాదా అయితే చెప్పి ఉన్నారు కానీ ఇప్పటి వరకూ పేర్లు రాలేదు. జోన్ కాకపోయినా పెద్ద సెంటర్ల కనెక్షనలో ఉన్న సెంటర్లు చేసినా కూడా బాప్‌దాదా చూస్తారు. ఇప్పుడు త్వరత్వరగా అడుగులు ముందుకు వేయండి, ఎందుకు? అకస్మాత్తుగా ఏమైనా జరుగవచ్చు. తారీఖు చెప్పడం జరుగదు. అచ్ఛా, ఢిల్లీవారు కూర్చోండి.

**ఆగ్రా సబ్‌జోన్ :–** ఆగ్రా ఎటువంటి కార్యమును లేక సేవను చేయాలంటే ఎలా అయితే ప్రభుత్వం లిస్టులో ఆగ్రా ప్రసిద్ధి చెంది ఉందో అలాగే ఆగ్రావారు ఆల్‌మైటీ ప్రభుత్వంలో కూడా ప్రసిద్ధి అయ్యే విధంగా సేవలను ఆలోచించండి. ఎలా అయితే ఆగ్రాలో కిరీటము ఉందో అలాగే చెయ్యండి. నమ్మకముందా? నమ్మకము ఉన్నందుకు అభినందనలు. ఏమి చేస్తారు? ఎంత సమయంలో చేస్తారు (మేళా చేస్తాము, మెగా ప్రోగ్రాము చేస్తాము) మెగా ప్రోగ్రామైతే అందరూ చేస్తున్నారు. ఏ జోనూ చెయ్యని విధంగా ఏదైనా క్రొత్త ఇన్వెన్షన్ ఆలోచించండి. ఎందుకంటే ఆగ్రా అందరూ చూడదగ్గ స్థానము. అది ఈనాటి ప్రభుత్వానికి మకుటంవంటిది. ఒకవేళ ప్రచారం జరిగితే అందులో ఆగ్రా ప్రసిద్ధి చెంది ఉంది. ఇటువంటి కార్యమేదైనా చేయండి. ఆలోచించండి, అమృతవేళ కూర్చోండి మరియు ఆలోచించండి అప్పుడు ఏదో ఒక టచింగ్ వస్తుంది. సరేనా, టీచర్లు చేతులెత్తండి. చాలామంది ఉన్నారు. మరి అద్భుతం చేయాలి. ఇప్పుడేదైనా నవీనత చేయండి అని బాప్‌దాదా పిల్లలందరికీ సూచనను ఇస్తున్నారు. సమయానుసారంగా ఏదైతే జరుగుతుందో అది నవీనతయే. కానీ ఇప్పుడు మరింత నవీనత, ఇన్వెన్షన్ తీసుకురండి. ఏ జోన్ అయినా చేయండి, కానీ క్రొత్తగా చేయండి. బాప్‌దాదాకు పిల్లలందరూ ప్రియమైనవారే. బాప్‌దాదాకు పిల్లల విశేషత కూడా తెలుసు. ప్రతి ఒక్కరిలో తప్పకుండా విశేషతలు ఉన్నాయి కానీ కొందరు కార్యంలో ఉపయోగిస్తున్నారు, మరి కొందరివి దాగి ఉంటున్నాయి. అందుకే బాబా అంటారు, పిల్లలు ప్రతి ఒక్కరూ బాబాకు ప్రియమైనవారు, గారాల పిల్లలు. పిల్లలు ఎగురుతూ ఉండాలి, ఎగిరిస్తూ ఉండాలి అని బాప్‌దాదా ఆశిస్తున్నారు.

**మీటింగ్‌కు వచ్చిన సోదరసోదరీలతో :–** మీటింగ్‌వారు అంటే బాధ్యత, నిమిత్త ఆత్మలు. నిమిత్త ఆత్మల పట్ల అందరికీ ప్రేమ ఉంటుంది మరియు మీరు అందరికీ ఆధారము. నిమిత్తంగా అయిన వారిలో ఉండే పురుషార్థపు అలను అందరూ ఫాలో చేస్తారు. ఇప్పుడు నిమిత్తంగా ఉన్నవారి పట్ల బాప్‌దాదాకు ఒక ఆశ ఉంది. అందరూ ఆశాదీపాలు కదా. బాప్‌దాదా ఆశ ఏమిటంటే, ఇప్పుడు ముఖము మరియు నడవడిక ఎలా ఉండాలంటే అందరి ఎదుట ఒక ఉదాహరణగా నిలవాలి. అడుగుపై అడుగును వేయాలంటే బ్రహ్మా బాబా వైపుకు అందరూ చూపిస్తారు, ఈ విషయాన్ని అందరూ నమ్ముతారు, చెప్తారు కూడా. అలాగే నిమిత్తమైన వారి వైపుకు అందరూ చూపాలి, ఒకవేళ చూడాలంటే ఈ ఆత్మను చూడండి. బాబా సమానంగా

ఉదాహరణగా అవ్వాలి. వీలవుతుందా? వీలవుతుందా లేక ఇంకా సమయం కావాలా? బాప్‌దాదాకు ఈ గ్రూప్‌పై ఈ ఆశ ఉంది ఎందుకంటే బాబా సమానంగా అవ్వాలన్న లక్ష్యమును ఏదైతే పెట్టుకున్నారో, బాప్‌దాదా ఇటువంటి ఉదాహరణను చూడాలనుకుంటున్నారు. వీలవుతుందా? చేయాల్సిందే కదా! మేము ఏదైతే చేస్తామో అదే అందరూ చేస్తారు అని ఈ గ్రూపు లక్ష్యము పెట్టుకోవాలి. ఈ ఆశీర్వాదమును తీసుకోవాలి. నిమిత్తంగా అవ్వాలి.

**డబుల్ విదేశీ సోదర సోదరీలతో :-** సదా మేము బ్రాహ్మణ పరివారము మరియు బాప్‌దాదాకు గారాల పిల్లలము అని డబుల్ విదేశీయులు అనుభవం చేస్తారు. ఎందుకని! ఎంతగా దేశం అనుసారంగా దూరంగా ఉంటారో అంతగా బాప్‌దాదా హృదయానికి దగ్గరగా ఉంటారు. ఈ విశేషత ఉంది. బాబా అని అన్నప్పుడు వారి ముఖము ప్రేమలో ఎంతగా లవ్‌లీనమైపోతుందంటే బాబా కూడా వారిని చూసి సంతోషిస్తారు. మరో విశేషత ఏమిటంటే భారత దేశపు నియమాలు ఏవైతే ఉన్నాయో వాటిని పాటించడంలో ధైర్యాన్ని చూపుతారు. మొదట్లో భారత దేశపు కల్చర్ అని భావించేవారు, కానీ ఇప్పుడు, మేము కూడా భారతీయులమే అని అనడం బాప్‌దాదా చూసారు. భారత దేశము రాజధాని కదా, భారత దేశపు నషా మనసులో బాగా నాటుకుంది. మేము ఇదైతే కాదు కదా అని అడుగుతూ ఉంటారు. ఎవరైతే వెళ్ళిపోయారో వారిని చూసి మేము కూడా ఇలా ఉన్నామా అని అడుగుతారు. భారతదేశపు తండ్రి, భారత దేశ పరివారంపై ప్రేమ ఉంది. సేవ కూడా ఇప్పటి వరకు చక్కగా చేసారు. తమ చుట్టుప్రక్కల ఎక్కడ సేవ జరగలేదో అక్కడ కూడా సేవ చేసే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. రిజల్టులో అనేక స్థానాలలో సక్సెస్ లభించింది. అంతే కదా! సేవ చేస్తున్నారు కదా? చుట్టు ప్రక్కల సేవను చేసేవారు చేతులెత్తండి, బాగుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అచ్ఛా -

నలు వైపుల ఉన్న పిల్లలు బాబాకు ముద్దు బిడ్డలు. నేను తీవ్ర పురుషార్థమును చేసి బాబాను ప్రత్యక్షం చేయాలి అని ప్రతి ఒక్కరి స్మృతిలోకి పదే పదే రావాలి మరియు వస్తుంది. నా బాబా వచ్చేసారు అని అందరూ మనస్ఫూర్తిగా అనాలి. ఇటువంటి ఉమంగ ఉత్సాహపు సంకల్పాలు ఇప్పుడు బాప్‌దాదాకు చేరుకుంటున్నాయి. ఈ ఉమంగ ఉత్సాహాలు మెజారిటీ పిల్లల మనసులలో ఉంది. ఇప్పుడు త్వర త్వరగా సందేశాన్ని అందరికీ అందించాలి, ఎవ్వరూ వంచితమవ్వకూడదు అని బాప్‌దాదా ఆశిస్తున్నారు. ఏదో ఒక వారసత్వాన్ని తీసుకోవాలి. జీవన్ముక్తి కాకపోయినా ప్రేమతో ముక్తి యొక్క వారసత్వాన్ని తీసుకోవాలి ఎందుకంటే బాబా అందరికీ వారసత్వాన్ని ఇస్తారు. ఎంతమందికి వారసత్వాన్ని ఇప్పిస్తారో అంతగా మీకు మీ రాజ్యంలో రాజ్యాధికారులుగా అయ్యే వారసత్వము లభిస్తుంది. అన్ని వైపుల ఉన్న పిల్లలందరూ బాప్‌దాదా నుండి చాలా-చాలా ప్రేమ మరియు ఆశీర్వాదాలను స్వీకరించగలరు. అచ్ఛా.

**దాదీ జానకితో :-** (బాబా సంస్కారాలు తయారు చేసుకోవాలా!) తయారై ఉన్నాయి. మీరు రెండు వైపుల చూడవలసి ఉంటుంది. ఆరోగ్యాన్ని కూడా చూసుకోవాలి, సేవ కూడా చూసుకోవాలి. మీరు సేవను ఎక్కువగా చూస్తారు, (బాబా చేయిస్తున్నారు) చేయిస్తున్నారు, కానీ మీరు ముమ్ముందు మరింత చేసేదుంది. (బాబా మధువనంలోనే ఉండిపోనా) ఆ సమయం కూడా వస్తుంది. రెండు వైపుల చూసుకోండి.

**రమేష్ అన్నయ్యతో :-** ఆరోగ్యాన్ని చూసుకోండి. ఇప్పుడు ఎంతో సేవ చేసేదుంది. ఎంతగా ప్రభుత్వం ముందుకు వెళ్తూ ఉంటుందో అంతగా మీ పని కూడా ముందుకు వెళ్తూ ఉంటుంది కావున ఆరోగ్యాన్ని చక్కగా ఉంచుకోండి. బాబా కూడా, దాదీలు కూడా మీకు సహయోగిగా ఉన్నారు. ఏ విషయంలోనైనా అవసరమైతే సహాయం తీసుకోండి. (మీటింగ్ తక్కువ జరుగుతున్నాయి) మీటింగ్ చేసుకోండి కానీ అందరూ ఫ్రీ ఉన్నప్పుడు మీటింగు చేసుకోండి అందుకే అందరూ పరస్పరం కలుసుకుని ఈ డేట్‌ను కూడా ఫిక్స్ చేయండి. మధువనంలో గ్రూపు రాకముందు, లేక గ్రూపు వెళ్ళిపోయాక ఎప్పుడు మీటింగ్ చేయాలని ఆలోచించండి. పరస్పరంలో సలహా తీసుకుని డేట్ ఫిక్స్ చేయండి, ఏదైనా జరిగితే అప్పుడు డేట్‌ను మార్చవచ్చు.

**పర్‌దాదీతో :-** అనారోగ్యాన్ని అరిగించేసుకుంటారు. అందరికీ సంతోషంగా ఉంటుంది. చాలా బాగుంది. శరీరాన్ని కూడా సాక్షిగా అయ్యి నడిపిస్తున్నారు. బాగుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. (రుక్మిణి అక్కయ్యతో) మంచి పాత్రను నిర్వహిస్తున్నారు. ఎప్పుడూ విసుగు చెందరు. ఈ విశేషత ఉంది, దీనిని అందరికీ నేర్పించండి.

సూచన :- జాగరణ్ ఛానల్‌లో ఉ|| 4 నుండి 6 వరకు బ్రహ్మాకుమారీల కార్యక్రమాల ప్రసారము పునః ప్రారంభమయింది. మీరందరూ మీ మీ స్థానాలలో ఈ కార్యక్రమాన్ని చూడవచ్చు.

## "నాది అన్నదానిని నీది లోకి పరివర్తన చేసి నిశ్చింత చక్రవర్తులుగా అవ్వండి, సెకండులో వ్యర్థానికి బిందువును పెట్టే అభ్యాసకులుగా అయ్యి ప్రతి సంకల్పమును మరియు సమయాన్ని సఫలం చేయండి."

ఈ రోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తమ నిశ్చింత చక్రవర్తులైన పిల్లలను చూస్తున్నారు. ఇటువంటి నిశ్చింత చక్రవర్తుల సభ ఇప్పుడే కనిపిస్తుంది. ఎందుకంటే ఈ సమయంలోనే బాబా చింతలను తీసేసుకుని నిశ్చింత చక్రవర్తులుగా చేస్తున్నారు. కావున మీ ఈ సభ ఇప్పుడే కనిపిస్తుంది. ఇప్పుడు అందరూ ఉదయంనుండి లేస్తూనే నిశ్చింత స్థితిలో స్థితులవుతున్నారు. తింటూ, త్రాగుతూ, కర్మ చేస్తూ ఎటువంటి చింత లేదు. నిద్రిస్తున్నా నిశ్చింత. చక్రవర్తులు మరియు నిశ్చింతులు. లేచినా, నిద్రిస్తున్నా ఈ విధంగా అనుభవం చేస్తున్నారా? ఎందుకంటే మీరందరూ బాబాకు చింతలను (ఫికర్) ఇచ్చేసి నషాను (ఫఖుర్) తీసుకున్నారు అందుకే నిశ్చింత చక్రవర్తులుగా అయ్యారు. ఒకవేళ మధ్యలో ఎప్పుడైనా చింత వచ్చినట్లయితే ఆ చింత ఏమి చేస్తుంది? ఫఖుర్ ఉన్నట్లయితే మస్తకంలో ప్రకాశపు మెరుపు మెరుస్తుంది. ఫికర్ వచ్చినట్లయితే భారమనే బుట్ట వస్తుంది. మరి చెప్పండి, మీకు ప్రకాశపు మెరుపు ఇష్టమా లేక భారమనే బుట్ట ఇష్టమా? నిశ్చింత చక్రవర్తులు స్వయానికీ ప్రియులుగా ఉంటారు మరియు ఇటువంటి ఎగిరేవారిని చూసి, వారి మెరుస్తున్న ప్రకాశమును చూసి ఇతరులకు కూడా ఎంతగానో ప్రియమైనవారిగా అవుతారు. అందుకే బాప్‌దాదా సదా పిల్లలను నిశ్చింత చక్రవర్తి అన్న స్థితిలో ఉంటూ ఆ స్మృతి స్వరూపంలో స్థితి అయ్యే విధంగా చేస్తారు. ఇందువలననే మీ చిత్రాన్ని భక్తులు డబుల్ కిరీటంతో చూపిస్తారు. ఒకటి ప్రకాశ కిరీటము, రెండవది వికారాలను జయించినందుకు చక్రవర్తిత్వానికి గుర్తుగా కిరీటము. డబుల్ కిరీటాన్ని చూపిస్తారు. కావున బాప్‌దాదా సదా పిల్లలందరికీ ఈ శిక్షణనే ఇస్తారు. సదా ఆనందంలో ఉండటము సహజము. ఏది సహజము? కేవలం హద్దు యొక్క నాది అన్నదానిని బాబాకు ఇచ్చేయండి. నాది అన్నదానిని నీదిలోకి చేసినట్లయితే నిశ్చింత చక్రవర్తులుగా అయినట్లే. ఒక్క అక్షరంలోనే తేడా ఉంది, నాది, నీది - నా, నీ. ఈ ఒక్క అక్షర తేడాతో నిశ్చింత చక్రవర్తులుగా అవుతారు. సహజమే కదా! నిశ్చింత చక్రవర్తులుగా అయ్యారు కదా? లేక ఇంకా చింతలు ఉన్నాయా? ఒకవేళ ఎప్పుడైనా ఫఖుర్ బదులుగా ఫికర్ వచ్చిందంటే అది కేవలం నీది అని అనుకోవడానికి బదులుగా నాది అనుకోవడం వలననే. అందరి లక్ష్యము ప్రాక్టికల్‌లో ఏముంది? చింతలను ఇచ్చేసారా లేక మధ్య మధ్యలో నషాను విడిచి చింతలోకి వస్తున్నారా? చింతలు ఉన్నాయా లేక నిశ్చింతగా ఉంటున్నారా? సదా నిశ్చింత చక్రవర్తులుగా ఉంటున్నాము అని ఎవరైతే భావిస్తున్నారో వారు చేతులెత్తండి. నిశ్చింత చక్రవర్తులు, పక్కానా లేక అప్పుడప్పుడా! నిశ్చింత చక్రవర్తులు, చేతులు పెద్దగా ఎత్తండి. అప్పుడప్పుడు వారు కూడా ఇందులో ఉన్నారు. సేవ యొక్క చింత వేరే విషయము. ఆ చింత ఇతరులను కూడా నిశ్చింతులుగా చేసే సాధనము. తమ సంస్కారాలతో చింత వస్తున్నట్లయితే ఆ సమయంలోనే నాది అని అనుకోవడానికి బదులుగా నీదిలోకి మార్చేయండి. బాబాకు చింతలను ఇచ్చేయండి మరియు నషాను తీసుకోండి ఎందుకంటే బాబా వచ్చిందే పిల్లల చింతలను తీసుకుని నషాను ఇవ్వటానికి. నాలో అప్పుడప్పుడూ బహు కాలపు సంస్కారాలు ఇమర్జ్ అవ్వడం లేదుకదా అని పరిశీలించుకోండి. ఎందుకంటే కొంత సమయం నుండి పిల్లలకు బాబా ఏమని చెప్తున్నారంటే వర్తమాన సమయానుసారంగా ఎప్పుడైనా ఏమైనా జరుగవచ్చు, ఎప్పుడైనా జరుగవచ్చు. కావున ఒక్క సెకండులో బిందువును పెట్టాలనుకున్నప్పుడు పెట్టగలగడంపై పిల్లలు అటెన్షన్ ఉంచాలి. ఒకవేళ ఏదైనా వ్యర్థ సంకల్పం వచ్చినట్లయితే బిందువు ద్వారా ఒక్క సెకండులో వ్యర్థాన్ని సమాప్తం చెయ్యగలరా? ఇంతటి అభ్యాసం ఉన్నదా? లేక ఆ సమయంలో, అప్పుడున్న పరిస్థితుల అనుసారంగా పురుషార్థం చేసి వ్యర్థాన్ని తొలగించాల్సి వస్తుందా! బిందువును పెట్టాలనుకుంటే క్వెశ్చన్ మార్కు వస్తుందా-ఎందుకు, ఏమిటి, ఎలా... ఆ సమయంలో ఇవన్నీ ఆలోచిస్తూ ఉన్నట్లయితే రాబోయే సమయంలో బాబాతోపాటుగా వెళ్తాము అన్న లక్ష్యమేదైతే ఉందో, బాబా అయితే సెకండులో బిందువు, సెకండు కూడా బిందువు మరియు ఫుల్‌స్టాప్ కూడా బిందువే. ఇంతటి అభ్యాసము ఉన్నదా? ఇందుకోసం ఇప్పటి నుండే ఇందులో అభ్యాసకులుగా ఉంటేనే బాబా సమానంగా శ్రీమతము అను చేతిలో చేయి వేసి ఇంటికి చేరుకోగలరు. బాప్‌దాదా ముందు కూడా వినిపించి ఉన్నారు, రెండు విషయాలపై అటెన్షన్‌ను అండర్‌లైన్ చేయండి. రెండు విషయాలు ఏమిటి? ఒకటి, సంకల్పాల ఖజానా మరియు రెండవది, సమయపు ఖజానా. ఖజానాలైతే చాలా లభించాయి - జ్ఞాన ఖజానా, శక్తుల ఖజానా, యోగం ద్వారా సంపన్నంగా అవ్వడానికి ముఖ్యమైన యుక్తులేవైతే ఉన్నాయో అన్నింటి ప్రాప్తిని ఇవ్వడం జరిగింది. ఈ సంగము సమయము పూర్తి కల్పంలోకీ అమూల్యమైన విశేష సమయము. ఈ సమయంలోనే ఎంత ప్రాప్తి కావాలంటే అంత చేసుకోవచ్చు. ఎందుకంటే ఈ ఒక్క జన్మయే గొప్ప జన్మ. ఈ ఒక్క జన్మలోనే అనేక జన్మల ప్రాలబ్ధాన్ని చేసుకోవాలి. సంగమయుగపు సమయంలో ఒక్క సెకండు కూడా

పోగొట్టుకోకూడదు. ఒక్క సెకండు యొక్క కనెక్షన్ అనేక జన్మలతో ఉంటుంది. ఒక్క సంవత్సరం జమ చేసుకున్నట్లయితే అనేక సంవత్సరాలకు ప్రాప్తి లభిస్తుంది కావున ఈ సమయపు విలువ ఒక్క సెకండు కాదు, నిమిషం కాదు, ఒక్క గంట కూడా గొప్పదే. ఒక్క సెకండు కూడా గొప్పదే. ఈ సంగమ జన్మకు విశేషమైన ఆధారము సంకల్పాలు. చూడండి, యోగం చేస్తున్నప్పుడు మన్మనాభవ అని అంటారు కదా. ఈ ఆధారమే పునాది. మనసు యొక్క పనే సంకల్పాలు చేయడము. సంకల్పాల ద్వారానే స్మృతి యాత్రను అనుభవం చేసుకుంటారు. ఇతరులకు కూడా విశేషంగా భిన్న భిన్న సంకల్పాలను ఇచ్చి అభ్యాసం చేయిస్తారు కదా! మరి అందరూ పరిశీలించుకోండి – సమయపు వేగం రోజంతటిలో నడుస్తూ తిరుగుతూ కర్మ చేస్తూ, సంబంధాలలోకి వస్తూ అమూల్య రూపంలో ఉన్నదా? ఎందుకంటే సమయము అమూల్యమైనది. సంకల్పము సర్వశక్తిమంతునిగా తయారు చేస్తుంది.

కావున బాప్‌దాదా పదే పదే చెప్తున్నారు, బాప్‌దాదా యొక్క గారాల పిల్లలారా! హృదయంలో ఉండే పిల్లలారా! ఇప్పుడు వ్యర్థ ఖాతాను సమాప్తం చేయండి. సఫలం చేసుకోండి. సఫలం చేయడమే సఫలతను పొందడము. ఒక్క సెకండే కదా పోయింది అని అనుకోకండి. ప్రతి సెకండు, ప్రతి సంకల్పము సఫలమయ్యే విధంగా అంతటి అటెన్షన్ స్వయంపై ఉంచండి. ఈ విధంగా ఫుల్‌స్టాప్ పెట్టే విషయంలో చెకింగ్ చేసుకోండి. నిర్లక్ష్యంగా ఉండద్దు. బాప్‌దాదా చెప్పారు కానీ మనం అర్థం చేసుకోలేదు, సమయం గురించి ఆలోచించలేదు, సమయం ఎంతో ఫాస్టుగా వెళ్తూ ఉంది, వెళ్తుంది. ఇప్పుడు బాప్‌దాదా అందరినుండి నిర్లక్ష్యాన్ని తీసుకోవాలనుకుంటున్నారు. నాకు అర్థం కాలేదు, నేను ఆలోచించలేదు – ఇటువంటి మాటలు ఇక వినదల్చుకోలేదు. ఇప్పుడు నూతన సంవత్సరం కూడా రాబోతుంది. ఈ నూతన సంవత్సరం ప్రారంభమయ్యే ముందే బ్రాహ్మణ ప్రపంచంనుండి నిర్లక్ష్యమును, అలాగే సోమరితనాన్ని కూడా తీసెయ్యండి. సోమరితనం కూడా భిన్న భిన్న ప్రకారాలుగా ఉంటుంది. ఈ సంవత్సరంలో మిగిలి ఉన్న సమయంలో ఈ అభ్యాసాన్ని ప్రారంభించండి. నూతన సంవత్సరం మొదలయ్యే సరికి బాప్‌దాదాకు ధైర్యంతో సంకల్పం చేసి వీటికి వీడ్కోలు ఇచ్చేయండి. సంవత్సరంతోపాటు వీటికి కూడా వీడ్కోలు చెప్పండి. ఇవ్వగలరా? ఇవ్వగలము అని భావించేవారు చేతులెత్తండి. (అందరూ చేతులెత్తారు) వాహ్! పిల్లలు వాహ్! చేతులెత్తడంలో మాత్రం బాప్‌దాదాను ఎంతగానో సంతోషపరుస్తారు. చాలామంది పిల్లలు చేతులెత్తినందుకు రిటర్నుగా స్మృతిని చేయడం బాప్‌దాదా చూసారు. కొంతమంది స్మృతిలో ఉండటంలో కూడా నిర్లక్ష్యంగా ఉంటారు. బాప్‌దాదాతో చాలా మంచిగా ఆత్మిక సంభాషణను చేస్తారు. అయిపోతుంది, బాబా మీరు చూస్తూ ఉండండి, ఇప్పుడు అయిపోతుంది, ఇప్పుడు అయిపోతుంది... బాప్‌దాదా కూడా నిర్లక్ష్యంతో ఉన్న ఇటువంటి పిల్లలు చెప్పేది విని నవ్వుకుంటారు, మరింకేమి చేస్తారు! మంచిదే, చెయ్యాలి, చెయ్యాలి, చెయ్యాలి అని ఆలోచిస్తూ ఉంటారు... చెయ్యాలి అనే ఆలోచిస్తూ ఉంటారుకానీ చేస్తున్నారా లేక చెయ్యడం లేదా అన్న చెకింగ్‌లో మాత్రం ఎలా ఉన్నారు! నిర్లక్ష్యంగా ఉన్నారు.

మరి ఈ రోజు నలువైపుల ఉన్న పిల్లలకు, తమ తమ దేశంలో, తమ తమ స్థానాలలో ఎవరెవరైతే చూస్తున్నారో వారందరూ బాప్‌దాదాకు చక్కగా కనిపిస్తారు, వినిపిస్తారు కూడా. బాప్‌దాదా సమ్ముఖంలో ఉన్నవారికి మరియు తమ తమ స్థానాల నుండి చూస్తూ, వింటూ ఉన్నవారికి ఇదే చెప్తున్నారు – ఇప్పుడు పురుషార్థానికి, సంకల్పానికి మరియు సమయానికి అండర్‌లైన్ చేయండి. పిల్లలందరూ ప్రేమలో అయితే మెజారిటీ పాస్ అయ్యారు. ప్రేమ యొక్క ఆధారంతో మంచి అభివృద్ధినే సాధిస్తున్నారు. ప్రేమ కారణంగా, బాబా ప్రేమ తిరిగి లభిస్తున్న కారణంగా ముందుకు నడుస్తున్నారు. కానీ బాబా ఏమని భావిస్తున్నారంటే ఎలా అయితే ప్రేమలో అనుభవిగా అయ్యారో అలాగే స్మృతి యొక్క సబ్జెక్టులో అనేక జన్మల వికర్మలను వినాశనం చేసుకోవడంలో మరింత అటెన్షన్‌ను ఇవ్వండి. ఎందుకని? వికర్మలు వినాశనమైతేనే తోడుగా వెళ్ళగలరు, లేకపోతే వెనుక వస్తారు. ప్రేమకు రెస్పాండ్ అవ్వడము అంటే ఎవరి మీద ప్రేమ ఉంటుందో వారు చెప్పినట్లు వినడము. బాబా ఆశించేదేమిటంటే పిల్లల ప్రేమ బాబాతో ఉన్నప్పుడు తోడుగా ఉండాలి కదా! రాజధానిలోకి కూడా బ్రహ్మా బాబాతో పాటుగా రావాలి. రాజధానిలోకి రావడము అంటే రాయల్ ఫామిలీలోకి రావడము. సింహాసనంపై కూర్చోకపోయినాకానీ రాయల్ ఫామిలీలో అయితే రావాలి కదా. ఇందుకు గుర్తు ఏమిటో బాప్‌దాదా ముందుకు కూడా చెప్పి ఉన్నారు. మీరు ఎప్పటినుండైతే వచ్చారో, జ్ఞానంలో మీ వయస్సు ఎంత ఉందో అంత సమయము ఒకవేళ మీరు బాప్‌దాదా హృదయ సింహాసనాధికారులుగా ఉన్నట్లయితే, ఎవరైతే ఎక్కువ సమయము హృదయ సింహాసనముపై ఉన్నారో, మట్టిలో పాదము పెట్టలేదో వారు దాని అనుసారంగా రాయల్ ఫామిలీలో దగ్గరి సంబంధంలోకి వస్తారు. రాయల్ ఫామిలీవారిగా ఉంటారు. మరి ప్రేమ ఉంది, ప్రేమ ఉన్నవారు తోడుగా ఉండటంలో వెనుకబడరు.

ఎవరైతే హృదయ సింహాసనాధికారులుగా ఉన్నారో వారు ద్వాపర కలియుగాల సంబంధాలలో కూడా ఉంటారు. దగ్గరగా ఉంటారు. అందుకే ప్రేమను నిలుపుకునేవారిగా, సదా హృదయ సింహాసనాధికారులుగా అవ్వండి మరియు జన్మ జన్మల హక్కును తీసుకోండి. అందుకే బాప్‌దాదా పిల్లలందరినీ ప్రేమిస్తారు. ప్రేమ యొక్క సబ్జెక్టులో మెజారిటీ పాస్ అయ్యారు అని బాబా సర్టిఫికేట్‌ను ఇస్తున్నారు. ఇప్పుడు అన్ని సబ్జెక్టులలోనూ పాస్ అవ్వాలి. పాస్ అవ్వాలి, పాస్ (దగ్గరగా) ఉండాలి. అచ్ఛా.

మొదటిసారిగా వచ్చినవారు లేవండి. మొదటిసారి వచ్చారా! సగం క్లాసు క్రొత్తవారే ఉన్నారు. వచ్చారు, క్రొత్తగా వచ్చినవారికి బాప్‌దాదా స్వాగతం పలుకుతున్నారు. అభినందనలు. మొదటిసారి వచ్చినందుకు అభినందనలు. లేట్‌గా వచ్చినాకానీ టూ లేట్ కన్నాముందే వచ్చారు. ఇప్పుడు కొద్ది సమయంలోనే తీవ్ర పురుషార్థిగా అయ్యి తమ భవిష్యత్తును ఎంతగా పెంచుకోవాలనుకుంటే అంతగా తీవ్ర పురుషార్థం ద్వారా ముందుకు వెళ్ళవచ్చు ఎందుకంటే ఇప్పటికీ పురుషార్థానికి మార్జిన్ ఉంది. ఎంత ముందుకు వెళ్ళాలనుకుంటే అంత ముందుకు వెళ్ళవచ్చు. బాప్‌దాదా మరియు ఈ దైవీ పరివారము మీకు తోడుగా ఉంటూ మీరు ముందుకు వెళ్ళడానికి వైబ్రేషన్లు ఇస్తారు కావున ముందుకు సాగండి, ధైర్యమును ఉంచండి. ధైర్యము మీది, సహాయము బాప్‌దాదా మరియు పరివారము ఇస్తారు. ముందుకు సాగండి. సరేనా! సరే అనండి, ముందుకు సాగండి. అచ్ఛా.

**సేవ టర్న్ గుజరాత్ జోన్‌ది:-** గుజరాత్‌వారు లేవండి. చేయి ఊపండి. గుజరాత్ వారి సంఖ్యయే ఈ హాలులో సగంపైగా ఉంది. బాగుంది. గుజరాత్‌నుండి మొదటిసారి వచ్చినవారు లేవండి. మొదటిసారి వచ్చినవారిలో కూడా గుజరాతే ఎక్కువగా ఉంది. అచ్ఛా - అభినందనలు.

ఇప్పుడు గుజరాత్‌లో రెగ్యులర్‌గా వచ్చేవారు మరియు టీచర్లు లేవండి. అచ్ఛా. సేవలో అయితే గుజరాత్ ముందుకు వెళ్తుంది. ఇప్పుడు ఎందులో నంబరు తీసుకోవాలి? సంఖ్యలో అయితే నంబరును తీసుకున్నారు. ఇప్పుడు నిర్విఘ్నంగా అవ్వండి. బాప్‌దాదా ఏదైతే చెప్తున్నారో అందులో ఇప్పటివరకు ఏ జోన్ పేరు కూడా రిజల్టులో లేదు. అందరి లక్ష్యమైతే ఉంది కానీ ఇప్పటివరకు ఈ విషయంలో నంబరు తీసుకోలేదు. బాప్‌దాదా ఏమి చూసారంటే నంబరు తీసుకోవాలని లక్ష్యమైతే ఉంది కానీ ప్రాక్టికల్‌గా ఇప్పుడు ప్లాన్ మాత్రమే తయారు చేస్తున్నారు. నేను నంబరు తీసుకోవాలి అని ఇప్పుడు ప్రతి ఒక్కరూ భావించండి. తీసుకోవాలి కదా? తీసుకోవాలంటే ముఖ్యంగా ఇప్పుడు ఎవరైతే లేచారో వారు తమ తమ సెంటరుపై, ఒక్కొక్క ఏరియాపై అటెన్షన్ ఇచ్చి క్రొత్త ప్రపంచంలోకి వెళ్ళేందుకు తయారీ చెయ్యగలరు కదా! అక్కడైతే రాజు, ప్రజలు అందరూ ఒక్కటిగా ఉంటారు, నిర్విఘ్నంగా ఉంటారు. కానీ సంస్కారాలు అక్కడ నింపుకోరు కదా, ఇక్కడే నింపుకోవాలి. కావున బాప్‌దాదా అందరికీ చెప్తున్నారు, చిన్న జోన్ అయినా, పెద్ద జోన్ అయినా కానీ, ఈ రిజల్టును చూడాలనుకుంటున్నారు. చెప్పండి, నిమిత్తంగా ఉన్న దాదీలు లేక దాదాలు ఈ బహుమతిని ఎవరు ముందుగా తీసుకుంటారు? గుజరాత్ తీసుకుంటుందా? ఎప్పటిలోపు తీసుకుంటుంది? 6 మాసాలు కావాలా? 6 మాసాలు... త్వరగా చేస్తారా, అభినందనలు. దాదీలు చెప్పండి, మొదటి నంబరు ఎప్పుడు కనిపిస్తుంది? కనిపిస్తుంది కదా!

మధువనంవారు లేవండి, మధువనంవారు. అచ్ఛా. చేయి ఊపండి. శాంతివన్, పైన పాండవ భవనము, పైన ఉన్న మూడు స్థానాలు (పాండవ భవనము, జ్ఞాన సరోవరము, పీస్ పార్కు), క్రింద ఉన్న శాంతివన్ మరియు ఐదవది హాస్పిటల్ - అంటే 5 పాండవులు అయినట్లు. మరి ముందుగా మధువనంవారు ఏమి చేస్తారు? చేస్తాము అనేవారు చేతులెత్తండి. కలపడం తెలుసు కదా! మధువనంవారైతే అదృష్టవంతులు. కొద్దిగా సంఘటనను పక్కా చేసుకుని తోడుగా చేసుకోండి. ఇతర విషయాలలో తోడుగా పెట్టుకోవడం కాదు, ఇందులో (లక్ష్యమును సాధించడంలో) తోడుగా చేసుకుని మొదటి నంబరు మధువనం తీసుకోవాలి. తీసుకుంటారా! ఇప్పుడు ఇలా చేయి పెట్టండి. గడిచిందేదో గడిచిపోయింది. ఏదైతే జరిగిందో అందరూ చూసారు, విన్నారు. మధువనంవారికైతే బంగారు అవకాశం ఉంది. మధువనంలో అందరూ వచ్చేసారు. పాండవ భవనమువారు వేరు, మరో స్థానము వేరు అని కాదు. మధువనం అంటే అంతా ఒక్కటే. మరి మధువనంవారు చేస్తాము అని భావిస్తున్నారా? చేస్తాము అనేవారు చేతులెత్తండి. అందరూ చేతులెత్తారు. చెయ్యడమేమీ పెద్ద విషయం కాదు, బాప్‌దాదా ఉన్నారు, దాదీలున్నారు. దాదీలు ఏమని భావిస్తున్నారు? మధువనంవారైతే నంబరువన్. బాగుంది, ఇది చేసి చూపించమని బాప్‌దాదా అందరికీ చెప్పారు. కానీ మధువన్ అయితే మధువనమే. గుజరాత్‌వారు చేసి చూపిస్తామన్నారు. మంచిది. అందరూ వైబ్రేషన్లు ఇవ్వండి. అయిపోతుంది. పెద్ద విషయమేమీ కాదు. విఘ్నం యొక్క నామరూపాలు ఉండవు. ఏదైనా విషయము జరిగినా కానీ, ఇచ్చిపుచ్చుకోవడాలు జరిగినాకానీ, సమాప్తము. కొంత సమయం క్రితం దాదీ ఉన్నప్పుడు ఒకసారి అందరూ హాఁ జీ పాఠాన్ని పక్కా చేసుకున్నారు. లేదు అని అనము

అన్నారు. హాఁ జీ, చాలా మంచిది. మధువనం మొదటి నంబరులోకి వెళ్తుంది. బాప్‌దాదాకు మధువనంపై నషా ఉంది కదా! ప్రతి జోన్‌ను చూసి నషా ఉంది. ఇప్పుడు మధువనం ముందుకు వచ్చింది కానీ బాప్‌దాదా అన్ని జోన్లవారికీ చెప్తున్నారు, హాఁ జీ, మధురమైన ఆత్మ, ఇది అందరి పక్కా పాఠము. పక్కానే కదా? బహుమతి అయితే మధువనం తీసుకోవాలి. ఒక్క సెకండులో గతం గతః అని అనగలరా? సరే పురుషార్థీలే కావచ్చు, జరిగిపోయింది కానీ గతం గతః చేసేసి ఎగరండి. ఎగిరేవారు వెనుకదానిని విడిచిపెడ్తారు, అప్పుడే ఎగురగలరు. అయితే చాలా మంచిది.

ఇప్పుడు గుజరాత్‌వారు ఏదైనా నవీనతను చేయండి. బాప్‌దాదా ఢిల్లీవారికి కూడా ఏదైనా నవీనతను చేయమని చెప్పారు. దేశము మరియు విదేశములోని యూత్ కలిసి ఏదైతే ఆరంభించారో దాని ద్వారా మంచి రిజల్టు రావచ్చు. ఇప్పుడైతే ఇన్వెన్షన్ ప్రారంభించారు. కానీ భారతము మరియు విదేశము రెండూ కలిసి మరింత అద్భుతము చేయగలదు. ఇప్పుడైతే ఆరంభించారు. కానీ ఢిల్లీవారు మంచి ధైర్యమును ఉంచారు. ఇప్పుడు ప్రారంభించారు, ఇది విశ్వంలో వ్యాపించాలి. అయితే విదేశము మరియు దేశము కలిసి ఒక్క బ్రాహ్మణ పరివారంగా అయ్యింది మరియు విశ్వం ఎదుట విశ్వాన్ని కూడా ఏకం చేస్తారు. మొదలైతే అయింది, ఇప్పుడు ముస్లింలు కూడా ముందుకు వస్తున్నారు. ముఖ్య దేశాలనుండి వచ్చే విధంగా ఇప్పుడు ఒక పెద్ద ప్రోగ్రాము చేయండి. అందరూ ఒక్క తండ్రి పిల్లలు, పరస్పరం సహోదరులు, సహోదరభావం వ్యాపించాలి, ఇది విశ్వంలో ప్రసిద్ధి చెందాలి. ఒకే స్టేజిపై అన్ని వైపుల నుండి వచ్చిన వ్యక్తుల అనుభవం ఉండాలి. అందరూ ప్లాన్ అయితే తయారు చేస్తున్నారు. ఇప్పుడు బేహద్‌లోకి వెళ్తుంది. ఇది ఒక్క గాడ్లీ పరివారము అని ప్రసిద్ధి కావాలి. ఇకపోతే ఎవరైతే వస్తున్నారో, సేవ కూడా చేస్తున్నారు, స్వ పురుషార్థం కూడా చేస్తున్నారు, మరియు ఇది గాడ్లీ కార్యము. ఇది కూడా ప్రపంచంలో ప్రసిద్ధి కావాలి. ఒక్క పరివారము. అచ్ఛా.

గుజరాత్‌వారు సంకల్పమైతే తీసుకున్నారు, చాలా మంచిది. ఇప్పుడు ఏదైనా నవీనతను తీసుకురండి. ప్రతి జోన్‌వారు ఏదో ఒక క్రొత్త ప్లాన్‌ను తయారు చెయ్యండి. కేవలం మధువనంవారు లేక పెద్ద పట్టణాలవారు మాత్రమే చేయడం కాదు, అందరి ప్లాన్లలో ఏదో ఒక విశేషత ఉంటుంది. ఆ విశేషతలన్నింటినీ కలుపుకుని ఎటువంటి ప్రోగ్రామును చేయండంటే మా ప్రోగ్రాము జరుగుతుంది అని అందరూ భావించాలి. ఎడిషన్ ఏదైనా చేయాలనుకుంటే తమ తమ ఆలోచనలను అందించవచ్చు. కేవలం ఇప్పుడు సందేశం వేగంగా వ్యాపించాలి. మిగిలిఉన్నవారికి కొంత సమయమన్నా లభించాలి కదా, కొంతైనా వారసత్వాన్ని పొందాలి కదా. అంతిమంలో వస్తే ఏమి పొందుతారు! కావున ఆలోచించండి, త్వరత్వరగా ఎంతో కొంత వారసత్వాన్ని పొందాలి. లేకపోతే మీకు ఫిర్యాదు వస్తుంది. మాకు చివరగా ఎందుకు చెప్పారు, కొద్దిగా అయినా వారసత్వాన్ని తీసుకోనిచ్చి ఉండాల్సింది అని ఫిర్యాదు వస్తుంది. ముక్తి యొక్క వారసత్వమైతే అందరికీ లభిస్తుంది, కానీ జీవన్ముక్తి యొక్క వారసత్వము. అచ్ఛా.

**గుజరాత్ నుండి 50 కన్యలు సమర్పణ అయ్యారు:-** అచ్ఛా, శక్తి లభించిందా! సమర్పణ అవ్వడము అంటే బాప్‌దాదా చెప్పింది చెయ్యడము. బాప్‌దాదా చెప్పింది చెయ్యాలి అని సంకల్పము చేసారా? చేసినట్లయితే చేతులెత్తండి. ముందుకు వచ్చి సమర్పణ సమారోహమునైతే చేసారు కానీ మున్ముందు ఎటువంటి ట్రైనింగ్ చేస్తారు లేక సమర్పణ చేస్తారు? ఎటువంటి విఘ్నము వచ్చినాకానీ నిర్విఘ్నముగా చేసేందుకు నిమిత్తులుగా అవ్వాలి. ఇంతటి శక్తి వచ్చింది కదా? సమర్పణలో ఇది కూడా ఉంది కదా! మరి సమర్పణ అయ్యారు, ఇప్పుడు ఇందులో కూడా నంబరును తీసుకోండి. నిర్విఘ్నంగా ఉంటాము మరియు స్థానమును కూడా నిర్విఘ్నంగా చేస్తాము. నంబరును తీసుకోండి. మంచిది. ఒక అడుగు అయితే వేసారు. ఇప్పుడిక అడుగులు ముందుకే వేయండి. బాగుంది. ముందుకు నడుస్తూ ఉండండి మరియు ఇతరులనూ నడిపిస్తూ ఉండండి. అచ్ఛా. ఇప్పుడు మీరు నోరు తెరవండి, గులాబ్‌జామూన్ తినండి. బాప్‌దాదా కూడా సమర్పణ యొక్క టోలీ తినిపిస్తున్నారు.

**డబుల్ విదేశీయులు:-** డబుల్ విదేశీయులు అనగా డబుల్ పురుషార్థీలు, డబుల్ తీవ్ర పురుషార్థీలు. ఎంతో ఉమంగ ఉత్సాహాలు ఉండటాన్ని బాప్‌దాదా చూసారు. ఎలా ఉన్నాకానీ మెజారిటీ ప్రతి సంవత్సరం మధువనానికి చేరుకుంటారు. పరివారము మరియు బాప్‌దాదాతో సమ్ముఖంగా కలుసుకునేందుకు ఉమంగము చాలా ఉంది. వీరు తమ టికెట్టు కోసం జమ చేసుకునే విధానాలు చాలా బాగుండటాన్ని బాప్‌దాదా చూసారు. ఎలా అయినా చేసి ప్రతి సంవత్సరం మెజారిటీ చేరుకుంటారు. విదేశాన్ని కూడా ఇండియా చేసేసారు. మధువన వాతావరణంపై మరియు బాప్‌దాదాపై ప్రేమ ఉంది. జమ చేసుకునేందుకు వీరు చేసే ప్రయత్నాలు చూసి బాబాకు హృదయంలో ఎంతో ప్రేమ కలుగుతుంది. వాహ్ విదేశీ వాహ్! మొదట్లో పెద్ద విషయంలా అనిపించేది కానీ ఇప్పుడు ఎలా వస్తున్నారంటే ఇండియా నుండి ఇతర గ్రూపులవలె వస్తున్నారు. ఇప్పుడు విదేశీయులులేని గ్రూపు లేదు. మధువనం లేక పూర్తి విశ్వ పరివారంపై ప్రేమ

అంటే ఇది. బాప్‌దాదాతో అయితే ప్రేమ ఉండనే ఉంది. అందరూ బాప్‌దాదాతో మనస్ఫూర్తిగా నా బాబా అని అంటారు. బాప్‌దాదా అమృతవేళలో కూడా విదేశంలో తిరుగుతారు. బాప్‌దాదాకు రావడానికి వెళ్ళడానికి ఎంత సమయం పడుతుంది? ఎలా ఉన్నారని బాప్‌దాదా చూస్తారు. తపన ఉంది, మగ్నమయ్యేందుకు మంచి పురుషార్థాన్ని చేస్తున్నారు. ఇప్పుడు మెజారిటీ విదేశీయులలో ఒక తపనను చూడడం జరిగింది. ఎలా అయితే ఇండియాలో స్థానాలేవీ మిగిలి ఉండకూడదు అని సేవ చేస్తున్నారో అలాగే విదేశాలలో కూడా ఉంది. ఎంత వీలైతే అంత తిరుగుతూ సేవను చేస్తూ ఉన్నారు. ఇప్పుడు ఎన్ని దేశాలు ఉన్నాయి! ఇప్పుడు విదేశాలలో ఎన్ని దేశాలలో సెంటర్లు ఉన్నాయి? (137 దేశాలలో సేవ జరుగుతుంది) ఎన్ని సంవత్సరాలలో ఇన్ని తయారయ్యాయి? (లండన్‌వారు 2011లో 40 సంవత్సరాలు జరుపుకుంటారు) బాగుంది, చప్పట్లు కొట్టండి. (స్పెయిన్, మెక్సికో వంటి దేశాలలో 30 సంవత్సరాలు జరుపుకుంటున్నారు) బాగుంది, మీ అందరికీ కూడా ఇది విని సంతోషంగా ఉంది కదా? ఎందుకని? ఇండియావారైనా, విదేశమువారైనా కనీసం బాబా వచ్చారు అన్న సందేశాన్ని అయితే అందించండి. నా తండ్రి వచ్చారు కానీ నాకు సందేశం లేదు అని ఎవ్వరూ అనకూడదు. ఇండియాలో కానీ, విదేశంలో కానీ, ఎంతో కాలం నుండి రాకపోయినా కానీ భగవంతుడు వచ్చారు అన్న సందేశం అందరికీ అందాలి. భగవంతుడు వచ్చారు, వారసత్వాన్ని ఇచ్చి వెళ్ళిపోయారు, ఈ సందేశాన్ని అందుకోవడంలో ఎవ్వరూ మిగలకూడదు. సందేశము ఇవ్వడము మీ పని, నడవడము వారి పని. కానీ, ఎవరు ఎక్కడ ఉంటారో అక్కడ సందేశమును అందించడము మీ పని. ఇప్పుడు ఎలా అయితే సైన్సు యొక్క సాధనాలు పెరుగుతున్నాయో, ఏ విషయమైనా ఎంతో త్వరగా చేరుకుంటుంది, అలాగే అందరికీ సందేశము అందే విధంగా ఏదైనా ప్లాన్‌ను ఆలోచించండి. వీలవుతుందా? వీలవుతుందా? కష్టమా? లేదు. మరి ఇప్పుడు లిస్టును తయారు చెయ్యండి. భారతదేశంలో ఎంతవరకు సందేశం చేరుకుంది, విదేశంలో ఎంతవరకు సందేశం చేరుకుంది? ఏదైనా సాధనము ఆలోచించండి, సైన్సు సాధనము కావచ్చు, సంబంధాలు పెంచుకునే సాధనము కావచ్చు కానీ ఫిర్యాదు రాకూడదు. ఇంకా సందేశము అందని దేశాలు చాలానే ఉండవచ్చు. చాలా మంచి సాధనాలు వస్తున్నాయి కానీ వాటిని ఎలా ఉపయోగించుకోవాలి అన్న ప్లాన్‌ను ఆలోచించవలసి ఉంటుంది. అచ్ఛా.

నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. ప్రతి రోజూ ప్రతి గంట ముందుకు సాగుతున్నందుకు అభినందనలు. సమయం మీకోసం ఎదురు చూస్తుంది. మీరు సమయం కోసం ఎదురు చూడకండి. మీరు సమాప్తి యొక్క సమయాన్ని ఎంత సమీపంగా తీసుకురావాలనుకుంటే అంత సమీపంగా తీసుకురావచ్చు. సమయం వచ్చినప్పుడు తయారవుతాము అన్న సంకల్పము బ్రాహ్మణులైన మీకు రాకూడదు, మీరు సమయాన్ని సమీపంగా తీసుకురండి. ఇప్పుడు బ్రాహ్మణ ఆత్మలు సమయము అను నన్ను సమీపంగా తీసుకురావాలి అని సమయము బాబాకు చెప్తుంది. ఇప్పుడు సమాప్తిని సమీపంగా తీసుకురండి అని ప్రకృతి కూడా బాబాకు చెప్తుంది. మరి బాప్‌దాదా ఏమని జవాబు ఇవ్వాలి? ఏమని జవాబు ఇవ్వాలి? సమయము వచ్చేసినట్లే అని చెప్పనా! మీ తరఫున ఈ జవాబు చెప్పమంటారా? ఏమని జవాబు ఇవ్వాలి? చెప్పండి. ఏమని జవాబు ఇవ్వాలి? ఇప్పుడు సమాప్తిని సమీపంగా తీసుకురావడము అంటే స్వయాన్ని సంపన్నంగా, సంపూర్ణంగా తయారు చేసుకోవడము ఎందుకంటే బాప్‌దాదా ఒంటరిగా వెళ్ళరు, పిల్లలతో సహా వెళ్తారు. మరి డేట్‌ను ఫిక్స్ చేయండి. ఎప్పటిలోపు? పని అయితే ఇచ్చాము, ఇక పరస్పరము సలహా తీసుకోండి. ప్రకృతికి బాప్‌దాదా ఏమని జవాబు ఇవ్వాలి? ప్రకృతి చాలా అలజడిలో ఉంది. దుఃఖంలో ఉన్న ఆత్మలు మనసులో ఎంతో మొర పెట్టుకుంటున్నాయి. మనసా సేవను ఇప్పుడు మరింత పెంచండి. మనసా సేవను చేస్తున్నారు కానీ దానిని నిరంతరం పెంచుతూ ఉండండి ఎందుకంటే ప్రకృతి మరియు దుఃఖంలో ఉన్న ఆత్మలు బాబావద్దకు వచ్చి మొరపెట్టుకుంటున్నాయి. మీరు వారికి శాంతి, సుఖము యొక్క అనుభూతిని చేయించండి. ఒక్క సెకండు కోసమైనా వారు శాంతిని అనుభవం చేయాలనుకుంటున్నారు. కొద్దిగా శాంతిని ఇవ్వండి అని అడుగుతున్నారు. ఆకలిగా ఉన్నవారు ఏది లభించినా ఫర్వాలేదు, కొద్దిగా లభిస్తే చాలు అన్నట్లుగా ఉంది. కావున ఇప్పుడు మనసా సేవను పెంచండి. వాచ అయితే జరుగుతూనే ఉంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. అచ్ఛా, బాప్‌దాదా ఏదైతే హోమ్‌వర్కును ఇచ్చారో అది గుర్తుంచుకోండి, గుర్తు చెయ్యండి. అచ్ఛా.

బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనాధికారులకు, విశ్వ కళ్యాణ కార్యంలో సదా ముందుకు సాగేవారికి బాప్‌దాదా దృష్టిని ఇస్తూ హృదయపూర్వక ప్రేమ మరియు అభినందనలు, అభినందనలు.. ఇస్తున్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ దూరంగా కూర్చుని కూడా సమ్ముఖాన్ని అనుభవం చేస్తున్నారు మరియు బాప్‌దాదా పిల్లలందరినీ హృదయంలో ఇముడ్చుకుని అందరికీ నమస్తే నమస్తే చేస్తున్నారు.

**దాదీలతో:-** (బాబా ఫోర్సు అందరినీ ప్రేరేపిస్తుంది, త్వరలో అందరికీ సందేశం లభిస్తుంది) చేరుతుంది కానీ ఈ సంస్కారాలు ఉన్నాయి కదా, వింటున్నప్పుడు ఫోర్సు వస్తుంది కానీ మధ్యలో ఈ సంస్కారాలు తెరను వేసేస్తాయి. బాబా అయితే చేస్తున్నారు కానీ ఇప్పుడు సంఘటనలో ఈ ప్రతిజ్ఞను చేయండి, మేమంతా కలిసి చేసి చూపిస్తాము మరియు రోజూ పరస్పరంలో తోడుగా ఉన్నవారు, అందరూ కలిసి ఇచ్చి పుచ్చుకోవడాలు చేసి నిద్రించండి అప్పుడు ఈ రోజు సంపన్నమైనట్లు.

**మోహిని అక్కయ్యతో:-** అయిపోతుంది. మధ్యలో చేసిన ఒక పొరపాటు కారణంగా పెరిగింది. కొద్దిగా ఆహార విషయంలో శ్రద్ధ వహించండి. లభించిన డైరెక్షన్ అనుసారంగా నడుచుకోండి, అయిపోతుంది.

(బాబా, శరీరాలను యవ్వనంగా చేయండి) ఇది డ్రామా చేతిలో ఉంది, బాబా చేతిలో లేదు. (బాప్‌దాదా చేతిలోనే ఉంది) అది టెంపరరీగా పని జరిపించడానికి మాత్రమే.

**పర్‌దాదీతో:-** చూడండి, వీరు సంతోషంగా ఉంటారు.

**రమేష్ అన్నయ్యతో:-** మీరు తయారు చేసిన ప్లాన్ సరైనదే. చేయవచ్చు. కూర్చుని మీ ప్లాన్‌ను తయారుచేసి ప్రారంభించవచ్చు. క్రొత్త క్రొత్త ఇన్వెన్షన్లు ఏమేమి వస్తున్నాయి, వాటి వల్ల మనకు ఎటువంటి ఉపయోగము ఉంటుంది అని ఆలోచించండి. ఇప్పుడు జరుగుతున్నవి జరుగుతాయి, నవీనతను ఆలోచించండి.

**శాంతి అక్కయ్యతో:-** అనారోగ్యంలో కూడా స్వయాన్ని నడిపించుకోవడము చక్కగా వచ్చేసింది. నాకు అనారోగ్యం ఉంది, నాకు అనారోగ్యం ఉంది అంటూ కూర్చుండిపోకుండా నడిపించడం మీకు వచ్చేసింది. (బాబా మీకు థేంక్స్) మీకు కూడా థేంక్స్ ఎందుకంటే శరీరాన్ని నడిపించుకోగలుగుతున్నారు.

**గోలో అన్నయ్య శాంతివన్‌లో సోలార్ పెట్టిస్తున్నారు:-** మున్ముందు ఏమవుతుంది, ఎలా అవుతుంది అన్న భయము ఇక లేదు కదా. ఎందుకంటే అందరి సంకల్పము ఉంది, అందరి ఉమంగము ఉంది కనుక కావలసిందే. అందుకే అందరి సంకల్పము తీసుకువస్తుంది.